RNI.No.TELTEL/2000/00272

Estd.: 2000

www.voodayam.com /voodayam /Voodayam

**ASHISH MEDIA SERVICES (AMS)**

You can download news from our 'AMS News Agency'

Logon to our website and registar.

www.ashishmediaservices.blogspot.com

Contant No. : 9247698676

News from the Unreached AMS NEWS

# వుదయం

Simultaneously published from Hyderabad, Adilabad, Khammam, Karimnagar, Guntur & Warangal

**రిపోర్టర్లు కావలెను...**

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో
వుదయం తెలుగు దిన పత్రికకు రిపోర్టర్లుగా
పని చేయుటకు ఆసక్తిగల,
అనుభవజ్ఞులైన అభ్యర్థులు కావలెను.

- సిరికొండ అగస్టిన్
BA. L.L.B., M.C.J.
వుదయం ఎడిటర్

**సెల్: 9247698676**

సంపుటి : 28 ‖ సంచిక :113 ‖ హైదరాబాద్ ‖ సోమవారం,జూన్ 02, 2025 ‖ VOODAYAM Telugu Daily ‖ వెల : రూ. 3.00 ‖ పేజీలు : 12



# సంపాదకీయం

## విద్యార్థుల వీసాల విలాపం

అగ్రరాజ్యం అమెరికాలో విదేశీ, ముఖ్యంగా భారతీయ విద్యార్థుల భవిష్యత్ అయోమయంలో పడింది. వీసా రద్దు చేయడం, ఒపిటిపై ఆంక్షలు విధించడం, ఫెడరల్ నిధుల కోతలు వంటివి ఆందోళనకు దారితీస్తున్నాయి. తాజాగా విద్యార్థుల వీసాల ఇంటర్వ్యూలు తాత్కాలికంగా నిలిచిపోయాయి. అమెరికాలోని కొన్ని విశ్వవిద్యాలయాల్లో అమెరికా వ్యతిరేక, హమాస్ అనుకూల భావజాలం పెరిగిపోతోందని, చైనా కమ్యూనిస్టు పార్టీతో కొంతమంది విద్యార్థులకు సంబంధాలు ఉంటున్నాయని ఇలా అనేక ఆరోపణలపై అభ్యర్థుల సోషల్ మీడియా ఖాతాలను అమెరికా ఇమ్మిగ్రేషన్ విభాగం అధికారులు క్షుణ్ణంగా పరిశీలించనున్నారు. అయితే ఈ పరిశీలనకు అవసరమైన సాఫ్ట్‌వేర్‌లో మార్పులు చేసే వరకు వీసాల బుకింగ్‌ను తాత్కాలికంగా నిలిపివేస్తున్నట్టు అమెరికా అధికార యంత్రాంగం ప్రకటించింది. వీసాకు దరఖాస్తు ఫారమైన డిఎస్ 160 ద్వారా 201112 నుంచే సోషల్ మీడియా ఖాతాలను అడుగుతున్నారు. అయితే దరఖాస్తుదారుల ఖాతాలన్నిటినీ వేగంగా తనిఖీ చేసే విధానం ఇంకా లేకపోవడంతో ఎప్పుడు వీసాల ఇంటర్వ్యూలు ఉంటాయో తెలియడం లేదు.అమెరికా యూనివర్శిటీలు ఆగస్టు డిసెంబర్, జనవరి మే సెమిస్టర్లకు రెండుసార్లు ప్రవేశాలు కల్పిస్తాయి. సాధారణంగా భారతీయ విద్యార్థులు ఆగస్టు డిసెంబర్ సెమిస్టర్‌నే ఎంపిక చేసుకుంటారు. దీంతో ఆరునెలల ముందునుంచే వీసా కోసం ప్రయత్నిస్తుంటారు. విద్యార్థులకు ఇచ్చే ఎఫ్1వీసాను నాన్‌ఇమ్మిగ్రెంట్ వీసా అంటారు. అమెరికాలో పూర్తికాలం విద్యకు ఈ వీసా అవకాశం కల్పిస్తుంది. 2023 లో 1.03 లక్షల మంది భారతీయ విద్యార్థులకు వీసాలు (%ఎఱయిుం ర్‌బఎవత్‌ం%) అందగా, 202324 లో ఎఫ్1 వీసాలను భారీగా తగ్గించారు. 2024లో మొదటి 9 నెలల్లోనే భారతీయ విద్యార్థులు 38% మందికి అమెరికా వీసాలు తిరస్కరించింది. ఈ ఏడాది తొలి సెమిస్టర్ కోసం దాదాపు 78 వేల మంది వీసా కోసం దరఖాస్తు చేసుకోగా, ఇప్పటివరకు 24 వేల మందికి ఇంటర్వ్యూ తేదీలు వచ్చాయి. కొందరికి ఇంటర్వ్యూలు జరిగాయి.ఇందులో 6 వేలమంది వివిధ కారణాలవల్ల తిరస్కరణకు గురయ్యారు. ఇక 54 వేల మంది ఇంటర్వ్యూ తేదీ కోసం ఎదురు చూస్తున్నారు. అమెరికా అనుసరించే సోషల్ మీడియా వెట్టింగ్ విధానం విదేశీ విద్యార్థుల వీసా ప్రక్రియపై పెను ప్రభావం చూపనుంది. అంతేకాదు అమెరికా యూనివర్శిటీలపై ఆర్థిక భారం కూడా పడుతుంది. భారత్ నుంచి ఏటా 7 లక్షల మంది విదేశీ విద్యకు వెళుతున్నారు. ఇందులో 3 లక్షల మంది అమెరికాకే వెళ్తున్నారు. మన విద్యార్థులు చదువుకోసం ప్రతి ఏటా రూ. లక్ష కోట్లు చెల్లిస్తున్నారని భారత విదేశీ మంత్రిత్వశాఖ తెలియజేసింది. ఏటా భారత్ నుంచి వెళ్లే విద్యార్థుల్లో 40 వేల నుంచి 50 వేల మంది తెలుగువారే ఉండేవారు. అయితే అక్రమ వలసదారులను పట్టుకుని తిరిగి పంపించడం ప్రారంభించాక పార్ట్‌టైమ్ చేస్తున్న భారత విద్యార్థుల సంఖ్య బాగా తగ్గింది. ఏటా వెళ్లే వారిలో 50% అమెరికా చదువులను వాయిదా వేసుకోవలసి వచ్చింది. గత ఏడాది 2.7 లక్షలకు పైగా భారత విద్యార్థులు అమెరికాలో నమోదయ్యారు.దీనివల్ల అమెరికా ఆర్థిక వ్యవస్థకు 43.8 బిలియన్ డాలర్ల (రూ. 3,73,982 కోట్లు) ఆదాయం సమకూరింది. 202324లో 10 లక్షలకు పైబడిన విదేశీ విద్యార్థుల వల్ల అమెరికాకు దాదాపు 4400 కోట్ల డాలర్ల సంపద సొంతమైంది. 3.78 లక్షల ఉద్యోగాల కల్పన సాధ్యమైంది. అమెరికా వర్సిటీల్లో చదువుకున్న విదేశీయుల్లో చాలా మంది అక్కడే స్టార్టప్‌లు, ఇతర వ్యాపారాలు నెలకొల్పుతూ స్థానిక ఆర్థిక వ్యవస్థకు వెన్నుదన్నుగా నిలుస్తున్నారు.

అమెరికాలో చదువుకున్న అంతర్జాతీయ విద్యార్థుల్లో భారతీయులు మొదటి స్థానంలోను, చైనీయులు రెండో స్థానంలోను ఉన్నారు. 2023 24 సంవత్సరంలో చైనా నుంచి 2 లక్షల 70 వేలమంది విద్యార్థులు అమెరికా చదువులకు వెళ్లారు. అమెరికాలో ఉన్న విదేశీ విద్యార్థుల్లో నాలుగోవంతు చైనీయులే ఉన్నారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న అమెరికా రాయబార కార్యాలయాల్లో కొత్తగా దరఖాస్తు చేసుకునే విద్యార్థుల వీసా ఇంటర్వ్యూలను తాత్కాలికంగా నిలిపివేయడంపై చైనా స్పందించింది. అంతర్జాతీయ విద్యార్థులతో సహ చైనా విద్యార్థుల చట్టబద్ధమైన హక్కులు, వారి ప్రయోజనాలను కాపాడాలని అమెరికాను కోరింది.ఇరుదేశాల మధ్య విద్యాపరమైన విషయాల్లో ఎలాంటి అడ్డంకులు రాకుండా చూసుకోవాలని సూచించింది. అంతర్జాతీయ విద్యార్థుల అధ్యయన ఫీజు, వారి ట్యూషన్ ఫీజుల పైన ఆధారపడిన అమెరికా విశ్వవిద్యాలయాలకు ట్రంప్ సర్కారు విధానాల వల్ల ఆర్థిక కష్టాలు మరింత ఎక్కువ కానున్నాయి. ఇటీవలే హార్వర్డ్ వంటి ప్రముఖ విశ్వవిద్యాలయాల్లో ప్రవేశాలపై ట్రంప్ సర్కారు నిషేధం విధించడం లక్షలాది మంది విద్యార్థుల కలలను చెరిపివేస్తోంది. ఇంతేకాకుండా క్లాసులకు గైర్హాజరైతే వీసాలు రద్దంటూ మరో కఠోర నిర్ణయాన్ని తెరపైకి తీసుకువచ్చారు. ఈ పరిణామాలన్నిటి నేపథ్యంలో అమెరికాలో సగటు భారతీయ విద్యార్థి పరిస్థితి ఏమిటి? అన్న ప్రశ్న ఎదురవుతోంది. ప్రపంచంలోనే మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదుగుతున్న భారతదేశంలో విద్యార్థులు చదువుకోసం విదేశాలకు వెళ్లాల్సిన అవసరం ఉందా? అమెరికా అధ్యక్షుడి సలహా సంఘం మాజీ సభ్యుడైన అజయ్ భుటోరియా తాజా పరిణామాలపై స్పందిస్తూ కొత్తగా దరఖాస్తు చేసుకునే విద్యార్థుల ఇంటర్వ్యూలను అమెరికా నిలిపివేయడం ముఖ్యంగా భారతీయ విద్యార్థులకు ఆందోళన కలిగించే అంశమని వ్యాఖ్యానించారు. ఎంతో మంది భారతీయ విద్యార్థుల చదువుల కలలను భగ్నం చేస్తుందన్నారు.

# కేసీఆర్ పాలన సాఫల్యాలు వైఫల్యాలు



తెలంగాణ రాష్ట్ర సమితి వ్యవస్థాపక అధ్యక్షులు కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రిగా 2014 జూన్ 2వ తేదీన ప్రమాణ స్వీకారం చేశారు. ఆ నేపథ్యాన్ని ఒక్కసారి మననం చేసుకుందాం. నిజాం నిరంకుశ పాలన నుండి 1948లో హైదరాబాద్ సంస్థానం భారత దేశంలో విలీనమైనా, 1953లో మద్రాసు నుండి ఆంధ్రరాష్ట్రం విడివడినా, ఉమ్మడి రాష్ట్రంలోని సమస్త వనరులు తరలించ బడతాయన్న తెలంగాణ ప్రాంతీయుల అభిప్రాయాలను కాలరాచిన ఫలితంగా, 1956లో ఆంధ్రప్రదేశ్ ఏర్పడిన నాటి నుండి స్వార్థ రాజకీయ పాలకుల కారణంగా తెలంగాణకు అడుగడుగునా అన్ని రంగాలలో తీరని అన్యాయమే జరిగింది. ఫలితంగా 1852లో నాన్ ముల్కీ గోబ్యాక్, 1969లో తెలంగాణ ఉద్యమం ఉవ్వెత్తున లేచాయి. రాష్ట్రపతి ఉత్తర్వులు, పెద్ద మనుషుల ఒప్పందాలు, ఆంధ్ర ప్రాంతీయులను ఉద్యోగాలలో వెనక్కు పంపే జీఓ 38, తెలంగాణ ఎన్జీవో పోరాట ఫలితమైన జీవో 610 అమలు కానే లేదు. ఫలితంగా తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర సాధనే అన్నింటికీ పరిష్కార మార్గమని ప్రత్యామ్నాయం లేదని భావిస్తున్న తరుణంలో, కేసిఆర్ నేతృత్వంలో తెరాస ఉద్యమ పార్టీగా ఆవిర్భవించింది. బాలారిష్టాలు, ఆటుపోట్లకు వెరవక, ఎన్ని అడ్డంకులెదురైనా కేసీఆర్ మాటల్లో "గమ్యాన్ని ముద్దాడే వరకు విశ్రమించని ఉద్యమాన్ని" కేసిఆర్ భుజ స్కంధాలపై మోసారు. సకల జనుల సమ్మె వరకు అనేకానేక ఘట్టాలకు తెర లేపారు. మరణ శాసనం రాసుకునే వరకు వెళ్ళి, జీవితాన్ని ఫణంగా పెట్టి ఆమరణ దీక్షకు పూనుకుని, ఢిల్లీ పెద్దలను కదిలించి, వారిపై ఒత్తిడిని పెంచారు. చివరకు రాష్ట్ర ఏర్పాటు ఆకాంక్ష నెరవేర్చుటకు కారణభూతులైనారు. కేసీఆర్ భాష, యాస, వివిధ అంశాలపై ఆయనకు గల సాధికారతలు ప్రజలు ఆయనకు బ్రహ్మరథం పట్టేలా చేశాయి. ఉద్యమ కాలంలో విశ్రాంత సమయాలను సద్వినియోగ పరుచుకుని, వివిధ రంగాలలో నిష్ణాతులతో కేసీఆర్ అపారమైన అవగాహన పొందారు. వీటిని జోడించి బంగారు తెలంగాణ బాటలో ప్రభుత్వాన్ని నడిపేందుకు కంకణధారియైనారు. ఆమరణ దీక్షా సమయంలో వివిధ సందర్భాలలో రాజీనామాలు చేయించి, ఉప ఎన్నికలను ఆహ్వానించడంలో, ఎందరు అభిప్రాయ భేదాలతో పార్టీని వీడినా వెరవక, ముందుకు సాగిన కేసీఆర్ మొండి వైఖరి, ఏదైనా సాధించగలరనే ప్రబల విశ్వాసం ప్రజలలో కలిగించింది. అందుకే నీళ్ళు, నిధులు, నియామకాలతో సహా కేసీఆర్ నేతృత్వంలో అన్నీ సాధ్యమనే భావన తెలంగాణ వాసుల్లో కలిగింది. అన్ని సమస్యల నుండి విముక్తి ప్రదాతగా కేసీఆర్ ను ప్రజలు భావించి ఎన్నికలలో తిరుగులేని మద్దతు పలికారు. ఎవరి సాయం అక్కర లేకుండానే ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేంతగా ప్రజలు ఆయనకు మద్దతిచ్చారు. అధికారం "హస్తానికి గతమై తెరాసకు హస్తగతమయ్యాక", ప్రభుత్వాధినేతగా దీర్ఘకాలిక, స్వల్పకాలిక, సామాజిక, వైయక్తిక ప్రయోజిత కార్యక్రమాలకు అంకుర్పణ చేశారు. తెలంగాణ సెంటిమెంట్ పూర్తి స్థాయిలో అనుకూలించదని తెలిసి, రెండవసారి ఎన్నికల్లో అభివృద్ధి మంత్రం ప్రధానంగా పఠించి, ఆశించిన దానికన్నా, అధిక స్థానాలను కైవసం చేసుకుని, తనకు, తన పార్టీకి రాష్ట్రంలో తిరుగు లేదని నిరూపించారు. రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమం కోసం ఎన్నో సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలూ చేపట్టారు. నాణానికి బొమ్మా, బొరుసూ ఉన్నట్లే పాలనకు మరోకోణం కూడా చూడాల్సి ఉంది. ఉద్యమ పార్టీ రాజకీయ పార్టీగా రూపాంతరం చెందగా, అన్ని పార్టీల బాటలోనే తాత్కాలిక అవసరాలు, ప్రయోజనాల కోసం ఉద్యమానికి సంబంధం లేని వారిని పార్టీలో చేర్చుకోవడాలు, అధికారాలు కట్టబెట్టడాలు, తెరాస ఆవిర్భావం నుండి అంకిత భావంతో పనిచేసిన, జెండాలు మోసిన వారికి మింగుడు పడని అంశంగా మారింది. సమర్థత కొలమానం కాకపోగా, కొన్ని నిర్ణయాలు అపాత్రదానాలైనాయి. నీళ్ళు, నిధులు మాట ఎలా ఉన్నా నియామకాల విషయంలో ఆశావహులు చకోరపక్షుల్లా ఎదిరి చూశారు. ఉద్యమ కారులపై కేసులు ఇంకా ఎత్తి వేయబడనే లేదు. ఉద్యమకాల ఆసాంత రోడ్లపైకి వచ్చి, పోరాటాలు సాగించిన ప్రైవేటు విద్యాసంస్థల గడ్డు కాలాన్ని అనుభవిస్తున్నాయి. కేంద్రంతో సమానంగా రాష్ట్ర ఉద్యోగుల వేతనాలు, ఉద్యోగుల పట్ల ఉదాసీన వైఖరి, స్థానిక సంస్థలకు అధికారాల బదలాయింపు, రాజకీయ జోక్యం లేని ధార్మిక పరిషత్ ఏర్పాటు, సింగరేణి డిపెండెంట్ ఉద్యోగాలు, పేదలకు ఇళ్ళు, భూపంపిణీలు, కేజీ టు పీజీ ఉచిత విద్య తదితర ఇంకా కొన్ని అంశాలు పూర్తి స్థాయిలో అమలుకు నోచుకోలేదు. సెంటిమెంట్ కను మరుగై వేళ.. అభివృద్ధియే కొలమానంగా గత ఎన్నికలకు వెళ్ళి, తిరుగే లేని ఘన విజయం సాధించిన క్రమంలో, కేసీఆర్ పాలన పట్ల ప్రజలకు విశ్వాసం ఇంకా సడల లేదని స్పష్టం అయింది. అయితే ఇటీవలి కాలంలో ప్రతి పక్షాల నేతల నోళ్ళు మూయించడం పైనే ఎక్కువ దృష్టి నిలిపారు. స్వంత పార్టీ నేతల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకున్న పాపాన పోలేదు. ప్రజా సంబంధాలను పూర్తిగా నిర్లక్ష్యం చేశారు. ఇష్టా రాజ్యంగా అన్నీ తానై వ్యవహరించారు. ఎన్నికలలో టిక్కెట్ల కేటాయింపులో మితిమీరిన విశ్వాసాన్ని ప్రకటించారు. ఉమ్మడి పాలనకు ఇప్పటికి తేడా లేదనే కొందరి భావనలకు బలం చేకూరేలా చేశారు. పలు వర్గాల ప్రజల అసంతృప్తులను, అసహనాలను, అసమ్మతులను దూరం చేసేందుకు, ప్రజల మద్దతు చేజారి పోకుండా ఉండేందుకు ఎలాంటి ప్రయత్నాలూ చేయలేదు. ఫలితం అధికారాన్ని అలవోకగా కాంగ్రెస్ పార్టీకి అప్పగించారు.

రామ కిష్టయ్య సంగన భట్ల...


# పలు ప్రత్యేకతల సమాహారం దుగ్గిరాల జీవనయానం



తమ తాత తండ్రుల నాటినుండి నివాసముంటున్న తమ ఆవాస స్థానాలను వదిలి, కేవలం ఒక వ్యక్తి చెప్పిన మాటలను తూ.చా తప్పకుండా పాటించి ఒక నిరసన తెలిపే జీవనం కోసం లక్ష్య సాధన ధ్యేయంగా గ్రామాలనే వదిలి వెళ్ళిన ఉదంతం చరిత్రలో ఎక్కడా జరిగి ఉండదు. భారత స్వాతంత్ర్యోద్యమ సమయంలో ఒక అరుదైన స్ఫూర్తిదాయకమైన సంఘటన తెలుగు నేలపై జరిగింది. ఒకరు కాదు ఇద్దరు కాదు, పదులు కాదు వందలు కాదు, రెండు గ్రామాలకు చెందిన పదిహేడు వేల మంది ఆ సంఘటనలో స్వగ్రామాలు వదిలి సరి హద్దులు దాటి బయట సంవత్సర కాలంగా ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటూ లక్ష్యం కోసం జీవితాలు గడపాలంటే అది సామాన్యమైన విషయం కాదు. అలా వేలాది మంది అభిమానాన్ని చూరగొని వారిని సంఘటితంగా ఒక్కటిగా నిలిపిన ఘనత ప్రముఖ స్వాతంత్ర సమర యోధుడు, తెలుగు వాడు దుగ్గిరాల గోపాలకృష్ణయ్య దక్కుతుంది.1919 లో బ్రిటిష్ ప్రభుత్వం చీరాల, పేరాల రెండు గ్రామాలను కలిపి మునిసిపాలిటీగా విలీనం చేసినప్పుడు, అధిక పన్నులు చెల్లించడానికి వ్యతిరేకంగా జరిగిన సహాయ నిరాకరణోద్యమానికి గోపాల కృష్ణయ్య నాయకుడు. ఇది స్వాతంత్ర్య పోరాటంలో ఒక ముఖ్యమైన గాంధీజీ సందర్శించి అభినందించిన చీరాల పేరాల సమరం సుప్రసిద్ధం, ముఖ్య ఘట్టం.స్వాతంత్ర్య సమర యోధుల్లో ప్రముఖుడు దుగ్గిరాల గోపాల కృష్ణయ్య (జూన్ 2, 1889 – జూన్ 10, 1928) ఆయన గొప్ప నాయకుడు, సాహసికుడు, వక్త, కవి, గాయకుడు. ఆంధ్ర రత్న బిరుదు బిరుదాంకితుడు. కృష్ణా జిల్లా, పెనుగంచిప్రోలు గ్రామంలో 1889 జూన్ 2 న దుగ్గిరాల గోపాల కృష్ణయ్య జన్మించారు. ఆయన పుట్టిన మూడవ రోజునే తల్లి సీతమ్మ, మూడో ఏట తండ్రి కోదండ రామస్వామి మరణించారు. అప్పటినుండి పినతండ్రి, నాయనమ్మల సంరక్షణలో పెరిగారు. చిలకలూరిపేటలోను, గుంటూరులోను ప్రాథమిక విద్య జరిగింది. హైస్కూలులో చదివే సమయంలోనే 'జాతీయ నాట్య మండలి' స్థాపించి సంగీత, నాటక కార్యక్రమాలు నిర్వహించారు. అయితే చదువుపై అంత శ్రద్ధ చూపక పోవడం చేత మెట్రిక్యులేషనులో తప్పారు. తరువాత బాపట్ల లో చదివి ఉత్తీర్ణుడయ్యారు.నడింపల్లి వెంకట లక్ష్మీ నరసింహారావు అనే ఒక మిత్రుని సాయంతో 1911లో స్కాట్లండు లోని ఎడింబరో విశ్వ విద్యాలయంలో ఎం.ఎ. చదివారు. తరువాత ఆనంద కుమార స్వామితో కలసి కొంతకాలం పని చేశారు. 1916లో తిరిగి భారతదేశం వచ్చిన దుగ్గిరాల, నాటి జాతీయ ఉద్యమానికి కేంద్రంగా వున్న బందరులోని జాతీయ కళాశాలలో ఉద్యోగంలో చేరారు. ఆ సమయంలో నందికేశ్వరుడు రచించిన 'అభినయ దర్పణం' అనే గ్రంథాన్ని "%ఎడ్జన వీఱతీతీఱ ీటఎ +వర్‌ఐతీఏవ%," అన్న పేరుతో సంస్కృతం నుండి ఆంగ్లంలోకి అనువదించారు. ఇది 1917లో 'కేంబ్రిడ్జ్ – హార్వర్డ్ యూనివర్సిటీ ప్రెస్' వారిచే ప్రచురింప బడటం విశేషం.1920లో మహానందిలో జరిగిన ఆంధ్రమహాసభకు అధ్యక్షుడిగా ఒక అంగవస్త్రం, ఒక కండువా, మెడలో రుద్రాక్షమాలతో ప్రత్యక్షమయ్యారు. నాటి నుండి దాదాపుగా ఆయన జీవితం శ్రీరామచంద్రునికే అంకితమన్న రీతిలో సాగింది.1921 లో గుంటూరులో ఒక సభలో "ఆంధ్ర రత్న" అన్న బిరుదుతో ఆయనను సత్కరించారు. 1921లో బెజవాడ కాంగ్రెస్ సమావేశాలను దుగ్గిరాల తయారు చేసిన వెయ్యిమంది ఎర్రని చొక్కా కుంకుమ బొట్టు ధరించిన ఆ రామదండు 'సేవా దళమే విజయవంతం చేశారు. రామదండు దుగ్గిరాలకు నమ్మిన బంట్లుగా మిగిలారు. ఆయనలోని ప్రతిభకు అబిండియా కాంగ్రెస్ కార్యదర్శి పదవి దక్కింది. ఆ పదవి దక్కించుకున్న అతి పిన్న వయస్కుడు, తొలి ఆంధ్రుడు ఆయనే. జాతీయ కాంగ్రెస్ ఆఫీసును విజయ వాడలో పెట్టించింది దుగ్గిరాల గోపాలకృష్ణయ్యే. కుటిల రాజకీయ నేతల మధ్య ఇమడలేక, 1923 తర్వాత రాజకీయాలు తనకు వద్దని దూరంగా జరిగారు. తాను వ్యక్తిగా కొత్త జీవితానికి శ్రీకారం చుట్టారు. తెలుగు నాట జానపద కళా రూపాల పునరుద్ధరణకు, గ్రంథాలయాల వ్యాప్తికి గోపాల కృష్ణయ్య ఇతోధికంగా కృషి చేశారు. ఆయన ప్రచారం చేసిన జానపద కళారీతులు – తోలు బొమ్మలాట, జముకుల కథ, బుర్రకథ, వీధి నాటకాలు, సాము గరిడీలు, గొల్ల కలాపం, బుట్ట బొమ్మలు, కీలు గుర్రాలు, వాలకాలు, గొరగంగ, గురవయ్యలు, సరదా కథ, కిన్నెర కథ, కొమ్ము బూర, జోడు మద్దెల, పల్లె సుద్దులు, తూర్పు భాగోతం, చుట్టు కాముడు, పిచ్చికుంట్లవాళ్ళ కథ, సాధనా శూరులు, పలనాటి వీర విద్యావంతులు తదితరాలు ఉన్నాయి. 'సాధన' అనే ఇంగ్లీష్ పత్రిక, 'రామదండు అనే తెలుగు పత్రికలు నడిపారు. కాంగ్రెస్ వారి అవలక్షణాలను నాడే ఎత్తి చూపిన పత్రికలు అవి. అటువంటి పత్రికలను మూతపడే వరకు ఆంధ్ర కాంగ్రెస్ నాయకులు శ్రమించారు. వ్యక్తుల్లో ఇంత సంకుచిత భావం, ఈర్ష్యాద్వేషాలు వుంటాయని దుగ్గిరాల భావించలేదు. అటువంటి నాయకుల మధ్య కలసి పని చేయటం కన్నా రామభక్తుడిగా శేష జీవితం గడపటం మంచిదను కున్నారు.తన భార్య ఆభరణాలు, వెండికంచం అమ్మిన డబ్బులతో కోదండ రామాలయం, రామలింగే శ్వర ఆలయం నిర్మాణం చేపట్టాలని భావించి పునాదుల వరకు నిర్మించారు. తన యావదాస్తి ఆ దేవాలయాలకే చెందాలని బహిరంగ వీలునామా రాసి ఆంధ్ర పత్రికలో ప్రకటించారు.గుంటూరులో చిన్న ఇంట్లో మకాం మారగా అప్పటికే ఆయనకు క్షయవ్యాధి సోకింది. సొంత ఇంటిలో కన్ను మూయాలన్న కోరికతోనే గుంటూరులో ఊరికి చివరిలో చిన్న ఇల్లు నిర్మించే యత్నం చేశారు. కిటికీలు, తలుపులు కూడదనే అంత్య కాలం అందులో గడపాలని గృహ ప్రవేశ తంతు ముగించారు. తనకు అన్నింటికీ ఆ రాముడే దిక్కు అన్నీ రాములేలే అని చెప్పుకున్నారు దుగ్గిరాల. 28 మే, 1928న గృహప్రవేశం చేసి చుట్టా వున్న పేదలకు అన్నదానం చేశారు. తన జీవితం అయి పోయిందని ఆయనకు అర్థమైై, జూన్ 10న వైద్యుడు చూసి పరవాలేదని చెప్పినా దుగ్గిరాల గోపాలకృష్ణయ్య నమ్మలేదు.ఆ రాత్రి తన మంచం పక్కన ఒక చాప పరచి వుంచమని కోరారు. రాత్రి పదిగంటల వేళ బాగా దగ్గుతూ, తనను మంచంమీద నుండి చాపమీదికి మార్చమన్నారు. అలా చాపమీద పరుండి తన ఇష్ట దైవమైన రాముని స్మరిస్తూ రాత్రి 10.45 సమయంలో ప్రాణం వదిలారు దుగ్గిరాల. ఆంధ్రరత్న ప్రతిభకు కేవలం నలుగు పదుల లోపే అయినా, విలువలతో కూడిన నిస్వార్థ సేవా నిరతికి ప్రతిరూపమైన దుగ్గిరాల జీవితం ఎందరికో ఆదర్శం. జూన్ 10, 1928 లో గోపాలకృష్ణయ్య మరణించారు.

# ప్రపంచంలోనే అతిపెద్ద బ్యాంకు ఎస్ బి ఐ

'భారతీయ స్టేట్ బ్యాంకు లేదా స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా భారత దేశం లోనే అతిపెద్ద బ్యాంకు. బ్రాంచీల సంఖ్య, పనిచేయు సిబ్బంది ప్రకారం ఇది ప్రపంచంలోనే అతిపెద్ద బ్యాంకు. 1806లో కోల్‌కతలో స్థాపించ బడిన ఈ బ్యాంకు భారత ఉపఖండం లోనే అతి పురాతనమైన బ్యాంకులలో ఒకటి. ఈ బ్యాంకు దేశీయ, అంతర్జా తీయ, ప్రవాస భారతీయ సేవలను అందిస్తుంది. 1955లో భారత ప్రభుత్వము ఈ బ్యాంకును జాతీయం చేసి తన అధీనం లోకి తీసుకుంది. ఇటీవల కాలంలో స్టేట్ బ్యాంకు రెండు ప్రధాన చర్యలను చేపట్టింది... పనిచేయు సిబ్బంది సంఖ్యను కుదించడం, రెండవది కంప్యూటరీకరణ. స్టేట్ బ్యాంకు 21 జూన్, 1806న కలకత్తా బ్యాంకు స్థాపన గావించగా, 21 జనవరి, 1809న బ్యాంక్ ఆఫ్ బెంగాల్ గా మార్పు చేశారు. 15 ఏప్రిల్, 1840న బ్యాంక్ ఆఫ్ బాంబే స్థాపన, 11 జూలై, 1843న బ్యాంక్ ఆఫ్ మద్రాస్ స్థాపన గావించారు. 27 జనవరి, 1921న మూడు బ్యాంకులను కలిపి ఇంపీరి యల్ బ్యాంకుగా మార్పు గావించారు. గోరేవాలా కమిటీ సిఫార్సు మేరకు ఇంపీరియల్ బ్యాంక్ 1955లో జాతీయం చేయబడింది. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాగా పేరు మార్చబడింది.11 జూలై, 1955న స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా స్థాపన (జాతీయం చేయబడిన తొలి బ్యాంకు), 1959లో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అనుబంధ బ్యాంకుల చట్టం జారీ కాగా 8 పూర్వపు రాష్ట్ర అనుబంధ బ్యాంకులను వాటి శాఖలను తన అధీనంలోకి తెచ్చుకుంది. 1980 కేరళలో బ్యాంక్ ఆఫ్ కొచ్చిన్ ఆర్థిక ఇబ్బందిలో ఉన్నప్పుడు దానిని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో విలీనం చేశారు. 29 జూన్, 2007న స్టేట్ బ్యాంకులో ఉన్న మొత్తం రిజర్వ్ బ్యాంకు షేర్ హోల్డింగ్ ను స్వాధీనం చేసుకుంది. భారతీయ స్టేట్ బ్యాంకుకు గతంలో 7 అనుబంధ బ్యాంకులు ఉండేవి. అవన్నీ సాధారణంగా స్టేట్ బ్యాంక్ ఆఫ్ ... అనే పేరుతో ప్రారంభమై చివరన ఆయా బ్యాంకుల ప్రధాన స్థావరం ఉన్న నగరాల పేర్లతో అంతమౌతుంది. ఇవి 1959లో జాతీయం చేయడానికి ముందు ఆయా సంస్థాన రాజ్యాలకు చెందినవి. మొదటి పంచవర్ష ప్రణాళికలో గ్రామీణాభివృద్ధి లక్ష్యాన్ని సాధించుటకు ప్రభుత్వం ఈ బ్యాంకులన్నింటినీ కలిపి స్టేట్ బ్యాంక్ గా మార్పు చేసింది. ఈ బ్యాంకులన్నిటికీ లోగో ఒకే లోగో ఉంటుంది. స్టేట్ బ్యాంక్ ను ఇవన్నీ మాతృ సంస్థగా పరిగణిస్తాయి. 2008 లో స్టేట్ బ్యాంక్ ఆఫ్ సౌరాష్ట్ర, 2009 లో స్టేట్ బ్యాంక్ ఇండోర్ మాతృసంస్థ లో విలీనం అయ్యాయి. మిగిలిన 5 అనుబంధ బ్యాంకులు... స్టేట్ బ్యాంక్ ఆఫ్ బికనూర్ %డ% జైపూర్, స్టేట్ బ్యాంక్ ఆఫ్ హైదరాబాద్, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండోర్, స్టేట్ బ్యాంక్ ఆఫ్ మైసూర్, స్టేట్ బ్యాంక్ ఆఫ్ పాటియాలా, స్టేట్ బ్యాంక్ ఆఫ్ సౌరాష్ట్ర, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ట్రావెంకోర్ 2016 లో విలీనం అయ్యాయి.విదేశాలలో ...ఆస్ట్రేలియా, ఇజ్రాయెల్, ఆస్ట్రేలియా, బహరీన్, బంగ్లాదేశ్, బెల్జియం, కెనడా, దుబాయ్, ఫ్రాన్స్, జర్మనీ, హాంగ్‌కాంగ్, ఇజ్రాయెల్, జపాన్, చైనా, మాల్దీవులు, సింగపూర్, దక్షిణాఫ్రికా, శ్రీలంక, ఓమన్, బహామాస్, ఇంగ్లాండు, అమెరికా లాంటి దేశాలలో ఎస్ బి ఐ సేవలు అందిస్తున్నది. విలీనం తర్వాత ఎస్ బి ఐ సంస్థ క్రింద ఇప్పుడు 23000 కంటే ఎక్కువ




శాఖలను, 2,70,000 కంటే ఎక్కువ మంది ఉద్యోగులను కలిగి ఉంది. ఎస్‌బిఐ డిపాజిట్ కూడా 26 లక్షల కోట్లకు పెరిగింది. ముంబై ప్రధాన కార్యాలయం ద్వారా? స్టేట్ బ్యాంకు 36 రాష్ట్రాలు/కేంద్రం పాలిత ప్రాంతాలలో 29236 శాఖలను కలిగి ఉంది. 63వేల ఎ టి ఎం ల సౌకర్యంతో 316,021.20 కోట్ల ఆదాయాన్ని కలిగి ఉంది. ప్రత్యక్షంగా నే గాక ఆన్ లైన్ ద్వారా నమర్థ వంతంగా సేవలను అందిస్తోంది. విలీనం ప్రపంచంలోనే అతిపెద్ద ఆస్తి పరిమాణం కలిగిన బ్యాంక్‌గా అవతరించడంలో సహాయ పడింది.



రామ కిష్టయ్య సంగన భట్ల...

RNI.No.TELTEL/2000/00272

Estd.: 2000

www.voodayam.com /voodayam /Voodayam

ASHISH MEDIA SERVICES (AMS)

You can download news from our 'AMS News Agency'

Logon to our website and registar.

www.ashishmediaservices.blogspot.com

Contant No. : 9247698676

# వుదయం

Simultaneously published from Hyderabad, Adilabad, Khammam, Karimnagar, Guntur & Warangal

**రిపోర్టర్లు కావలెను...**

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో
వుదయం తెలుగు దిన పత్రికకు రిపోర్టర్లుగా
పని చేయుటకు ఆసక్తిగల,
అనుభవజ్ఞులైన అభ్యర్థులు కావలెను.

- సిరికొండ అగస్టిన్
BA. L.L.B., M.C.J.
వుదయం ఎడిటర్

సెల్: 9247698676

సంపుటి : 28 ‖ సంచిక :113 ‖ హైదరాబాద్ ‖ సోమవారం, జూన్ 02, 2025 ‖ VOODAYAM Telugu Daily ‖ వెల : రూ. 3.00 ‖ పేజీలు : 12



ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని హైదరాబాద్ జూబ్లీహిల్స్ లోని ఆయన నివాసంలో ఆదివారం మర్యాదపూర్వకంగా కలిసిన ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ



భారత మాజీ రాష్ట్రపతి, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ తొలి ముఖ్యమంత్రి నీలం సంజీవరెడ్డి వర్ధంతి సందర్భంగా జూబ్లీహిల్స్ లోని తన నివాసంలో ఆయన చిత్రపటానికి పుష్పాంజలి ఘటించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

# విజయవంతంగా ముగిసిన కేటీఆర్ యూకే పర్యటన

- లండన్ నుంచి అమెరికా డల్లాస్ కి పయనం
- తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం, బీఆర్ఎస్ రజతోత్సవ సంబరాల్లో పాల్గొననున్న కేటీఆర్

హైదరాబాద్ : భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కే.తారకరామారావు యూకే పర్యటన విజయవంతంగా ముగిసింది. ఇంగ్లాండ్ గడ్డపై తెలంగాణ విజయగాథను అద్భుతంగా వినిపించిన కేటీఆర్, అధికారం కంటే పుట్టిన గడ్డ మీదనే తనకు మమకారం ఉంటుందని ఈ పర్యటనలో సమున్నతంగా చాటారు. ఈ నెల 27న యూకేలో అడుగుపెట్టిన కేటీఆర్ కు స్వాగతం పలకడానికి తెలంగాణ ఎన్.ఆర్.ఐలు భారీగా తరలివచ్చారు. కేటీఆర్ మాస్కులు ధరించి తమ అభిమానాన్ని చాటుకున్నారు. గుండె సంబంధిత ఆపరేషన్ తరువాత కోలుకుంటున్న బీఆర్ఎస్ ఎన్.ఆర్.ఐ నాయకుడు, ఫిలిం డెవలప్ మెంట్ కార్పోరేషన్ మాజీ ఛైర్మెన్ అనిల్ ఇంటికి ఏయిర్ పోర్ట్ నుంచే నేరుగా వెళ్లి కేటీఆర్ పరామర్శించారు. మలిదశ ఉద్యమంలో దశాబ్దకాలం కాలం పాటు ఇంగ్లాండ్ గడ్డపై తెలంగాణవాదాన్ని వినిపించిన అనిల్ ను ఆప్యాయంగా పలకరించి కార్యకర్తలకు ఏ ఆపద వచ్చినా అండగా ఉంటానన్న సందేశాన్ని కేటీఆర్ ఇచ్చారు.

28 తేదిన బీఆర్ఎస్ ఎన్.ఆర్.ఐ కార్యవర్గం, సీనియర్ నేతలతో లండన్ లో సమావేశమైన కేటీఆర్%ూ%పార్టీ చేపడుతున్న కార్యక్రమాలతో పాటు భవిష్యత్తులో నిర్వహించాల్సిన కార్యక్రమాల పైన చర్చించారు. మలిదశ ఉద్యమకాలంలో తెలంగాణ వాదానికి ప్రతీకగా నిలిచారని ఎన్.ఆర్.ఐ (యూకే)విభాగాన్ని ప్రశంసించారు. బీఆర్ఎస్ హయాంలో 9 ఏండ్ల పాటు జరిగిన తెలంగాణ అభివృద్ధికి బ్రాండ్ అంబాసిడర్లుగా నిలిచారని మెచ్చుకున్నారు. ఇప్పుడు కాంగ్రెస్ అవినీతి,



మోసాలను సోషల్ మీడియాలో బలంగా ఎత్తిచూపుతున్నారన్నారు. అక్కడి ఎన్.ఆర్.ఐ నేతలు చేసిన విజ్ఞప్తికి సానుకూలంగా స్పందించిన కేటీఆర్, యూకేలో బీఆర్ఎస్ రజోత్సవ వేడుకలను నిర్వహించడానికి ఒప్పుకున్నారు. అదే రోజు యునైటెడ్ కింగ్ డమ్ తెలుగు బిజినెస్ కౌన్సిల్ ప్రతినిధులు, ఔత్సాహిక పారిశ్రామికవేత్తలతో సమావేశమైన కేటీఆర్, తెలంగాణలో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకొచ్చే వారికి సహకారం అందించాలని పిలుపునిచ్చారు. అధికారంలో ఉన్నా లేకున్నా తెలంగాణ అభివృద్ధి కోసమే తాము పాటు పడుతామన్నారు. కోట్లాది మంది దశాబ్దాల స్వప్నాన్ని నిజం చేసిన తమకు తెలంగాణపై ఉండే ప్రేమ, అభిమానం మరెవరికీ ఉండవని చాటి చెప్పారు. ఇక 30 వ తారీఖున బ్రిడ్జ్ ఇండియా వీక్ 2025 సదస్సులో ప్రధాన ఉపన్యాసం ఇచ్చిన కేటీఆర్, ఆర్థిక రంగాన్ని స్థిరమైన వృద్ధితో నడిపించడంలో ప్రపంచానికి తెలంగాణ ఎలా దిక్సూచీగా మారిందో అద్భుతంగా వివరించారు. ముఖ్యమంత్రి కేసీఆర్ నేతృత్వంలోని తమ ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమ రంగాల్లో అనుసరించిన విప్లవాత్మక పంథాను సాధికారికంగా గణాంకాలతో సహా వివరించి, వివిధ రంగాల్లో తీసుకొచ్చిన మార్పులు, పాలసీలపై తన అనుభవాలు, ఆలోచనలను పంచుకున్నారు. సంపదను సృష్టించి దాన్ని పేదలకు సమానంగా పంచడమే తెలంగాణను దేశంలో ప్రత్యేకంగా నిలిపిన విషయాన్ని హైలెట్ చేశారు. ఇండియాలో పెట్టుబడులు పెట్టాలని కోరిన కేటీఆర్, ప్రగతిశీల రాష్ట్రమైన తెలంగాణను ఫస్ట్ ఛాయిస్ గా ఎంచుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ సదస్సులో కేటీఆర్ చేసిన ప్రసంగం దేశవిదేశాల ప్రతినిధులను ఆకట్టుకుంది. మెక్‌లారెన్, ఆస్టన్ మార్టిన్, జాగ్వార్, ల్యాండ్ రోవర్ వంటి దిగ్గజ ఆటోమోటివ్ సంస్థలకు రీసెర్చ్ అండ్ డెవలప్మెంట్ సేవలను అందించే పీడీఎస్ఎల్ సంస్థ నాలెడ్జ్ సెంటర్ ను వార్విక్ యూనివర్సిటీ లో మే 31 నాడు కేటీఆర్ ప్రారంభించారు. దిగ్గజ కార్పోరేట్ సంస్థలకు తెలంగాణ బిడ్డలు సేవలు అందించడం మనందరికీ గర్వకారణం అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ విధానాలతో పూణే,చెన్నై తరువాత హైదరాబాద్ ఎలా ఆటోమోటివ్ హబ్ గా మారిందో వివరించారు. పెట్టుబడులు వచ్చి తెలంగాణ యువతకు భారీగా ఉపాధి అవకాశాలు దొరకాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షించారు. ఇవాళ తన యూకే పర్యటన ముగించుకొని అమెరికాలో జరగనున్న తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ సంబరాలలో ముఖ్యఅతిథిగా పాల్గొనేందుకు అమెరికాలోని డల్లాస్ కి కేటీఆర్ బయలుదేరారు. మూడు రోజుల యూకే పర్యటనలో అనేకమంది ఎన్నారైలు కేటీఆర్ ని కలిశారు. ఫోటోలు తీసుకున్నారు. పార్టీకి, కేటీఆర్ నాయకత్వానికి తాము ఎల్లప్పుడూ అండగా ఉంటామని స్పష్టం చేశారు.

# తెలంగాణ జాగృతి కార్యాలయ కార్యదర్శిగా పొన్నమనేని బాలాజీ రావు నియామకం

హైదరాబాద్ : తెలంగాణ జాగృతి కార్యాలయ కార్యదర్శిగా పొన్నమనేని బాలాజీ రావు నియమితులయ్యారు.

ఈ మేరకు శనివారం నాడు తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత నియామక ఉత్తర్వులు జారీ చేశారు. పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ మండలంలోని కొదురుపాకకు చెందిన బాలాజీ రావు 2002 నుంచి దాదాపు 17 ఏళ్ల పాటు బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడిగా బాధ్యతలు నిర్వర్తించారు. 2001 నుంచి 2005 వరకు గ్రామ సర్పంచ్ గా, 2019 నుంచి 2024 వరకు సుల్తానాబాద్ మండలం ఎంపీపీగా పనిచేశారు. తనను కార్యాలయ కార్యదర్శిగా నియమించిన నేపథ్యంలో ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత గారికి బాలాజీ రావు కృతజ్ఞతలు తెలియజేశారు.

ంతెలంగాణ జాగృతి పార్టీ కార్యాలయ కార్యకలాపాలపై పొన్నమనేని బాలాజీ రావు గారిని 9849090215 నెంబరులో సంప్రదించగలరు.



## నేటి నుంచి అన్నిసబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో స్లాట్ బుకింగ్

# "స్లాట్" తో పెరిగిన రిజిస్ట్రేషన్లు

- రిజిస్ట్రేషన్ సేవల్లో ఎఐతో వాట్సప్ చాట్‌బాట్ మేధా
- రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి



హైదరాబాద్:- రాష్ట్రంలోని అన్ని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో స్లాట్ బుకింగ్ విధానం తోపాటు కృత్రిమ మేధ ( ఎఐ) సేవలను ఉపయోగించుకొని ప్రజలకు మరింత సులువైన సమర్ధవంతమైన సేవలను అందించబోతున్నామని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి శ్రీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రకటించారు. రాష్ట్ర వ్యాప్తంగా 144 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలకు గాను ఇప్పటివరకు ప్రయోగాత్మకంగా రెండు విడతల్లో 47 చోట్ల స్లాట్ బుకింగ్ విధానాన్ని అమలుచేయగా తాజాగా జూన్ 2వ తేదీ నుంచి మిగిలిన 97 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో అమలు చేస్తున్నట్లు తెలిపారు. ఆదివారం నాడు స్టాంప్స్ %డ% రిజిస్ట్రేషన్ అధికారులతో మంత్రిగారు సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రిగారు మాట్లాడుతూ ఆస్తుల క్రయ విక్రయదారులకు సమయం ఆదా అయ్యేలా పారదర్శకంగా అవినీతి రహితంగా మెరుగైన సేవలు అందించేందుకు చేపట్టిన స్లాట్ బుకింగ్ విధానం వల్ల తాము అనుకున్న విధంగానే సత్ఫలితాలు వచ్చాయని, 94 శాతం ప్రజలు సంతృప్తి వ్యక్తం చేశారని అన్నారు. మొదటి దశలో 22 సబ్ రిజిస్టర్ కార్యాలయాలలో ఏప్రిల్ 10 నుంచి ఇప్పటివరకు 30,592 డాక్యుమెంట్లు , రెండో దశలో 25 సబ్ రిజిస్టర్ కార్యాలయంలో మే 12 నుంచి ఇప్పటివరకు 14,099 డాక్యుమెంట్లు మొత్తం 45,191 డాక్యుమెంట్లు రిజిస్ట్రేషన్ జరిగాయని, స్లాట్ బుకింగ్ వల్ల మూడు వేల డాక్యుమెంట్లు ఎక్కువగా రిజిస్ట్రేషన్ జరిగాయని తెలిపారు.

ప్రజల ఆలోచనలు, అభిప్రాయాలు, మనోభీష్టం మేరకే ఈ ప్రభుత్వం నిర్ణయాలు తీసుకొని అమలుచేస్తుందన్నారు. అంతిమంగా ప్రజలకు సంతృప్తికర సేవలు అందించడమే ఈ ప్రభుత్వ లక్ష్యమన్నారు. అన్ని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలలో స్లాట్ బుకింగ్ విధానంతో పాటు కృత్రిమ మేధ ( ఆర్టిఫీషియల్ ఇంటిలిజెన్స్ -ఎఐ) అనుసంధానంతో కూడిన చాట్‌బాట్ - మేధ 82476 23578 వాట్సాప్ నెంబర్ ను అందుబాటులోకి తీసుకువచ్చామని మంత్రి వెల్లడించారు. ఈ నూతన ప్రక్రియ వల్ల రిజిస్ట్రేషన్ చేసుకునే వారికి కలిగే సందేహాలు నివృత్తి అవుతాయని అంతేగాకుండా రిజిస్ట్రేషన్ ఆఫీస్ లొకేషన్, స్లాట్ బుకింగ్ ఖాళీల వివరాలు, సమయం అందుబాటు వంటి సమాచారం లభిస్తుందన్నారు. గిఫ్ట్ డీడ్, సేల్ డీడ్ పై రిజిస్ట్రేషన్ ఛార్జీలు మార్కెట్ ధరలు తదితర అన్ని అంశాలపై ఈ ఎఐ చాట్‌బాట్ - మేధ ద్వారా సమాచారం తెలుసుకోవచ్చున్నారు. అక్రమాలకు చెక్ పెట్టేలా లే అవుట్‌లలో డబుల్ రిజిస్ట్రేషన్ జరగకుండా, రిజిస్ట్రేషన్ పూర్తయిన వాటి వివరాలు, పూర్తి కాని వాటి వివరాలు ఇటు రిజిస్ట్రేషన్ కార్యాలయంలో అటు బిల్డర్ లేదా డవలపర్ దగ్గర వివరాలు ఉండేలా డవలపర్ రిజిస్ట్రేషన్ మాడ్యూల్ ను త్వరలో తీసుకువస్తామని లిపారు. ఈ మ్యాడుల్ లో రిజిస్ట్రేషన్ అయిన ప్లాట్ల వివరాలు రెడ్ కలర్ లో కనిపిస్తాయి. స్లాట్ బుకింగ్ విధానం దృష్ట్యా సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలలో పని భారం అధికంగా ఉన్న పఠాన్‌చెరువు, యాదగిరి గుట్ట, గండిపేట, ఇబ్రహీం పట్నం , సూర్యాపేట, జడ్చర్ల ,మహబూబ్‌నగర్, వనపర్తి, గద్వాల్ మొత్తం తొమ్మిది చోట్ల అదనపు సబ్ రిజిస్ట్రార్‌తోపాటు సిబ్బందిని నియమించడం జరిగిందన్నారు.

ఉదయం 10.30 గంటల నుంచి లంచ్ సమయాన్ని మినహాయించి సాయంత్రం 5 గంటల వరకూ స్లాట్ బుక్ చేసుకోవచ్చునని ప్రతి కార్యాలయంలో రోజుకు 48 స్లాట్‌లు బుక్ అవుతాయన్నారు. స్లాట్ బుకింగ్ చేసుకోని వారి కోసం ఏదైనా అత్యవసర సందర్భాలలో సాయంత్రం 5 నుంచి 5.30 గంటల వరకు ఐదు వాకిన్ రిజిస్ట్రేషన్లకు అనుమతి ఇవ్వడం జరిగిందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా స్లాట్ బుకింగ్ తీసుకువస్తున్న నేపథ్యంలో ఎలాంటి సాంకేతిక సమస్యలు రాకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. స్లాట్ బుకింగ్‌తోపాటు రిజిస్ట్రేషన్ ప్రక్రియను మరింత వేగవంతం చేయడంలో భాగంగా ఆధార్-ఈ సంతకం ప్రవేశపెడుతున్నామని ముందుగా నిజామాబాద్ జిల్లా ఆర్మూర్, ఖమ్మం జిల్లా కూసుమంచి సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో ప్రయోగాత్మక అమలు చేస్తున్నామని త్వరలో రాష్ట్రవ్యాప్తంగా అమలు చేస్తామని వెల్లడించారు.

# ఉద్యోగుల సమస్యలపై మంత్రుల సబ్ కమిటీకి నివేదిక



హైదరాబాద్ జూన్ 1 : ప్రభుత్వ ఉ ద్యోగుల సమస్యల పరిష్కార కోసం రాష్ట్ర ప్రభుత్వం సీసీఎల్ఏ కమిషనర్ నవీన్ మిట్టల్, పంచాయతీ రాజ్ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ లోకేష్ కుమార్, ట్రాన్స్‌కో సిఎండి కృష్ణ భాస్కర్ తదితర ఉన్నతాధికారులతో త్రీమెన్ కమిటీని ఏర్పాటు చేసింది. ఉద్యోగ సంఘాలతో భేటీ అయిన త్రీమెన్ కమిటీ వారి సమస్యలకు సంబంధించిన విజ్ఞాపన ప త్రాలు స్వీకరించింది. తదుపరి త్రీమెన్ కమిటీ డి ప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అధ్యక్షతన ఏర్పడిన సబ్ కమిటీకి ప్రజాభవన్‌లో నివేదిక సమర్పించింది. సబ్ కమిటీలో సభ్యులైన మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రభు త్వ సలహాదారు కే. కేశవరావు సమావేశానికి హా జరయ్యారు. అధికారుల నుంచి నివేదిక స్వీకరించిన సబ్ కమిటీ ఆ నివేదికను పూర్తిగా అధ్యయన చేసి అతి త్వరలో ఉద్యోగ సంఘాలతో సమావేశం కావాలని నిర్ణయించింది.

# ఘనంగా ముగిసిన మిస్ వరల్డ్ -2025 పోటీలు

-అపురూప వేదిక ఘట్టంగా అందాల తారల పోటీల వేదిక

-విజేతలందరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు

-సీఎం రేవంత్



హైదరాబాద్‌లో అంగరంగ వైభవంగా జరిగిన గ్రాండ్ ఫినాలేలో మిస్ థాయిలాండ్ ఓపల్ సుచాతా చుయాంగ్‌స్రి 72వ మిస్ వరల్డ్ కిరీటం గెలుచుకున్నారు. సంప్రదాయం ప్రకారం, గత సంవత్సరం మిస్ వరల్డ్ విజేత గా నిలిచిన పోలాండ్‌కు చెందిన క్రిస్టినా పిస్కోవా ఆమెకు కిరీటం అలంకరించారు. భారతదేశం నలుమూలల నుంచి అతిథులకు హైదరాబాద్ అద్భుతమైన ఆతిథ్యం ఇవ్వడం తో అందాల తారల పోటీల వేదిక అపురూప ఘట్టంగా నిలిచింది. ఈ పోటీలో పాల్గొన్న అందరూ అందం తో పాటు తెలివితేటలు, మానవీయతను చాటుకోవడం లో పోటీపడ్డారు.

ప్రపంచంలోని వివిధ ఖండాలకు చెందిన 108 మంది యువతులు ఈ పోటీలో పాల్గొన్నారు. మూడువారాల పాటు కొనసాగిన ఈ అందాల పోటీల సంగ్రామంలో మిస్ ఈథియోపియా రెండో స్థానం, మిస్ పోలాండ్ మూడో స్థానం, మిస్ మార్టినిక్ నాల్గో స్థానం గెలుచుకున్నారు. విజేతలందరికి హృదయపూర్వక అభినందనలు. అంతర్జాతీయ వేదికపై తమ ప్రతిభను చూపిన ప్రతి ఒక్కరు ఎంతగానో ఆకట్టుకున్నారు. అంకిత భావం, సమాజ శ్రేయస్సు కోసం వారు చేసిన కృషి ప్రశంసనీయం. ఈ కిరీటం ఒకరికి దక్కినప్పటికీ, ఈ పోటీలో పాలుపంచుకున్న అందరూ విజేతలే. మన తెలంగాణ రాష్ట్రం "%ువశ్రీఖఅస్త్రుఉఖ =ఙంఙఅస్త్ర%" నినాదంతో ప్రపంచం దృష్టిని ఆకర్షిస్తోంది. మన సంస్కృతి, చరిత్ర, వారసత్వం, మానవతా విలువలు, ప్రజల జీవన విధానాలను ఈ పోటీలు ప్రపంచానికి చాటి చెప్పాయి. మిస్ వరల్డ్ వేడుకలకు హాజరైన ప్రతి ఒక్కరూ మన రాష్ట్రానికి అంబాసిడర్ లాంటి వారే. వీరందరూ ం"తెలంగాణ ం జరూర్ ఆనా!" సందేశాన్ని ప్రపంచం నలుమూలలకూ తీసుకెళ్తారని సీఎం రేవంత్ ప్రశంసించారు.

# సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే ఇంటి ముట్టడి.

## సమస్యలతో కూడిన వినతి పత్రం అందజేత



జూన్ 1 దమ్మపేట, (వుదయం ప్రతినిధి ): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట మండలం లోని గండిగులపల్లి గ్రామంలో స్థానిక ఎమ్మెల్యే జారే ఆదినారాయణ ఇంటి ముట్టడికి సిపిఐ పార్టీ పిలుపునివ్వడంతో ఆదివారం ఉదయం సుమారు వందమంది సిపిఐ పార్టీ సభ్యులు ముట్టడించి ఎమ్మెల్యేకు సమస్యలతో కూడిన వినతి పత్రం ఇవ్వటం జరిగింది,ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి సుంకిపాక ధర్మ మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాలుగా మండల కేంద్రానికి సమీపంలోని మల్లారం గ్రామ శివారులో సుమారు 120 కుటుంబాలు నివాసం ఉంటున్నాయి గత ప్రభుత్వం వారికి అన్ని విధాల ఆదుకొని డబుల్ బెడ్రూమ్ ఇల్లు కరెంటు కల్పిస్తామని కాలం వెళ్ళబుచ్చింది , తర్వాత జరిగిన రాజకీయ పరిణామాల రిత్య ప్రస్తుతం ఎమ్మెల్యే జారే ఆదినారాయణ ఎమ్మెల్యేగా గెలవడంతో తమ సమస్యలకు పరిష్కారం జరుగుతుందని అక్కడ నివాసం ఉంటున్న ప్రజలు సంతోషించారు కానీ ఎన్ని రోజులైనా పరిష్కారం లభించకపోవడంతో నివాసం ఉంటున్న కుటుంబాలు విష సర్పాల మధ్య తాగునీరు లేక సరైన రవాణా మార్గం లేక కరెంటు లేక చీకటి లో మగ్గి పోవటంతో ఓపిక నశించి న ప్రజలు ఆదివారం ఉదయం ఎమ్మెల్యే తో తమ సమస్యలను వివరించడం జరిగింది, సమస్యలపై స్పందించిన ఎమ్మెల్యే మాట్లాడుతూ వెంటనే రెండు మూడు రోజుల్లో రెవెన్యూ అధికారులను విచారణ నిమిత్తం నివాసం ఉంటున్న ప్రదేశానికి పంపిస్తానని అనంతరం విద్యుత్ రవాణా సౌకర్యం మరియు తాగునీరు అందేటట్లు చూస్తాన ని తెలియజేశారు ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ మండల సహాయ కార్యదర్శిలు బత్తుల సాయి, యార్లగడ్డ మణికంఠ దొంగ లక్ష్మీనారాయణ, ఎస్.కె జాన్ బి, నక్క నాగమణి, వీరస్వామి, వెంకన్న, రాము, బుల్లెమ్మ, కృష్ణవేణి,సోములు, గంగరాజు తదితరులు పాల్గొన్నారు

# సీనియర్ జర్నలిస్టు శ్రీనివాస్ అనారోగ్యంతో మృతి

## -నివాళులర్పించిన టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య



హైదరాబాద్ జూన్ 01: (వుదయం ప్రతినిధి) సీనియర్ జర్నలిస్టు,పాత్రికేయం దినపత్రిక ఎడిటర్ పెంటూకర్ శ్రీనివాస్ అనారోగ్యంతో హైదరాబాద్ లోని నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందారు. దాదాపు పాతికేళ్ళుగా జర్నలిస్టుగా వివిధ పత్రికల్లో పని చేసిన శ్రీనివాస్ గత కొంతకాలంగా సొంత పత్రికను నడుపుతున్నారు. శ్రీనివాస్ వయసు 54 సంవత్సరాలు. ఆయనకు భార్య, ఇద్దరు కూతుళ్లు. శ్రీనివాస్ కు మృతికి తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య సంతాపం తెలియజేస్తూ నివాళులర్పించారు. ఆదివారం మల్కాజిగిరిలోని గౌతం నగర్ గల ఆయన నివాసం వద్ద శ్రీనివాస్ భౌతిక కాయంపై పుష్ప గుచ్ఛం ఉంచి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా మామిడి సోమయ్య శ్రీనివాస్ తో తనకున్న అనుబంధాన్ని గుర్తు చేస్తూ, ఆయన కుటుంబ సభ్యులను ఓదార్చారు. జర్నలిస్టుగా ఎంతో నైపుణ్యంతో చురుగ్గా పనిచేస్తున్న శ్రీనివాస్ ఆరు నెలల క్రితం హఠాత్తుగా స్పృహ కోల్పోయి పడిపోయారు. రక్తహీనత కరణంగా శ్రీనివాస్ అనారోగ్యం క్షణించిందని, వైద్య చికిత్సలు చేయించినప్పటికీ ఆయన ఆరోగ్యం మెరుగుపడలేదని,నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ గత రాత్రి చనిపోయారని కుటుంబసభ్యులు చెప్పారు. జర్నలిజమే ఊపిరిగా అదే వృత్తిని నమ్ముకుని దాదాపు పాతిళ్లుగా వివిధ పత్రికల్లో పని చేసి, ప్రస్తుతం తన సొంత పత్రిక 'పాత్రికేయం' దిన పత్రికను నడుపుతున్నారు. శ్రీనివాస్ అనారోగ్యానికి గురై చనిపోవడం బాధాకరమని టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య పేర్కొన్నారు. పాతికేళ్ళుగా కలాన్ని నమ్ముకొని జర్నలిస్టుగానే కొనసాగిన శ్రీనివాస్ జీవితంల అనేక కష్టాలమయం. ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ తన వృత్తిని, సొంత పత్రికను నిరంతరంగా కొనసాగిస్తూ సమాజానికి సేవలందించారని మామిడి సోమయ్య తెలిపారు. శ్రీనివాస్ అకాల మరణం చాలా బాధాకరని పేర్కొంటూ, ఆయన మృతికి సంతాపం, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. మామిడి సోమయ్యతో పాటు జర్నలిస్టులు పద్మారావు,యువశక్తి కృష్ణారెడ్డి, న్యూస్ భూమ్ మూర్తి, తెలుగు భావుట సత్యం, జగదీశ్వర్ రెడ్డి తదితరులు శ్రీనివాస్ భౌతిక కాయానికి నివాళు లర్పించారు.లి శ్రీనివాస్ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి పాతికేళ్ళుగా జర్నలిస్టుగా పని చేసి అనారోగ్యంతో చనిపోయిన శ్రీనివాస్ కుటుంబ ఆర్థిక పరిస్థితి దయనీయమని, అతని కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య కోరారు. చాలాకాలం వివిధ పత్రికల్లో పని చేసి సొంత పత్రికను నడుపుతున్న శ్రీనివాస్ ఇన్నేళ్ళు ఏమీ సంపాదించుకోలేదని, పైగా పత్రిక నిర్వహణ కోసం తన సొంతింటిని అమ్ముకుని అద్దె ఇంట్లో ఉంటున్నారని తెలిపారు. సమాజం కోసం జర్నలిస్టుగా అంకిత భావంతో పని చేసిన శ్రీనివాస్ కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉండాలని ఆయన కోరారు.

# శ్రీ వాసవి ఆర్యవైశ్య కళ్యాణ మండప అధ్యక్షుడిగా రెండవసారి ఏకగ్రీవంగా ఎన్నికైన కురువెళ్ల కృష్ణ



మధిర జూన్ 1 (వుదయం ప్రతినిధి) :మధిర మున్సిపాలిటీ పరిధిలో గల శ్రీ వాసవి ఆర్యవైశ్య కళ్యాణ మండపం అధ్యక్షులుగా ఆదివారం నాడు ఏకగ్రీవంగా కురువెళ్ల కృష్ణ ని ఎన్నుకోవడం జరిగింది. గత నాలుగు సంవత్సరాల నుంచి కూడా ఎన్నో రకాలుగా కళ్యాణమండపంను తీర్చిదిద్ది, పలు అభివృద్ధి కార్యక్రమాలను చేస్తూ, పాత బకాయిలను తీరుస్తూ, కళ్యాణ మండపాన్ని అభివృద్ధి చేసిన కురు వెళ్ళ కృష్ణకు పలువురు ఆర్యవైశ్యులు మద్దతు తెలుపుతూ హర్షం వ్యక్తం చేశారు. శ్రీ వాసవి ఆర్యవైశ్య కళ్యాణ మండప అధ్యక్షుడిగా కురువెళ్ళ కృష్ణ ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం వలన కళ్యాణ మండపం అభివృద్ధి చెందుతుందని ఆర్యవైశ్యులు పేర్కొన్నారు. అలాగే పలు ఆర్యవైశ్యులు, మండల, పట్టణ ఆర్యవైశ్య సంఘాలు, వాసవి క్లబ్, వాసవి వనిత క్లబ్, పలు సంఘాల ఆర్యవైశ్యులు అధ్యక్షులు అయిన కురువెళ్ళ కృష్ణ కి అభినందనలు తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో మధిర పట్టణ మండల ఆర్యవైశ్యులు రంగా వెంకటేశ్వర్లు, ఇరుకుళ్ళ లక్ష్మీనరసింహారావు, వనమా సూరి, రంగా హనుమంతరావు, మిరియాల వెంకటరమణ గుప్తా, చారు గుండ్ల నరసింహమూర్తి, వనమా కిరణ్ కుమార్, ఇరుకుళ్ళ సురేష్, పల్లపోతు వెంకటేశ్వరావు, రంగా అప్పారావు,కుంచం కృష్ణారావు, కుంచం మల్లేశ్వరి, పల్ల పోతు ప్రసాదరావు, మహంకాళి వెంకట శ్రీనివాస రావు, కాజా శ్రీనివాసరావు, మైలవరపు వీరభద్రరావు తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసినందుకు ప్రధాన కార్యదర్శి నాళ్ళ శ్రీనివాసరావు పలువురు ఆర్యవైశ్యులకు ధన్యవాదాలు తెలియజేశారు

# మున్నూరు కాపుల వనభోజనం... ఆత్మీయ సమ్మేళనం



మెట్ పల్లి జూన్ 01(వుదయం విలేఖరి) ప్రతి యేటా గోల్ హనుమాన్ మున్నూరు కాపు పటేల్స్ యూత్ ఆధ్వర్యంలో నిర్వహించే పోచమ్మ పండుగ వనభోజనాలను సంఘ సభ్యులు నిర్వహించుకున్నారు ఉదయం మీకు జామున సభ్యులందరూ డప్పు చప్పులతో పోచమ్మ తల్లి వద్దకు ఊరేగింపుగా వెళ్లి పోచమ్మ తల్లి బోనం సమర్పించి గ్రామ ప్రజలందరూ చల్లగా ఉండాలని పాడిపంటలు బాగా పండి ప్రజలందరూ సుఖ సంతోషాలతో చల్లగా ఉండాలని వేడుకున్నారు సభ్యులందరూ పిల్లాపాపలు కుటుంబ సభ్యులందరూ ఒక దగ్గరకు చేరి పూజలు చేసి సామూహిక భోజనాలు చేసి ఆడి పాడారు ఈకార్యక్రమంలో సంఘ సభ్యులందరూ కుటుంబ సభ్యులతో సహా పాల్గొన్నారు

# దండబత్తుల వారి నూతన వస్త్రాలంకరణ వేడుకల్లో

## పాల్గొన్న ఎమ్మెల్యే జారే



జూన్ 1 అశ్వరావుపేట,(వుదయం ప్రతినిధి): అశ్వారావుపేట మండలం అశ్వరావుపేట మున్సిపాలిటీ లో , దండబత్తుల రమేష్ అంజిత దంపతుల కుమార్తె మోక్షితసాయి నూతన వస్త్రాలంకరణ వేడుకలలో పాల్గొని చిన్నారులను ఆశీర్వదించి, మొద్దులగూడెం ఏకుల పోతమ్మ గుడివద్ద జాలిపతి మోహన్ రావు మనవడు,మనవరాలు నూతన వస్త్రాలంకరణ వేడుకలలో పాల్గొని చిన్నారులను ఆశీర్వదించిన స్థానిక శాసనసభ్యులు జారె ఆదినారాయణ ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు స్థానిక కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పామాయిల్ కూలీలకు మంత్రి తుమ్మల తీపి కబురు



జూన్ 1 దమ్మపేట, (వుదయం ప్రతినిధి ): పామాయిల్ ఫైబర్ హార్వెస్టర్స్ కు 50% రాయితీ హార్టికల్చర్ ద్వారా దరఖాస్తు చేయాలన్న మంత్రి పామాయిల్ కూలీలకు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి నాగేశ్వరరావు తీపి కబురు అందించారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట మండలానికి చెందిన పామాయిల్ కూలీలు ఆదివారం రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావును గండుగులపల్లిలోని ఆయన నివాసంలో కలిశారు. పామాయిల్ గెలలు కోసేందుకు అవసరమైన ఫైబర్ హార్వెస్టర్ గడల కోసం విజ్ఞప్తి చేశారు.ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సానుకూలంగా స్పందిస్తూ హార్టికల్చర్ శాఖ ద్వారా దరఖాస్తు చేస్తే 50 శాతం రాయితీపై గడలు(పామాయిల్ ఫైబర్ హార్వెస్టర్స్) అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా పామాయిల్ కూలీలు మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఏఎంసీ వైస్ ఛైర్మన్ కొయ్యల అచ్యుతరావు, కాసాని నాగప్రసాద్, తదితరులు పాల్గొన్నారు

# ప్రజా వాణి రద్దు.

జగిత్యాల జూన్ 01(వుదయం ప్రతినిధి) జగిత్యాల కలెక్టరేట్ లో తేదీ 2 6 2025 సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నట్లు కలెక్టర్ బి సత్య ప్రసాద్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు ప్రజలు వినతులు ఇవ్వడానికి కలెక్టరేట్ కు రావొద్దని విజ్ఞప్తి చేశారు తెలంగాణ ఆవిర్భావ వేడుకలను రాష్ట్ర వ్యాప్తంగా జిల్లా వ్యాప్తంగా నిర్వహించుటకు ప్రభుత్వ ఆదేశంలో ఉన్నందున ప్రజావాణి రద్దు చేస్తున్నట్లు కలెక్టర్ ఒక ప్రకటనలో వెల్లడించారు

# డాక్టర్ రాంబాబు లేని లోటు పూడ్చలేనిది

## బిజెపి వి హెచ్ పి నాయకులు



నారాయణపేటటౌన్ జూన్1(వుదయం ప్రతినిధి) నారాయణపేట జిల్లా వి ఎచ్ పి అధ్యక్షుడు డాక్టర్ రాంబాబు లేని లోటు పూడ్చలేనిదని బిజెపి,వి ఎచ్ పి నాయకులు పేర్కొన్నారు.డాక్టర్ రాంబాబు దశదిన ఖర్మ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా బిజెపి జిల్లా కోశాధికారి సిద్ది వెంకట్ రాములు, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నందు నామాజీ,పట్టణ బిజెపి అధ్యక్షుడు పోషల్ వినోద్ కుమార్ మాట్లాడుతూ డాక్టర్ రాంబాబు మృతితో హైందవ సమాజం పెద్దదిక్కు కోల్పోయిందని అన్నారు. అనతి కాలంలోనే రాంబాబు హైందవ సమాజం జాగృతి కోసం ఎంతో కృషి చేశారని అన్నారు.ఆయన ఆశయా లను కొనసాగించాలని పిలుపు నిచ్చారు.కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు.ఈ కార్యక్రమంలో వి ఎచ్ పి నేత కన్న శివకుమార్, ఎస్సీ మోర్చ జిల్లా అధ్యక్షుడు కృష్ణ,మాజీ కౌన్సిలర్ గోపాల్ యాదవ్, ప్రభంజన్, మోహన్,హన్మంతు,రంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.


# పెండింగ్ డి ఏ లు ప్రకటించాలి



నారాయణపేటటౌన్ జూన్1(వుదయం ప్రతినిధి) తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభ సందర్భంగా ఉద్యోగులకు పెండింగ్ లో ఉన్న కరువు భత్యం (డిఏ) ప్రభుత్వం ప్రకటించాలని తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం నారాయణపేట జిల్లా అధ్యక్ష కార్యదర్శులు షేర్ కృష్ణారెడ్డి,నరసింహ డిమాండ్ చేశారు.గతంలో ఎన్నడు లేని విధంగా ఇప్పటికే ఐదు డిఏలు పెండింగ్ లో ఉన్నాయని తెలియజేశారు. ప్రభుత్వం వెంటనే ఉద్యోగుల డిఏ ప్రకటించాలని వారు ఈ సందర్భంగా కోరారు

# నేటి ప్రజావాణి కార్యక్రమం రద్దు

## జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్



నారాయణపేటటౌన్ జూన్1(వుదయం ప్రతినిధి) ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రతి సోమవారం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమము రెండవ తేదీనాడు రద్దు చేసినట్లు జిల్లా కలెక్టర్ సిక్త పట్నాయక్ ఒక ప్రకటనలో తెలిపారు.జూన్ 2 న తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమం నిర్వహిస్తున్నందున, సోమవారం నిర్వహించవలసిన ప్రజావాణి కార్యక్రమమును రద్దు చేయడం జరిగిందని కలెక్టర్ తెలిపారు.

# పోలీస్ శాఖలో విశేష సేవ అందించిన పోలీస్ అధికారులకు పథకాలు.

## రాష్ట్ర ప్రభుత్వం అందించే అత్యంత ప్రతిష్టాత్మకమైన పోలీస్ పథకాలను అందుకున్న జిల్లా పోలీసులు...

## పోలీస్ పథకాలకు ఎంపికైన పోలీసులకు అభినందనలు...

## జిల్లా సుపరిండెంట్ ఆఫ్ పోలీస్ అశోక్ కుమార్



జగిత్యాల జూన్ 01(వుదయం ప్రతినిధి) పోలీస్ శాఖ లో విశేషమైన సేవలు అందించినందుకు రాష్ట్ర ప్రభుత్వం అందించే అత్యంత ప్రతిష్టాత్మకమైన పోలీస్ పథకాలకు ఎంపికైన పోలీసు సిబ్బందిని జిల్లా సుపరిండెంట్ ఆఫ్ పోలీస్ అశోక్ కుమార్ అభినందించారు విధి నిర్వహణలో భాగంగా కష్టించి పనిచేసే వారికి గుర్తింపు వస్తుందన్నారు రానున్న రోజుల్లో కూడా ప్రజలకు ఉత్తమమైన సేవలు అందించి విధి నిర్వహణలో నిజాయితీని కనబరుస్తూ మరెన్నో పథకాలు అందుకోవాలని ఆకాంక్షించారు లిఉ త్తమ సేవా పథకాలకు ఎంపికైన పోలీసులులి జగిత్యాల జిల్లా ఆర్మ్డ్ రిజరు ఏఆర్ ఎస్ఐ రామస్వామి జగిత్యాల జిల్లా స్పెషల్ బ్రాంచ్ ఏ ఎస్ ఐ శ్రీనివాస్ లో ఉత్తమ సేవా పథకాలకు ఎంపికయ్యారు లిసేవా పథకాలకు ఎంపికైన పోలీసులులిమెట్పల్లి పోలీస్ స్టేషన్లో ఏఎస్ఐ లుగా విధులు నిర్వహిస్తున్న ఎండి జమీల్ అహ్మద్ జి నర్సింహారెడ్డి జిల్లా స్పెషల్ బ్రాంచ్ ఏఎస్ఐ గా విధులు నిర్వహిస్తున్న ఎస్ బిక్షపతి కోరుట్ల పోలీస్ స్టేషన్ లో ఏఎస్ఐగా విధులు నిర్వహిస్తున్న ఎం సత్తయ్య జగిత్యాల జిల్లా ఆర్మ్డ్ రిజర్వు ఏఆర్ఎస్ఐగా విధులు నిర్వహిస్తున్న ఎస్ శ్రీనివాస్ మల్యాల పోలీస్ స్టేషన్లో హెడ్ కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్న సీఎం మల్లారెడ్డి కథలాపూర్ పోలీస్ స్టేషన్లో హెడ్ కానిస్టేబుల్లుగా విధులు నిర్వహిస్తున్న నీల్యానాయక్ డి శ్రీనివాస్ మల్యాల పోలీస్టేషన్లో హెడ్ కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్న జి రవి మేడిపల్లి పోలీస్ స్టేషన్లో హెడ్ కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్న మహమ్మద్ ఇలియాస్ అహ్మద్ జగిత్యాల ఆర్మ్డ్ రిజర్వ్ ఏ ఆర్ హెడ్ కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్న ఎస్ నాగన్న జి మల్లారెడ్డి గొల్లపల్లి పోలీస్ స్టేషన్లో హెడ్ కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్న కే రాజమౌళి ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్లో హెడ్ కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్న ఎస్ మనోభా మెట్పల్లి పోలీస్ స్టేషన్లో హెడ్ కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్న బి ప్రకాష్ లు సేవా పథకాలకు ఎంపికయ్యారు

# విచ్చలవిడిగా మట్టి మాఫియా మౌనం పాటిస్తున్న అధికార యంత్రాంగం



పెద్దపల్లి జిల్లా:జూన్ 1,(వుదయం): కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని పందిళ్ళ గ్రామ చెరువు లో నుంచి మట్టిని తవ్వి తరలిస్తున్న మట్టి మాఫియా తిరుగులేని రీతిలో బీభత్సం సృష్టిస్తోంది. ప్రభుత్వ నిబంధనలను బేఖాతరు చేస్తూ, అర్ధరాత్రి నుంచి తెల్లవారుజాము వరకు ట్రాక్టర్లు, లారీలు మట్టిని తరలిస్తున్నాయి. ఈ కార్యకలాపాలపై మైనింగ్ అధికారులు, మరియు రెవెన్యూ తాసిల్దార్ అధికారులు మౌనం వీడకుండా ఉండటంపై స్థానికుల నుంచి తీవ్ర ఆగ్రహం వ్యక్తమవుతోంది.స్థానికుల సమాచారం ప్రకారం, ఈ మాఫియాను సుమారు 15 మంది కలసి నడుపుతున్నారు. గ్రామస్తులు మట్టి తరలింపును అడ్డుకునే యత్నం. పర్మిషన్ ఉంది సరే

"ఒక్కో ట్రిప్పుకు రూ.2,700 వసూలు చేస్తున్నారు. కానీ ఇది ఏ వాహనాని కి సంబంధించింది? 25, 30, 40, టన్నుల లారీకా? ఏ లారీకి? 12 టైర్ల 16 టైర్ల 18 టైర్ల వాహనమా? ఈ విషయంలో అధికారుల వద్ద ఎలాంటి స్పష్టత లేదు. రెవెన్యూ, మైనింగ్, పోలీస్ శాఖలు చూస్తూ ఉండిపోవడాన్ని బట్టి, మామూలు మత్తులో మునిగి పోయారా అన్న అనుమానం కలుగుతోంది," అని ప్రజలు మందు పడుతున్నారు.ఇక, ఇంటి నిర్మాణం కోసం కొంత మట్టి తీసుకెళితే మైనింగ్ అధికారులు, తహసీల్దార్, ఆర్,ఐ,లు కలెక్టర్ ఆదేశాలంటూ వచ్చి ప్రజలను బెదిరిస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఇటుక తయారీ పరిశ్రమల్లో మైనర్ కూలీలను దాదాపు బానిసలుగా పని చేస్తున్నారు. వారికి మరుగుదొడ్లు, శుద్ధమైన త్రాగునీరు, సురక్షిత పని వాతావరణం వంటి ప్రాథమిక సౌకర్యాలు అందడం లేదు.అధికారుల నిర్లక్ష్యం, ప్రభుత్వ వ్యవస్థల మౌన స్పందనలపై తీవ్ర విమర్శలు వెల్లువెత్తు తున్నాయి. స్థానికులు ఈ అక్రమాలకు అడ్డుకట్ట వేయాలని, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

# పేదింటి యువతి పెళ్లికి ఆర్థిక సాయం అందించిన గాయత్రి ఫౌండేషన్



బెల్లంపల్లి, జూన్1 వుదయం ప్రతినిది) బెల్లంపల్లి మండలం చాకేపల్లి గ్రామానికి చెందిన ఇప్ప భూమక్క నరసయ్య ల కూతురు రోజా వివాహం సందర్భంగా ఆ పేదింటి యువతి పెళ్లికి గాయత్రి ఫౌండేషన్ వ్యవస్థాపకులు కంబాల నర్సయ్య క్వింటాలు సన్నబియ్యం అందించి సేవాగుణం చాటుకున్నారు. గాయత్రి ఫౌండేషన్ సేవలను అభినందిస్తూ భూమక్క లక్షయ్య కుటుంబ సభ్యులతో పాటు పలువురు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు రాజేశ్వరి , కంబాల రామచందర్, కంబాల మల్లేష్, కంబాల చందు తదితరులు పాల్గొంటారు

# ఖఖరీఫ్ సీజన్ ప్రారంభమైనందున వెంటనే రైతుల బ్యాంకు ఖాతాలలో రైతు భరోసా డబ్బులు జమ చేయాలి.

## జూన్ 3 వ తేదీన కలెక్టర్ ముందు జరిగే ధర్నాను జయప్రదం చేయండి...

## రైతు సంఘం మండల నాయకులు పోడేటి దయాకర్..



పర్వతగిరి, జూన్ 01 ( వృదయం ప్రతినిధి): వరంగల్ జిల్లా పర్వతగిరి మండల కేంద్రంలో మండల రైతు సంఘం నాయకులు పోడేటి.దయాకర్ మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్ ప్రారంభమైనందున వెంటనే రైతుల బ్యాంకు ఖాతాలలో రైతు భరోసా డబ్బులు జమ చేయాలని జూన్ మూడవ తేదీన కలెక్టర్ ముందు జరిగే ధర్నాను జయప్రదం రైతులు చేయులని పిలుపునిచ్చారు రైతాంగం యెడల రాష్ట్రప్రభుత్వం నిర్లక్ష్య ధరణితో వ్యవహరిస్తున్నదని అన్నారు ఎన్నికలకు ముందు ఎకరానికి 15,000 రూపాయలు రైతు భరోసా ఇస్తామని హామీ ఇచ్చి దానిని 12 వేల కుదించి గత సంవత్సరం ఖరీఫ్ సీజన్ డబ్బులు జమ చేయకపోవడమే కాక రబ్బి డబ్బులు సీజన్లో కూడా డబ్బులు రైతులకు పూర్తిస్థాయిలో జమ చేయలేదని విమర్శించారు గత సంవత్సరం జిల్లాలో277,484 ఎకరాలు సాగుచేసిన 1,63,831 మంది రైతులు రైతు భరోసా కు అర్హులుగాగుర్తించగా వారికి 166,49,04,,000 జమ చేయాలి కానీ 2,02,316 ఎకరాలు సాగుచేసిన 1,41,362 మంది రైతులకు మాత్రమే 121,39,00,000 రూపాయలు మాత్రమే జమ చేసినారు ఇంకా 75,168 ఎకరాలు సాగుచేసిన 22 వేల 469 రైతులకు ఇప్పటికీ జమ కాలేదు ఈ సంవత్సరం నైరుతి పవనాలు ముందే రావడంతో రైతులు విత్తనాలు వేసే కార్యక్రమం ప్రారంభించారు రైతులు విత్తనాలకు ఇతర పెట్టుబడులకు ఉపయోగపడే విధంగా ఇంతకుముందు రైతుబంధు రైతుల అకౌంట్లో ముందే జమ అయ్యేది కానీ రాష్ట్ర ప్రభుత్వం నేటి కూడా రైతు భరోసా గురించి రాష్ట్ర ప్రభుత్వం ఆలోచిస్తున్నట్లుగా కనిపించడం లేదు కావున వెంటనే రైతు భరోసా డబ్బులు రైతుల బ్యాంకు అకౌంట్లో జమ చేయాలని డిమాండ్ చేశారు రైతుల ఏడల నిర్లక్ష్య ధోరణితో వ్యవహరిస్తున్న ప్రభుత్వం తన పద్ధతి మార్చుకోవాలని రైతాంగానికి ఎలాంటి ఆంక్షలు లేకుండా మిగతా వారి కూడా రెండు లక్షలావరకు రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు అదేవిధంగా పంటలకు బోనసిస్తామని ఎన్నికల ముందు హామీ ఇచ్చారు కానీ ఒక సన్నధాన్యానికి మాత్రమే కొంతమంది రైతులకు బోనస్ గత సంవత్సరం ఇచ్చినారు అదేవిధంగా ప్రతి మొక్కజొన్న లాంటి పంటలకు బోనస్ ఇస్తామని చెప్పిన హామీని మర్చిపోయినట్లుగా కనిపిస్తుంది ప్రభుత్వం రైతాంగం ఎడల తన విధానాన్ని సమీక్షించుకొని రైతులకు ఇచ్చిన మొత్తం హామీలను నేటికైనా అమలు చేయాలని ఆయన కోరారు ఈ కార్యక్రమంలో మాదాసి ఆకు జిల్లా రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యమకారులకు ఇచ్చిన హామీ పై సీఎం ప్రకటన చెయ్యాలి: కునూరు సంజయ్ దాస్ గౌడ్



నల్గొండ జూన్ 01(వుదయం ప్రతినిధి): రేపు తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉద్యమకారులకు ఎన్నికల హామీల భాగంలో ఇచ్చిన వాగ్దానాలను ఎప్పటి వరకుఅమలు చేస్తారో స్పష్టమైన ప్రకటన ను చేయాలని రాష్ట్ర తెలంగాణ మలిదశ ఉద్యమకారుల సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు కూనూరు సంజయ్ దాస్ గౌడ్ డిమాండ్ చేశారు. తెలంగాణ ఉద్యమకారులకు ఇంటి స్థలం ఇస్తామని హామీ ఇచ్చి ఏళ్లు గడుస్తున్నా అది కార్యరూపం రావడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ పథకాలలో తెలంగాణ అమరవీర కుటుంబాలకు,ఉద్యమకారులకు ప్రత్యేక కోటా ఏర్పాటు చేయాలని సందర్భంగా విజ్ఞప్తి చేశారు. తెలంగాణ కుటుంబాలకు, తెలంగాణ రాష్ట్రం కోసం పోరాడి కేసులు నమోదయి జైలు జీవితం గడిపిన ఉద్యమకారులకు ప్రత్యేక రాష్ట్ర సాధాకులుగా, పోరాట యోధులుగా గుర్తించి పదివేల రూపాయల పెన్షన్ ఇచ్చేటట్టు రేపు జరిగే ఆవిర్భావ వేడుకల్లో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటన చేయాలని తెలంగాణ ఉద్యమకారులు తరఫున డిమాండ్ చేస్తున్నాం.

# కొక్కిరాల సత్య పాల్ రావు మద్దతుగా దేవాపూర్ లో భారీ బైక్ ర్యాలీ



బెల్లంపల్లి, మే1 (వుదయం ప్రతినిధి) దేవపూర్ సిమెంట్ కంపెనీ లో జరగబోయే యూనియన్ ఎన్నికల్లో కొక్కిరాల సత్య పాల్ రావు చిట్టిబాబు యూనియన్ కీ మద్దతుగా పార్టీలకు అతీతంగా కార్మికులు, ఆదివాసీ సోదరులు తెలంగాణ ఓరియంట్ స్టాఫ్ వర్కర్స్ ఎంప్లాయిస్ యూనియన్ రిజిస్ట్రేషన్ నంబర్ 0090-005-డీసీల్ - ఏడిబి అధ్యక్షులు కాల్వ సతీష్ రెడ్డి ఓరియంట్ సిమెంట్ కంపెనీ కార్మిక నాయకులు బొల్లు రమణ రెడ్డి గారు గ్రామ పటేల్స్, ఆదివాసీ సంఘాల నాయకులు ముందుగా దేవాపూర్ లోని కొమరం విగ్రహానికి పూలమాలలు సమర్పించి భారీ ఎత్తున బైక్ ర్యాలీ ఓసీసీ కాలనీ, నట్టు పటేల్ గూడెం, అచ్యుత్ రావు గూడెం, పెద్దగూడెం, గొల్లవాడ, రాంపూర్, పిసి రోడ్, మద్దిమడ, గ్రామాల్లో ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ ర్యాలీ లో కార్మికులు, కార్యకర్తలు వివిధ కుల సంఘాల పెద్దలు పాల్గొన్నారు

# కొత్తగూడెం ఏరియా జికేఓసి లో ఘనంగా వన మహోత్సవము

**వన మహోత్సవ కార్యక్రమంలో మొక్కలు నాటిన సింగరేణి సంస్థ చైర్మన్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్. బలరాం (ఐఆర్ఎస్)**

**జలసింధువు నీటి బిందువు నూతన కార్యక్రమాన్ని ప్రారంభించిన చైర్మన్ బలరాం నాయక్ (ఐఆర్ఎస్)**



భద్రాద్రి కొత్తగూడెం జూన్ 01 ( వుదయం ప్రతినిధి ):సింగరేణి వ్యాప్తంగా తలపెట్టిన వన మహోత్సవ కార్యక్రమంలో భాగంగా జూన్ 1 ఆదివారం కొత్తగూడెం ఏరియా లోని జికేఓసిలో గల డంప్ యార్డ్ పై వనమహోత్సవం వైబోవంగా నిర్వహించారు . ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సింగరేణి సంస్థ చైర్మన్ %డ% మేనేజింగ్ డైరెక్టర్ ఎన్. బలరాం (ఐఆర్ఎస్) పాల్గొన్నారు. ముందుగా కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం. షాలేం రాజు వారికి పుష్పగుచ్చాన్ని ఇచ్చి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ సింగరేణి సంస్థ మొక్కలు నాటడంలో ముందు వరుసలో ఉంటుందని బొగ్గు ఉత్పత్తిలో భాగంగా సింగరేణి సంస్థ తప్పక మొక్కలు/ చెట్లను నాటాలని అలాగే చుట్టుపక్కల ప్రభావిత ప్రాంతాల వారికి కూడా మొక్కలను నాటి వాటిని పరిరక్షించేలా ప్రోత్సహించాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. వారు ఇప్పటివరకు 19,000 పైచిలుకు మొక్కలను నాటడం జరిగిందని ఈ కార్యక్రమంలో 300 మొక్కలను నాటుతానని తెలియజేశారు.ప్రతి ఉద్యోగి మొక్కను నాటడం బాధ్యతగా స్వీకరించాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. మొక్కలు నాటడం వలన వాతావరణ సమతుల్యమై ప్రకృతి విపత్తులు సంభవించకుండా ఉంటాయని తెలియజేశారు. ఈ సందర్భంగా కొత్తగూడెం ఏరియా జిఎం మాట్లాడుతూ వనమహోత్సవములో భాగంగా కొత్తగూడెం ఏరియా కు నిర్దేశించిన 85 హెక్టార్లలో 3.5లక్షల మొక్కలు నాటాడానికి ప్రణాళికలు చేస్తున్నామని,దానిలో భాగముగా ఆదివారం ఓసి నందు 01 హెక్టార్లలో దాదాపు 500 మొక్కల మొక్కలను నాటడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమం అనంతరం చైర్మన్ నూతనంగా ప్రారంభించిన జల సిందువు- నీటి బిందువు కార్యక్రమంలో భాగంగా కొత్తగూడెం ఏరియాకు ఎనిమిది కుంట చెరువులను తీయాలని నిర్దేశించారు, అందులో భాగంగా ఆ నిర్మాణ వనులు అన్ని పూర్తయ్యాయని జిఎం తెలియజేశారు, జీకే ఓసి లోని నిర్మించిన కుంటచెరువుని చైర్మన్ సందర్శించారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ తో పాటు డైరెక్టర్ ఆపరేషన్ ఎల్.వి సూర్యనారాయణ, డైరెక్టర్ ప్రాజెక్ట్స్ ఆన్ ప్లానింగ్ అండ్ పా కొప్పుల వెంకటేశ్వర్లు, ఫారెస్ట్రీ అండ్ ఎన్విరాన్మెంట్ అడ్వైజర్ మోహన్ చంద్ర పర్గిన్, కొత్తగూడెం ఏరియా జిఎం ఎం షాలెం రాజు, జిఎం ఎన్విరాన్మెంట్ బి సైదులు, ప్రాజెక్ట్ ఆఫీసర్ జీకే ఓ సి ఎం శ్రీ రమేష్, ఏరియా ఇంజనీర్ కే సూర్యనారాయణ రాజు, కొత్తగూడెం ఏరియా అసిస్టెంట్ బ్రాంచ్ కార్యదర్శి జే గట్టయ్య, కొత్తగూడెం ఏరియా ఐ ఎన్ టి యు సి వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్, కొత్తగూడం ఏరియా అధికారుల సంఘం అధ్యక్షులు ఎం వి నరసింహారావు, ఎస్ఓ టు జిఎం జీవి కోటి రెడ్డి,ఏజిఎం (సివిల్) సి హెచ్. రామకృష్ణ, ఏజిఎం ( ఫైనాన్స్) కె. హన సుమలత, డిజిఎం (పర్సనల్) బి. శివ కేశవరావు, డిజిఎం (ఐఈడి) ఎన్. యోహాన్, ఎన్ఓఎం ఎన్విరాన్మెంట్ టి.సత్యనారాయణ, ఫారెస్ట్ మేనేజర్ హరినారాయణ, జికేఓసి మేనేజర్ రామచంద్ర మురళి, ఐటి మేనేజర్ శేషశ్రీ, జికేఓసి అధికారులు, ఇతర నాయకులు , సూపర్వైసర్లు, ఉద్యోగులు, ఎస్ఎన్పిసి సిబ్బంది డిఎల్ఆర్ కార్మికులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ బడులను కాపాడుకుందాం:టిఎస్ యుటిఎఫ్




జన్నారం, జూన్ 1(వుదయం విలేకరి) తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించి నాణ్యమైన విద్యను పొందాలని, ప్రభుత్వ బడులను కాపాడుకోవాలని టిఎస్ యుటిఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్సులు గుండారపు చక్రపాణి, గుర్రాల రాజావేణు పిలుపునిచ్చారు. ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లల నమోదు పెంపుదల కొరకు టీఎస్ యుటిఎఫ్ మంచిర్యాల జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న ప్రచార జాతా జన్నారం మండలం లో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో సుశిక్షితులైన ఉపాధ్యాయులు ఉన్నారని, విశాలమైన తరగతి గదులు,ఆటస్థలం ఉన్నాయని తల్లిదండ్రులందరూ తమ పిల్లలను ప్రభుత్వ బడులలోని చేర్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు జి.చక్రపాణి, జిల్లా ప్రధాన కార్యదర్శి జి.రాజావేణు,జిల్లా ఉపాధ్యక్షులు వి.కిరణ్ కుమార్,జిల్లా కార్యదర్సులు కే.చంద్రమౌళి,జి.నర్సయ్య,దండేపల్లి మండలం అధ్యక్షులు ఆర్.తులసిపతి, జన్నారం మండలం అధ్యక్షులు బాపు,ప్రధాన కార్యదర్శి యస్.నర్సయ్య పాల్గొన్నారు.

# కొక్కిరాల సేత్యపాల్ రావు కే ఐఎన్టీ యూసీ సంపూర్ణ మద్దతు

**రాష్ట్ర కనీస వేతనాల బోర్డు చెర్మన్ ఐఎన్ టీ యూసీ సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్**



కాసిపేట జూన్ 1 (వుదయం విలేకరి) కాసిపేట మండలంలోని దేవాపూర్ ఓరియంట్ కర్మాగారం గుర్తింపు సంఘం ఎన్నికలో ఐఎన్ టి యూసీ సంపూర్ణ మద్దతు (ఓరియంట్ సిమెంట్ స్టాఫ్ %డ% వర్కర్స్ ఫెడరేషన్ యూనియన్ రి నెం 2131 )తమ అభ్యర్థిగా కొక్కిరాల సత్యపాల్ రావు బరిలో ఉంటున్నారని రాష్ట్ర కనీస వేతనాల బోర్డు చైర్మన్ ఐఎన్ టియూసీ సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. గతంలో తన తండ్రి కూడా తమ అనుబంధ గుర్తింపు ఐన్టియూసి సంఘంతోనే స్వర్గీయ కొక్కిరాల రఘుపతి రావు విజయం సాధించారని గుర్తు చేశారు. తమ అనుబంధ సంఘం పూర్తిగా కొక్కిరాల సత్యపాల్ రావు కు సంపూర్ణ మద్దతు ఇస్తున్నామని ఆయన తెలిపారు.

# ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలు అందజేసిన ఎమ్మెల్యే



లక్షెట్టిపేట, జూన్ 01 (వుదయం ప్రతినిధి): ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలను ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు ఆదివారం ఎస్ పి ఆర్ ఫంక్షన్ హాల్ లో లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...నిరుపేదల కళ్ళల్లో ఆనందం చూడడం ప్రజా సంక్షేమం కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులను విడతల వారిగ ఎంపిక చేస్తున్నామన్నారు. ప్రతీ ఒక్క అర్హులైన లబ్ధిదారునికి ఇందిరమ్మ ఇల్లు ఇచ్చే భాధ్యత నాది , ఎవరూ కూడ ఆధర్య పడవద్దు అన్నారు. కార్యకర్తలు అంతా ప్రభుత్వ సంక్షేమ పథకాలు అసలైన లబ్ధిదారులకు చేరేలా కృషిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో జిల్లా ఉపాధ్యక్షులు చింత అశోక్ కూమర్, పూర్ణచేందర్ రావు, మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ చెల్ల నాగభూషణం, పట్టణ అధ్యక్షులు, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఎండి ఆరిఫ్, మండల అధ్యక్షులు పింగళి రమేష్, మాజీ కౌన్సిలర్ రాందేని వెంకటేష్, నవాబ్ ఖాన్, గుత్తికొండ శ్రీధర్, సయ్యద్ హాజీ, బొప్పు సుమన్, వెంకటే స్వామి గౌడ్, బుద్దె దేవా, అమీర్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఉద్యమకారుడు, సీనియర్ జర్నలిస్ట్ మునీ ర్ కు ఘన నివాళులు



కాసిపేట జూన్ 1 (వుదయం విలేకరి) సీనియర్ జర్నలిస్ట్ మునీర్ కు కాసిపేట మండల ప్రెస్ క్లబ్ లో ప్రజా సంఘాల నాయకులు, జర్నలిస్టులు నివాళి అర్పించారు. ఆయన మృతికి సంతాపంగా ఆదివారం ఉదయం మండల కేంద్రంలోనీ ప్రెస్ క్లబ్ లో నివాళి అర్పించారు. సమాజంలో చైతన్యం కోసం జర్నలిస్ట్ మునీర్ కృషి చేశారని కొనియాడారు ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్ట్ హెచ్ రవీందర్, ఏ లింగస్వామి, ఎస్ డి నాజీర్ తెలంగాణ కళాకారుడు సుందిళ్ల రాజయ్య, సామాజిక ప్రజా స్పందన వేదిక కన్వీనర్ సిలోజు మురళి, జేఏసీ కన్వీనర్ చిన్న భీమయ్య, మాజీ జెడ్పిటిసి రైతు సత్తయ్య, వాసుదేవ్, దాసరి రాజయ్య, పాల్గొన్నారు

# ప్రభుత్వ ఉద్యోగికి పదవి విరమణ సర్వ సాధారణమే



నాగర్ కర్నూల్ జూన్ 01(వుదయం ప్రతినిధి) ప్రభుత్వ ఉద్యోగంలో విధులు నిర్వహిస్తున్న ప్రతి ఒక్క ప్రభుత్వ ఉద్యోగికి పదవి విరమణ సర్వ సాధారణమేనని, శేష జీవితాన్ని కుటుంబ సభ్యులతో ఆనందంగా గడపాలని తోటి ఉద్యోగస్తులు, కుటుంబ సభ్యులు అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో ఏర్పాటుచేసిన పదవి విరమణ కార్యక్రమానికి తోటి మిత్రులు, కుటుంబ సభ్యులు, శ్రేయోభిలాషులు హాజరయ్యారు.. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎస్ లక్ష్మణ్ డిప్యూటీ డైరెక్టర్ గా పదవి బాధ్యత చేపట్టడం జరిగిందని అనంతరం గౌరవపదంగా పదవి విరమణ కార్యక్రమాన్ని నిర్వహించుకోవడం సంతోషంగా ఉందని ఆయన ప్రభుత్వ ఉద్యోగంలో 36 సంవత్సరాల పాటు సుదీర్ఘంగా విశేష సేవలు అందిస్తూ ప్రతి ఉద్యోగికి ఆదర్శంగా నిలుస్తూ తన అనుభవాలను తోటి ఉద్యోగులకు సలహాలు సూచనలు ఇస్తూ ఎంతోమంది మననల్లు పొందుతూ తనకంటూ ఒక ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న లక్ష్మన్ ను ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకోవాలని వారు కోరారు. అలాంటి ఉద్యోగి నేడు పదవి విరమణ పొందడం చాలా బాధాకరమైన విషయమని తెలిసిన కానీ ప్రభుత్వ ఉద్యోగి ఎప్పుడూ ఒకప్పుడు పదవి విరమణ తప్పదని ఆయనను ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగుతామని తోటి ఉద్యోగులు. అన్నారు. గద్వాల్ జిల్లా కలెక్టర్ సైతం ఆయన సేవలను అభినందించడం ఆశించదగ్గ విషయమని, పదవి విరమణ అనేది తాత్కాలికమైనని అవసరమైనప్పుడు కచ్చితంగా తన సేవలను అందించాలని గద్వాల్ జిల్లా కలెక్టర్ కోరారు. అనంతరం వారి కుటుంబ సభ్యులు కుమారుడు డాక్టర్ నరేన్, కోడలు డాక్టర్ పూర్ణిమ, కుమార్తె డాక్టర్ శ్రీ నిత్య, అల్లుడు భానుదీప్ తో పాటు తోటి ఉద్యోగస్తులు, మిత్రులు, బిజినాపల్లి మండల టిఆర్ఎస్ మాజీ సర్పంచ్ సంఘం అధ్యక్షులు గుండ్లపల్లి శేఖర్ రెడ్డి తో పాటు వెంకటేశ్వర కాలనీ మిత్రులు శుభాకాంక్షలు తెలియజేశారు

# విద్యార్థినులకు నైపుణ్యాలను నేర్పించడం కళాశాల ఉద్దేశం

**- ప్రొఫెసర్ చంద్ర మౌళి**



హనుమకొండ, జూన్ 01(వుదయం జిల్లా ప్రతినిధి) : పింగిళి ప్రభుత్వ మహిళా కళాశాల (స్వయం ప్రతిపత్తి) హనుమకొండలో ప్రిన్సిపాల్ లెఫ్టినెంట్ ప్రొఫెసర్ బి చంద్రమౌళి మాట్లాడుతూ దోస్త్ 2025 డిగ్రీ అడ్మిషన్స్ కు సంబంధించి మొదటి విడతలో సీటు పొందిన విద్యార్థులు జూన్ 6వ తారీకు లోపు ప్రతి ఒక్కరూ విధిగా సెల్ఫ్ రిపోర్ట్ చేయవలసిందిగా కోరడం జరిగింది. రెండవ విడతలో అప్లికేషన్ పెట్టుకోవాలనుకునే విద్యార్థులకు చివరి తేదీ 8 జూన్ అని తెలుపడం జరిగింది. ఇంటర్మీడియట్ ఉత్తీర్ణత సాధించినటువంటి విద్యార్థులు డిగ్రీలో అడ్మిషన్ పొందాలి అంటే తప్పనిసరిగా దోస్తు ద్వారానే అడ్మిషన్ తీసుకోవాల్సిందిగా సూచించడం జరిగింది.

పింగిళి ప్రభుత్వ కళాశాల (అటానమస్) ముఖ్యంగా రాష్ట్రంలో విద్యార్థినులకు నాణ్యమైన విద్యను అందిస్తున్న కళాశాలలో పింగిళి కళాశాల హనుమకొండ ఒకటి. అంతేకాక ప్రస్తుత కాలానికి అనుగుణంగా ఉండే కొత్త కోర్స్ లను కూడా ఈ సంవత్సరం కళాశాలలో ప్రవేశపెట్టడం జరిగింది. కళాశాలలో అన్ని అర్హతలు ఉన్నటువంటి అధ్యాపకులచే బోధన జరుగుతుంది. కళాశాలలో, , ఎన్ సి సి, ఎన్ యస్ యస్, స్పోర్ట్స్ మరియు అన్ని రంగాలకు శిక్షణ ఇవ్వడం జరుగుతుంది. విద్యార్థినులకు నైపుణ్యాలను నేర్పించడం కళాశాల యొక్కా ముఖ్య ఉద్దేశం. కాబట్టి ఇంటర్ పాస్ అయినా ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగపరుచుకోవాల్సిందిగా ప్రిన్సిపల్ కోరారు.

# జూన్ 3 నుంచి మండలంలో భూ భారతి రెవిన్యూ సదస్సులు



మధిర, జూన్ 1 (వుదయం ప్రతినిధి) జూన్ 3 నుంచి 18వ తేదీ వరకు మండలంలోని అన్ని గ్రామాలలో భూభారతి రెవెన్యూ సదస్సులు జరుగుతాయని ఈ అవకాశాన్ని రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలని తాసిల్దార్ రాళ్లబండి రాంబాబు తెలిపారు. ఈ సందర్భంగా తహసిల్దార్ మాట్లాడుతూ భూ సమస్యల శాశ్వత పరిష్కారం కోసం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన భూ భారతి కొత్త ఆర్వోఆర్ 2025 చట్టం అమలులో భాగంగా ఈ నెల 3 నుంచి 24 వరకు గ్రామాల్లో రెవిన్యూ సదస్సులు నిర్వహిస్తున్నాము. గ్రామాల వారిగా ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు ఈ సదస్సులు జరుగుతాయి. రెవిన్యూశాఖ ఆధ్వర్యంలో జరిగే ఈ సదస్సులలో రైతుల తమ భూ సమస్యలను దరఖాస్తుల రూపంలో రెవిన్యూ అధికారులకు నేరుగా అందించాలి. సమస్యలను విచారించి, వాటిని ఆన్లైన్ లో నమోదు చేసి ఖచ్చితమైన సమచారాన్ని ప్రభుత్వానికి అందజేయడం జరుగుతుంది. గ్రామీణ ప్రాంతాల్లో సాదాబైనామాలు పరిష్కరించేందుకు, 2014 జూన్ 2కు ముందు భూమిని కొనుగోలు చేసి, 2020 అక్టోబర్ 12 నుంచి 2020 నవంబర్ 10 వరకు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకున్న వారి అభ్యర్థనలకు ఈ సదస్సుల్లో పరిష్కారం లభించనుంది. భూ సరిహద్దు, విస్తీర్ణ మార్పులు, పేర్ల సవరణలు చేయించుకునేందుకు కూడా దరఖాస్తు చేసుకోవచ్చు. రెవిన్యూ సదస్సుల వివరాలు ఈ దిగువ తెలిపిన విధంగా మండలంలోని ఆయా గ్రామాల రైతువేదికల్లో,పంచాయితీ కార్యాలయాల్లో నిర్వహించబడును. జూన్ 3న జలిముడి,మల్లారం.రొంపిమళ్ల.

జూన్ 4 న ఎండపల్లి, సిరిపురం

జూన్ 5న వంగవీటి,మునగాల

జూన్ 6 న ఆత్కూర్, మాటూరు


జూన్ 9 న నాగవరప్పాడు, సిద్దినేనిగూడెం, జూన్ 10 న నక్కల గర్బు, దిగుడుపాడు,జూన్ 11 న మధిర, ఇల్లెందులపాడుజూన్ 12 న తొండల గోపవరం , తోర్లపాడు,జూన్ 13 న అంబారుపేట, నిదానపురం,జూన్ 16 న,రాయపట్నం, ఇల్లూరు,జూన్ 17 న,చిలుకూరు,ఖమ్మంపాడు జూన్ 18 న మడుపల్లి, దెందుకూరు. ఈ విషయాన్ని గమనించి రైతులు ఈ సదస్సులను సద్వినియోగం చేసుకోగలరు అని మధిర తాహాసిల్దార్ కార్యాలయం నందు ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తాహాసిల్దార్ రాళ్లబండి రాంబాబు విలేకరుల సమావేశంలో తెలియజేశారు.

# తెలంగాణ మోటర్ వర్కర్స్ యూనియన్ నూతన కార్యవర్గం. ఎన్నిక



జూన్ 1 దమ్మపేట, (వుదయం ప్రతినిధి): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట మండలం, దమ్మపేట శివారు రావు హరిబాబు పామాయిల్ తోటలో, ఈ. కిరణ్ బాబు (చిన్ని )గౌరవ అధ్యక్షులు, సమక్షంలో తెలంగాణ మోటార్ వర్కర్స్ యూనియన్ దమ్మపేట మరియు మందలపల్లి నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. అదేవిధంగా గత యూనియన్ సభ్యుల లోనుండి చేర్పులు చేయడం జరిగింది నూతన అధ్యక్షులుగా, ఎస్కే మస్తాన్, ఉపాధ్యక్షులుగా ఆర్ లోకేష్, కార్యదర్శులుగా ఆర్ నవీన్, వై మణికంత, కోశాధికారిగా ఎన్ పాండు, సలహాదారిగా,ఎస్కే రహీం, కే శ్రీనివాసచార్యులను ఎన్నుకోవడం జరిగింది. తెలంగాణ మోటార్ వర్కర్స్ యూనియన్ సభ్యులు మరియు కార్యవర్గం పలు సమస్యల మీద చర్చించుకోవడం జరిగింది. అధ్యక్షులు ఎస్కే మస్తాన్, కార్యదర్శి మణికంత, మాట్లాడుతూ ప్రభుత్వాలు ఎన్ని మారినా చేతివృత్తులు పనిచేసుకునే వారి బ్రతుకులు మారడం లేదని ప్రభుత్వం నుండి ఎటువంటి సహాయ సహకారాలు అందడం లేదని అలాగే సమస్యలు పరిష్కారం అవడం లేదు. అని అన్నారు అదేవిధంగా మా వర్కర్లు ఎన్నోసార్లు ఎమ్మెల్యే దగ్గరికి వెళ్లి మా సమస్యలు విన్నవించుకున్నా. మాకంటూ ఒక షెల్టర్ లేదు మా యూనియన్ మీటింగ్ జరిగించాలంటే, చెట్ల కింద పుట్ల కింద జరిపించుకోవాల్సిన పరిస్థితి ఉందని, అలాగే ఈ యూనియన్ సభ్యులలో చాలామంది ప్లాట్ఫారం మీద వాళ్ళ జీవనోపాధిని కొనసాగిస్తున్నారని, ఇటువంటి వారికి ప్రభుత్వం నుండి ఎక్కడైనా వారికి చోటు కల్పించి మా యూనియన్ ఆఫీసుకు స్థలం ఇప్పించి మా సమస్యలు తీర్చాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాము. ఈ యూనియన్ లో పలు రకాలు చేతివృత్తుల వారు ఉన్నారు. కావున మా యందు దయవుంచి బ్యాంకుల ద్వారా సబ్సిడీపై లోన్లు మంజూరు చేయాలని వారు కోరారు ఈ కార్యక్రమంలో దమ్మపేట మరియు మందలపల్లి మోటార్ వర్కర్స్ పాల్గొనడం జరిగింది

# పుట్టినరోజు సందర్భంగా పేదలకు దుప్పట్లు పంపిణీ



మధిర, జూన్ 1 (వుదయం ప్రతినిధి) మధిర సేవా సమితి ఆధ్వర్యంలో ఘనంగా మధిర సేవా సమితి కోశాధికారి లింగంపల్లి అప్పారావు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని మధిర సేవా సమితి అధ్యక్షులు పల్లపోతు ప్రసాదరావు అధ్యక్షతన పట్టణంలోని అభిరామ్ టవర్స్ లో ఆదివారం సాయంత్రం పేదలకు దుప్పట్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం పలువురు మాట్లాడుతూ గత 24 సంవత్సరాలుగా మదిన సేవా సమితి సేవలు అభినందనీయమని రానున్న కాలంలో మరెన్నో కార్యక్రమాలు చేయాలని తెలిపారు. అనంతరం కోశాధికారి లింగంపల్లి అప్పారావు మాట్లాడుతూ సేవా సమితి ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలు నిర్వహించడం చాలా ఆనందంగా ఉందని గత 61 సంవత్సరంలో ఎన్నడు జన్మదిన వేడుకలు చేసుకోలేదని అలాంటి జన్మల వేడుకలను సేవా సమితి నిర్వాహకులు పేదల సమక్షంలో చేసుకోవడం ఆనందంగా ఉందని ఉద్యోగ విరమణ అనంతరం పూర్తి సమయం సేవా కార్యక్రమాలు నిర్వహించేందుకు సమయాన్ని కేటాయిస్తానని ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పల్లపోతు ప్రసాదరావు,ముప్పారామకృష్ణ,చల్ల సత్యనారాయణ, వందనపు శ్రీనివాసరావు,చెదేరామకోటేశ్వరరావు, కుంచం కృష్ణారావు,సామినేని రామనాథం, ఏలూరి దుర్గా ప్రసాద్, నేరెళ్ల శ్రీనివాసరావు,వనపర్తి కళావతి,వనపర్తి గురునాథం, చింతా లక్ష్మీనారాయణ, కొత్త బద్రీనాథ్, వేముల నవీన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే చేతుల మీదుగా ల్యాప్ టాప్ అందజేత విద్యార్థులు

## ప్రపంచ స్థాయి జ్ఞానాన్ని పొందాలి బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్



కాసిపేట జూన్ 1 (వుదయం విలేకరి) కాసిపేట మండలం ముత్యంపల్లి గ్రామానికి చెందిన తీగల శ్రీనివాస్ రావు సుజాత ల కుమారుడు ఆశ్రిత్ నీ బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ క్యాంప్ కార్యాలయంలో శాలువ తో సన్మానించి ల్యాప్ టాప్ నీ అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యార్థుల ప్రపంచంతో పోటీ పడే విదంగా చదువులో ముందుకు సాగాలన్నారు. ఉన్నత విద్య ద్వారానే సమాజంలో గౌరవం లభిస్తుందన్నారు. విద్యార్థుల ఉన్నత విద్యాబ్యాసానికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషిచేస్తుందని. జాతీయ స్థాయి జె ఈ ఈ ఎంట్రెన్స్ ద్వారా మంచి ర్యాంక్ సాధించి సెంట్రల్ యూనివర్సిటీ లో ప్రవేశం పొంది విద్యను అభ్యసిస్తున్న తీగల ఆశ్రిత్ ని భవిష్యత్ లో గొప్ప స్థాయిలో ఉండాలని ఆశీర్వదించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జాతీయ స్థాయిలో ప్రతిభ కనబరిసి విద్యార్థుల ఉన్నత విద్యను ప్రోత్సహించాలని ఉద్దేశ్యంతో వారికి ల్యాప్ టాప్ లను అందజేసిందన్నారు. ఎల్లప్పుడూ విద్యార్థులకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు . ఆనంతరం కాంగ్రెస్ పార్టీ కాసిపేట మండల అధ్యక్షులు రత్నం ప్రదీప్ మాట్లాడుతూ మా మండలం నుండి సెంట్రల్ యూనివర్సిటీ లో విద్యానభ్యసించే ఆశ్రిత్ ని అభినందించారు. అనంతరం బెల్లంపల్లి నియోజకవర్గ అభివృద్ధికి ఎంతగానో కృషి చేస్తున్న బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ నీ తీగల శ్రీనివాస్ రావు కాసిపేట మండల కాంగ్రెస్ నాయకులతో కలిసి ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి ఆర్ డి ఓ హరికృష్ణ, కాంగ్రెస్ పార్టీ కాసిపేట మండల అధ్యక్షులు రత్నం ప్రదీప్,ప్రధాన కార్యదర్శి వైదం రమేష్, నాయకులు మెరుగు శ్రీనివాస్, విద్యార్థి తండ్రి తీగల శ్రీనివాస్ రావు తదితరులు పాల్గొన్నారు.

## చిన్ననాటి స్నేహం... చిరస్మరణీయం

**-37 సంవత్సరాల అపూర్వ కలయిక**
**-ఆనాటి జ్ఞాపకాలు మధుర స్మృతులు**
**-యాద్ చేసుకున్న పూర్వ విద్యార్థులు**



నాగర్ కర్నూల్ జూన్ 01 (వుదయం ప్రతినిధి) ప్రతి ఒక్కరి జీవితంలో ఎంతోమంది స్నేహితులు వచ్చి పోతూ ఉంటారని, కానీ 10వ తరగతి వరకు చదివిన స్నేహితుల స్నేహం చిరస్మరణీయమని నాగర్ కర్నూల్ వ్యవసాయ మార్కెట్ చైర్మన్ రమణారావు అన్నారు. ఆదివారం నాగర్ కర్నూల్ మండల పరిధిలోని పెద్ద ముద్దునూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదివిన1987-88 బ్యాచ్ కు సంబంధించిన పూర్వ విద్యార్థుల 37 సంవత్సరాల తర్వాత ఆత్మీయ సమ్మేళన కార్యక్రమానికి నిర్వహించారు .గతంలో విద్యాబుద్ధులు నేర్పించిన ఉపాధ్యాయులను ముఖ్య అతిథులుగా ఆహ్వానించి వారిని మర్యాదపూర్వకంగా శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా అదే బ్యాచ్ కు సంబంధించిన మార్కెట్ కమిటీ చైర్మన్ రమణారావు, తోటి విద్యార్థులు నిర్మల, అశోక్ గౌడ్ , రాజేష్ , రామకృష్ణ మాట్లాడుతూ పదో తరగతి స్నేహం, ఆ రోజులు ప్రతి ఒక్కరి జీవితంలో చిరస్థాయిగా, నిలిచిపోతాయని ఆనాటి రోజుల్లో చేసిన అల్లరి, తోటి మిత్రులతో గడిపిన చిలిపి చేష్టలు మరపురాని రోజులు, ఆ జ్ఞాపకాలను గుర్తు చేసుకోవడం చేసుకోవడం చాలా సంతోషంగా ఉందని ఆనందం వ్యక్తం చేశారు. గతంలో ఉపాధ్యాయులు నేర్పిన విద్యా బోధనలతో పాటు, క్రమశిక్షణ కారణంగానే ఈరోజు ఈ స్థాయిలో ఉన్నామని గుర్తు చేసుకున్నారు. ఈ రోజు ఈ స్థాయిలో ఉన్నామంటే ఆరోజు విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులే కారణమని భావోద్వేగంతో, ఆనంద భాష్పాలతో చదువుకున్న పాఠశాల ప్రాంగణంలో అధ్యాపకుల ముందు ఆనంద భాష్పాలు కురిపించారు.. 37 సంవత్సరాల సుదీర్ఘ కాలం తర్వాత తోటి స్నేహితులను కలుసుకోవడం ఒక ఎత్తు అయితే, అరే, బె, ఏం రా అనే పదాలతో పలకరించుకోవడం ఒక ఎత్తుని అలా అనాలన్న ఒక చిన్ననాటి స్నేహితులకే దక్కుతుందని అలాంటి స్నేహం చివరి శ్వాస ఉన్నంతవరకు కొనసాగుతుందని గుర్తు చేసుకున్నారు. తోటి మిత్రుడు ఎంత ధనవంతుడైన ఎంత నిరుపేద మిత్రుడు అయినప్పటికీ స్నేహమే బంధానికి కట్టుబడి అరే , తురే, అనే హక్కు ఒక పదో తరగతి వరకు చదివిన తోటి మిత్రులకు తప్ప వేరే ఎవరికీ ఉండదని అలాంటి స్నేహం స్వచ్ఛమైన స్నేహమని గుర్తు చేసుకున్నారు. సంవత్సరాలు గడిచిన చదువుకున్న పాఠశాలలో ఉపాధ్యాయులు ముందర ఒకరిని ఒకరు ఆప్యాయంగా పలకరించుకోవడం ఆనందంగా ఉందని, నేడు పాఠశాల ప్రాంగణం చేరుకోవడంతో, తమ వయసుని మర్చిపోయి గత రోజుల్లో చేసిన చిలిపి చేష్టలను మరోమారు చేస్తూ స్నేహితులతో ఆనందంగా గడపడం సంతోషమని తోటి విద్యార్థులు అన్నారు. ఎంత వయసు వచ్చిన స్నేహానికి మించిన సంబంధం మరొకటి లేదని అన్నారు. ఈ కార్యక్రమానికి వచ్చిన గత ఉపాధ్యాయులు శ్రీపతి రావు, కాసిం, గోపాల్ రావు తో పాటు పూర్వ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా "కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి"

**-జన్మదిన వేడుకలు:**



తుంగతుర్తి/ శాలిగౌరారం, జూన్ 1,( వుదయం ప్రతినిధి): మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి జన్మదిన వేడుకలను శాలిగౌరారం మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. అనంతరం రాజగోపాల్ రెడ్డిని కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన శాలిగౌరారం మండల నాయకులైన శాలిగౌరారం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పాదూరి శంకర్ రెడ్డి, బండపల్లి కొమురయ్య, వడ్లకొండ పరమేష్, సుల్తాన్ ఎల్లయ్య, చిత్తలూరు మాజీ సర్పంచ్ రవి, రాచకొండ యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎంపీటీసీ కో ఆప్షన్ సభ్యులు షబ్బీర్ ఆలీ కుటుంబాన్ని పరామర్శించిన.



మాజీ ఏఎంసి వైస్ చైర్మన్ ఏడు దొడ్ల జితేందర్ రెడ్డి- పర్వతగిరి సొసైటీ చైర్మన్ మనోజ్ కుమార్ గౌడ్...

పర్వతగిరి, జూన్ 01 ( వృదయం ప్రతినిధి) : పర్వతగిరి మండలం అన్నారం గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ కో ఆప్షన్ షబ్బీర్ ఆలీ గారి తండ్రి కి,, శే నూరుద్దీన్ ఇటీవల మరణించగా వారి కుటుంబాన్ని పరామర్శించిన పర్వతగిరి సొసైటీ ఛైర్మన్ యం మనోజ్ గౌడ్,మాజీ ఏయంసి వైస్ ఛైర్మన్ ఏడుదొడ్ల జీతేందర్ రెడ్డి, ఏయంసి మాజీ డైరెక్టర్ బోయినపల్లి యుగేందర్ రావు, మాజీ బిఆర్ఎస్ మండల అధ్యక్షులు రంగు కుమార్ గౌడ్,మాజీ సర్పంచ్ వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## అస్సాంలో భారీ వర్షాలు.. కొండచరియలు విరిగిపడి ఐదుగురు మృతి



గౌహతి మే31 అస్సాంలోని పలు జిల్లాల్లో వర్షాలు బీభత్సం సృష్టిస్తున్నాయి. గత 24 గంటల్లో కామ్రూప్(మెట్రో) జిల్లాలో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా కొండచరియలు విరిగిపడి పిల్లలతో సహా ఐదుగురు ప్రాణాలు కోల్పోయారని రాష్ట్ర విపత్తు నిర్వహణ అథారిటీ వెల్లడించాడు. వరదలు కామ్రూప్, కామ్రూప్ (మెట్రో), కాచర్ మూడు జిల్లాలను ప్రభావితం చేశాయని, ఐదు రెవెన్యూ సర్కిళ్లపై, 10,150 మందికి పైగా ప్రజలను ప్రభావితం చేశాయని పేర్కొంది.గౌహతిలో మూడు వేర్వేరు ప్రాంతాల్లో కొండచరియలు విరిగిపడినట్లు అధికారులు తెలిపారు. భారీ వర్షపాతం కారణంగా గౌహతిలోని అనేక ప్రాంతాలు జలదిగ్బంధమయ్యాయని చెప్పారు. భారీ వర్షాలు కురుస్తుండటంతో ట్రాఫిక్ అంతరాయాలు, చెట్లు కూలిపోవడం, స్థానికంగా కొండచరియలు విరిగిపడే ప్రమాదం ఉందని %యూణహీూ% హెచ్చరించింది.

## సబ్ స్టేషన్ స్థలాన్ని పరిశీలించిన కాంగ్రెస్ నాయకులు



మధిర జూన్ 1 (వుదయం ప్రతినిధి) తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ఆర్థిక ప్రణాళిక మరియు విద్యుత్ శాఖ మంత్రివర్యులు మల్లు భట్టివిక్రమార్క కృషితో మంజూరు అయిన మటూరు గ్రామంలో 26.07 కోట్లతో 33 కేవీ సబ్ స్టేషన్ శంఖు స్థాపన ఏర్పాటు పనులను పరిశీలించిన మదిర మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు సూరంశెట్టి కిషోర్, మధిర మార్కెట్ కమిటీ డైరెక్టర్ అద్దంకి రవికుమార్, మండల బీసీ సెల్ అధ్యక్షులు చిలువేరు బుచ్చి రామయ్య, సీనియర్ కాంగ్రెస్ నాయకులు నిడమానూరు వంశీకృష్ణ, ఇక్కటీల శ్రీనివాసరావు, పుట్టా పుల్లారావు, కొంగల ప్రసాద్ ,కొట్టే విజయలక్ష్మి, కొట్టే వెంకట్రావమ్మ విధ్యుత్ ఉద్యోగులు తదితరులు

## పేదల ఆరోగ్యానికి భరోసా ముఖ్యమంత్రి సహాయనిధి

**-టాస్క్ సి ఓ ఓ కాంగ్రెస్ రాష్ట్రనాయకులు సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి**



వెల్దండ జూన్ 1 (వు దయం ప్రతినిధి) రాష్ట్రంలోని పేద ప్రజల ఆరోగ్యానికి ముఖ్యమంత్రి సహాయనిధి భరోసా కల్పిస్తుందని టాస్క్ సి ఓ ఓ కాంగ్రెస్ నాయకులు సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి పేర్కొన్నారు కల్వకుర్తి నియోజకవర్గం లోని పలు మండలాలకు చెందిన 22 మంది లబ్ధిదారులకు ప్రభుత్వం మంజూరు చేసిన రూ. 6,66,500/- ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను వెల్దండలోని ఐక్యత ఫౌండేషన్ కార్యాలయంలో బాధిత కుటుంబ సభ్యులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్ ల పంపిణీ చేశారు మాజీ సర్పంచ్లు పంతుల నాయక్, నరేందర్ గౌడ్, సీనియర్ నాయకులు వెంకట్ నాయక్, శ్రీను నాయక్, కొండల్ యాదవ్. లక్ష్మణ్ తరుణ్ తదితరులు ఉన్నారు

## న స్వాగతం పలికిన కాంగ్రెస్ నాయకులు



వెల్దండ జూన్ 1 (వు దయం ప్రతినిధి) కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ ఛైర్మన్ గా నియమితులై ఢిల్లీ నుండి మొదటిసారి రాష్ట్రానికి విచ్చేసిన నాగర్ కర్నూల్ ఎంపీ మల్లు రవి కి ఆదివారం రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయంలో ఎంపి డా,మల్లురవి ని మండల పార్టీ అధ్యక్షులు మోతిలాల్ నాయక్ ఆధ్వర్యంలో మర్యాద పూర్వకంగా కలిసి శాలువాలతో సన్మానించి స్వాగతం పలికారు ఈ కార్యక్రమంలో కిసాన్ సెల్ తాలుకా అధ్యక్షులు పర్వత్ రెడ్డి,యువజన కాంగ్రెస్ మాజీ రాష్ట్ర కార్యదర్శి తక్కళ్ళపల్లి శేఖర్, సేవాదళ్ జిల్లా ఉపాధ్యక్షులు పుల్లయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు కొమ్ము అంజయ్య,కృష్ణ,చందు నాయక్ తదితరులు పాల్గొన్నారు.


## నేటి ప్రజావాణి కార్యక్రమం వాయిదా

**-జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్,**




నాగర్ కర్నూల్ జూన్ 01 (వుదయం ప్రతినిధి) తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం వేడుకల నేపథ్యంలో నేడు (సోమవారం) జరగాల్సిన ప్రజావాణి కార్యక్రమాన్ని తాత్కాలికంగా వాయిదా వేయడం జరిగిందని నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. తిరిగి జూన్ 09వ తేదీ నుండి ప్రతీ సోమవారం సమీకృత జిల్లా కార్యాలయ సముదాయంలో ప్రధాన సమావేశ మందిరంలో ప్రజావాణి కార్యక్రమం యధావిధిగా కొనసాగుతుందని కలెక్టర్ సూచించారు. జిల్లాలోని ప్రజలు ఈ విషయాన్ని గమనించి జిల్లా యంత్రాంగానికి సహకరించాలని జిల్లా కలెక్టర్ ప్రకటన ద్వారా కోరారు.

## పూర్వ విద్యార్థుల సమ్మేళనం




మరికల్ మండల కేంద్రంలోని 2023. 24 బ్యాచ్ పూర విద్యార్థుల సమ్మేళనం ఆదివారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఘనంగా నిర్వహించారు మరియు ఉపాధ్యాయులకు విద్యార్థులు ఘనంగా సన్మానించారు తమ తమ పాఠశాలల చిలిపి శాస్త్రాలు మరియు విద్యాబుద్ధి నేర్పిన గురువులకు పాదాభిమానం చేశారు ఒక్కొక్క విద్యార్థి తమ తమ ప్రసంగాలలో వాళ్ళ జీవితాల గురించి నిమురు వేసుకున్నారు ఉపాధ్యాయులు విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పినందుకు దాదాపు 21 సంవత్సరమైనా మమ్ములని మరిచిపోనందుకు సంతోషంగా ఉందని ఉపాధ్యాయులు అన్నారు ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

## వైద్య ఆరోగ్యశాఖ పోలీసు శాఖ ముందస్తు చర్యలు తీసుకోవాలి.

**మూఢనమ్మకాల నిర్మూలన సంఘం జిల్లా అధ్యక్షులు పొలుమూరు రాజు**



అచ్చంపేట జూన్01(వుదయం ప్రతినిధి) పట్టణంలో మూఢనమ్మకాల నిర్మూలన సంఘం జిల్లా కమిటీ సమావేశం జరిగినది. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు పొలుమూరు రాజు మాట్లాడుతూ రానున్న వర్షాకాలంలో అనేక అంటూ వ్యాధులు ప్రబులుతూ ఉంటాయని వాతావరణంలో మార్పుల వల్ల చిన్న చిన్న అనారోగ్యాలు వస్తూ ఉంటాయని అన్నారు. ఆరోగ్యంపై అవగాహన లేని అమాయక ప్రజలు వారి అనారోగ్యానికి మంత్ర తంత్రాలు కారణం అనుకుంటారు. అనారోగ్యం వస్తే హాస్పిటల్ కి వెళ్లకుండా భూత వైద్యులను మాంత్రికలను ఆశ్రయించి డబ్బులు వృధా చేసుకుంటారు. శారీరకంగా మానసికంగా ఆరోగ్యంగా హార్దికంగా ప్రజలు నష్టపోయే ప్రమాదం ఉంది. అందుకే ముందు జాగ్రత్తగా పోలీస్ శాఖ వారు మరియు వైద్య ఆరోగ్యశాఖ వారు ప్రజలకు వాతావరణ మార్పు వలన జరిగే ఆరోగ్య సమస్యలపై అవగాహన కల్పించాలని అన్నారు. అలాగే ఆయా ప్రాంతాలలో మంత్రాలు తంత్రాలు తాయత్తుల పేరుతో ప్రజలను మోసం చేస్తున్న వారిని గుర్తించి కౌన్సిలింగ్ నిర్వహించాలని కోరారు ఈ సమావేశంలో అచ్యుత్ రాజు రాష్ట్ర యూత్ అధ్యక్షతన ఆద్వర్యంలో అచ్చంపేట, ఉప్పునుంతుల , లింగాల అధ్యక్షులను నియమించడం జరిగింది. ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి - గోరంట్ల ప్రేమలతబీ జిల్లా గౌరవ అధ్యక్షులు - బిరుదు కిరణ్ కుమార్‌బీ మహిళా అధ్యక్షురాలు - శివ జ్యోతిబీ జిల్లా సహాయ కార్యకర్త - చలంబీ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ - చెక్కరల నీలకంఠంబీ జిల్లా సంయుక్త కార్యదర్శి - కటికం రమేష్ గౌడ్‌బీ తెలంగాణ రాష్ట్ర యూత్ అధ్యక్షులు అచ్యుత రాజ్ యూత్ సెక్రటరీ సందీప్ మరియు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థులకు నిర్వహించిన వేసవి శిక్షణా తరగతులు



శేరిలింగంపల్లి, జూన్01వృదయం ప్రతినిధి): ప్రాథమిక విద్యను బలపరచడం మరియు ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు సమగ్ర అభివృద్ధి అవకాశాలు కల్పించేందుకు కట్టుబడి ఉన్న లెర్నింగ్ లైట్స్ ఇనిషియేటివ్ సంస్థ, ఒక నెల పాటు నిర్వహించిన వేసవి శిబిరాన్ని విజయవంతంగా ముగించింది. ఈ శిబిరం విద్యార్థుల లో సృజనాత్మకత, నైపుణ్యం, ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించేలా రూపొందించబడింది. ముగింపు వేడుకలో ప్రముఖ అతిథులు పాల్గొని, విద్యార్థుల ప్రదర్శనలను ప్రశంసించారు. ప్రొఫెసర్ నాగరాజు, హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయం సోషియాలజీ విభాగాధిపతి, మరియు తెలంగాణ ఎడ్యుకేషన్ కమిటీ మెంబర్ , ప్రాథమిక విద్యపై LLI దృష్టిని కొనియాడుతూ, ఇలా చేపట్టే సమగ్ర అభివృద్ధి కార్యక్రమాలు విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంచుతాయన్నారు. డా. అలేఖ్య సింగపూర్, డెర్మటాలజిస్ట్, విద్యార్థులు తమ ఆశయాలపై దృష్టి నిలిపి, వాటిని సాధించే వరకు ప్రయత్నం చేయాలని ప్రోత్సహించారు. సుజన్ రంజన్ రావు , MPUP గొలిదొడ్డి ప్రధానోపాధ్యాయులు, మానవ వనరుల అభివృద్ధికి ప్రాథమిక విద్యే పునాది అని తెలియజేశారు. పాఠశాలల్లో ఉపాధ్యాయుల కొరతను గుర్తించారు మరియు శిబిరంలో నేర్చుకున్న విషయాలను విద్యార్థులు కొనసాగించాలని కోరారు. కమలాకర్ ఆచార్య, జర్నలిస్టుల కాలనీ సొసైటీ డైరెక్టర్, వేసవి సెలవులను సద్వినియోగం చేసుకుంటూ విద్యార్థులు కమ్యూనికేషన్ మరియు జీవన నైపుణ్యాలను అభివృద్ధి చేసుకున్నందుకు అభినందనలు తెలిపారు. స్కూల్లో తిరిగి చేరిన తర్వాత ఈ నేర్చుకున్న విషయాలను స్నేహితులతో పంచుకోవాలని సూచించారు. గోపరాజు , జర్నలిస్టుల సొసైటీ అధ్యక్షుడు, విద్య అనేది వ్యక్తిగతంగా పొందే గొప్ప ప్రివిలేజ్ అని వివరించారు. సమాజంలో ఉన్న అడ్డంకులను లెక్కచేయకుండా విద్యపై దృష్టి పెట్టాలని విద్యార్థులను ప్రోత్సహించారు. ప్రభుత్వ మరియు తల్లిదండ్రుల సహకారం ద్వారా విద్యార్థుల అభివృద్ధికి బలమైన మద్దతు అందిందని ప్రశంసించారు. సైదారెడ్డి, సీనియర్ జర్నలిస్ట్, సాగర్ పరివార్ వైస్ ప్రెసిడెంట్, విద్యార్థులు నైపుణ్యం చుసిన తరువాత ఈ క్యాంపు పేద విద్యార్థులకు చాల ఉపయోగపడిందని నాకు అనిపించింది, ఇలాంటి క్యాంపులు ఇంకా జరగాలి. వేసవి శిబిరంలో విద్యార్థులు నృత్యం, నాటకం, కళలు మరియు క్రాఫ్ట్, జీవన నైపుణ్యాలు, ఆధారభూతమైన ఇంగ్లీష్ కమ్యూనికేషన్ మరియు లాజికల్ రీజనింగ్ వంటి అంశాలలో శిక్షణ పొందారు. విద్యార్థులు ప్రదర్శించిన నాటకం ద్వారా నైతిక సందేశాన్ని అందించడం ఈ కార్యక్రమంలో హైలైట్‌గా నిలిచింది. కిషన్ నాయక్, LLI తరఫున కృతజ్ఞతలు తెలుపుతూ, ముఖ్య అతిథులైన ప్రొఫెసర్ నాగరాజు, డా. అలేఖ్య, సైదా రెడ్డి, గోపరాజు మరియు శ్రీజన్ కి ధన్యవాదాలు తెలిపారు. LLI స్థాపకులు సుభాని మరియు మోహన్, ఈ శిబిరాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు సహకరించిన ప్రతి ఒక్కరికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ వేసవి శిబిరం ద్వారా తెలంగాణలోని ప్రతి విద్యార్థికి నాణ్యమైన విద్యను, అభివృద్ధిని అందించాలన్న లక్ష్యానికి LLI ఒక మెట్టు ముందుకు వేసింది.

## బీఆర్ఎస్ జెండా గద్దెపై.. కాంగ్రెస్ స్టేజీ

**- డోర్నకల్ మునిసిపల్ కేంద్రంలో వివాదాస్పదమవుతున్న వైనం**
**- రాష్ట్ర అవతరణ వేడుకల వేళ టెన్షన్.. టెన్షన్**



మహబూబాబాద్ జిల్లా డోర్నకల్/( వుదయం ప్రతినిధి) ,డోర్నకల్: రాష్ట్రమంతా అవతరణ వేడుకలకు సిద్ధమవుతుంటే.. డోర్నకల్లో మాత్రం అవతరణ వేడుకలు వివాదానికి దారితీస్తున్నాయి. జూన్ 2వ తేదీన ప్రభుత్వం, ప్రతిపక్షాలు రాష్ట్ర అవతరణ వేడుకల నిర్వహన ప్రతిష్టాత్మకంగా చేపడుతున్నాయి. అందులో భాగంగానే గ్రామాల నుంచి మొదలుకొని జిల్లాల వరకు ప్రభుత్వ ఆధ్వర్యంలో జాతీయ జెండాలను ఎగురవేసే కార్యక్రమం నిర్వహిస్తున్నారు. అదే సమయంలో బీఆర్ఎస్ పార్టీ అన్ని విభాగాల్లో గ్రామాలు, పట్టణాల్లో బీఆర్ఎస్ జెండా ఆవిష్కరణ కార్యక్రమంతో పాటుతో కార్నర్ సభలను నిర్వహిస్తోంది. ఈ క్రమంలోనే మహబూబాబాద్ జిల్లా డోర్నకల్ మండల కేంద్రంలో కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు అవతరణ వేడుకలకు ఏర్పాట్లు చేస్తున్నాయి. ఈ వేడుక ఏర్పాట్లు డోర్నకల్లో వివాదానికి తెర లేపుతున్నాయి. జూన్ 2న జరగబోయే రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు నిర్వహించేందుకు బీఆర్ఎస్ తో పాటు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ముత్యాలమ్మ గుడి సెంటర్ల అవరణంలో జాతీయ జెండాలతో పాటు తమ పార్టీ జెండాలను ఎగరేసేందుకు సిద్ధమౌతున్నారు. అయితే.. బీఆర్ఎస్ పార్టీ నాయకులు గులాబి జెండాను ఎగరేసేందుకు గద్దెను ఏర్పాటు చేయగా అదే స్థానంలో జెండా గద్దెకు అడ్డంగా కాంగ్రెస్ నాయకులు స్టేజీని ఏర్పాటు చేశారు. విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేస్తుండగా.. ఎవ్వరి అనుమతి తీసుకోని గద్దె ఏర్పాటు చేశారని, గతంలో తమ గద్దెలను సైతం ఓ పెద్ద బీఆర్ఎస్ నాయకుడు కూలగొట్టలేదా అంటూ. కాంగ్రెస్ నాయకులు తమ వాదన వినిపిస్తున్నట్లు సమాచారం. అతిరథ మహారథులు హాజరవుతున్నారన్న నేపథ్యంలో ఈ వివాదం ఎటుదారితీస్తుందో అని ప్రజలు చర్చించుకుంటున్నారు. మరో వైపు అవతరణ వేడుకల కోసం ఇరు పార్టీలు భారీగ జన సమీకరణ కూడా చేస్తున్నట్లు తెలుస్తోంది. ఈ క్రమంలో అధికారులు జోక్యం చేసుకుని సమస్యను పరిష్కరిస్తారా? లేదా? అన్నది వేచిచూడాల్సిందే.

## రేషన్ దుకాణాల వద్దే పంపిణీ చేస్తే అక్రమాలు తగ్గుతాయి

అమరావతి: కేంద్రమంత్రి భూపతిరాజు శ్రీనివాస్ వర్మ, ఎపి మంత్రి నిమ్మల రామానాయుడు మహిళా లబ్దిదారులకు బియ్యం, చీర అందజేశారు. పాలకొల్లులో శ్రీనివాస్ వర్మతో కలిసి రేషన్ పంపిణీని ప్రారంభం చేశారు. ఈ సందర్భంగా నిమ్మల మీడియాతో మాట్లాడుతూ.. గతంలో ఒక సెంటర్ లో వ్యాను ఆపి.. అక్కడే రేషన్ పంపిణీ చేసేవారని అన్నారు. గత ప్రభుత్వం ఇంటి వద్దకి రేషన్ పంపిణీ చేయలేదని, రేషన్ తీసుకోవాలంటే పనులు మానుకోవాల్సి వచ్చేదని అన్నారు. రేషన్ బియ్యం అక్రమాలు చేసి, వేల కోట్లు దారి మళ్లించారని మండిపడ్డారు. రేషన్ దుకాణాల వద్దే పంపిణీ చేయడం వల్ల అక్రమాలు తగ్గుతాయని చెప్పారు. వృద్ధులు, దివ్యాంగులకు ఇంటి వద్దకే రేషన్ సరుకుల పంపిణీ జరుగుతుందని నిమ్మల రామానాయుడు పేర్కొన్నారు.

# వికలాంగుల సంక్షేమ శాఖను ప్రత్యేక శాఖగా కొనసాగించాలి

- అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన హామీల అమలు కోసం దశల వారి ఉద్యమం
- జూన్ 5 నుండి 30 వరకు గ్రామాల్లో సర్వేలు
- 27న హెలెన్ కెల్లర్ జయంతి ఉత్సవాలు
- -ఎన్.పీ.ఆర్.డీ.రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యం అడివయ్య




హైదరాబాద్,జూన్01వృదయం పతినిధి): వికలాంగుల సంక్షేమ శాఖను ప్రత్యేక శాఖగా కొనసాగించేందుకు, అసెంబ్లీ ఎన్నికల్లో వికలాంగులకు ఇచ్చిన హామీల అమలు కోసం ఉద్యమాలను ఉధృతం చేస్తామని ఎన్.పీ.ఆర్.డీ.రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యం అడివయ్య హెచ్చరించారు.చిక్కడపల్లిలోని రాష్ట్ర కార్యాలయంలో వికలాంగుల హక్కుల జాతీయ వేదిక తెలంగాణ రాష్ట్ర కమిటీ సమావేశం రాష్ట్ర అధ్యక్షులు కె వెంకట్ అధ్యక్షతన జరిగింది.

ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యం అడివయ్య మాట్లాడుతూలి కేంద్రంలో మోడీ అధికారం లోకి వచ్చిన 11ఏండ్ల కాలంలో వికలాంగులను అన్ని రంగాల్లో మోసం చేస్తున్నారని అన్నారు. కేంద్ర ప్రభుత్వం వికలాంగుల చట్టాల అమలు పర్యవేక్షణలో నిర్లక్ష్యం చేస్తుందని అన్నారు.నేషనల్ ట్రస్ట్, నేషనల్ పాలసీ, 2016 ఆర్.పీ.డీ.చట్టాలను నిర్వీర్యం చేయడానికి కేంద్ర ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నలను అడ్డుకుంటామని హెచ్చరించారు.కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థల్లో ఖాళీగా ఉన్న వికలాంగుల బ్యాక్ లాగ్ పోస్టుల భర్తీ కోసం ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని అన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను ప్రయివేట్ పరం చేసి వికలాంగుల రిజర్వేషన్స్ ఎత్తివేయాలని కేంద్రం కుట్రలు చేస్తుందని అన్నారు.గత ప్రభుత్వం మహిళా శిశు సంక్షేమ శాఖ నుండి వికలాంగుల సంక్షేమ శాఖను ప్రత్యేక శాఖగా కొనసాగించాలని జీవో విడుదల చేసిందని, దాన్ని ఎందుకు అమలు చెయడం లేదన్నారు.

ప్రతి జిల్లాలో వికలాంగుల సంక్షేమ శాఖ నిర్వహణ కోసం అవసరమైన సిబ్బందిని నియమించాలని డిమాండ్ చేశారు. అసెంబ్లీ ఎన్నికల్లో వికలాంగులకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తుందని అన్నారు. పెన్షన్ 6000 లకు పెంచకుండా వికలాంగులను రాష్ట్ర ప్రభుత్వం మోసం చేస్తుందని విమర్శించారు. మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పిస్తున్న ప్రభుత్వం వికలాంగులకు ఎందుకు కల్పించడం లేదని అన్నారు.సామూహిక ప్రాంతాలను అవరోధ రహితంగా మార్చాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయం చేసిన రాష్ట్రంలో అమలు కావడం లేదని అన్నారు.మండల, జిల్లా, రాష్ట్ర స్థాయి వికలాంగుల సమాఖ్యలను పునరుద్దరణ చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో వికలాంగుల సమస్యలపై జూన్ 5 నుండి 30 వరకు రాష్ట్ర వ్యాప్తంగా గ్రామాల్లో సర్వేలు నిర్వహిస్తుమని తెలిపారు. సర్వేలో గుర్తించిన సమస్యలపై దశల వారీగా ఉద్యమాలు నిర్వహిస్తామని అన్నారు. రచయిత, కవి, బధిరుల ఆశజ్యోతి హెలెన్ కెల్లర్ 145 వ జయంతి సందర్భంగా జూన్ 27 నాడు రాష్ట్ర స్థాయి సాంస్కృతిక ఉత్సవాలు నిర్వహిస్తున్నామని తెలిపారు

ఈ సమావేశంలో రాష్ట్ర గౌరవ అధ్యక్షులు టి వరమ్మ,కోశాధికారి ఆర్ వెంకటేష్, రాష్ట్ర ఉపాధ్యక్షులు కాషాప్ప, యశోద, అరిఫా, మధుబాబు, సహాయ కార్యదర్శులు రాజు,గంగాధర్,లింగన్న,రాష్ట్ర కమిటీ సభ్యులు భుజంగా రెడ్డి, నగేష్,రాములు,భాగ్యలక్ష్మి, నర్సమ్మలు, రాధమ్మ, యాదయ్య,కవిత,మల్లేష్ ప్రియాంక, మేరీ, అనసూజా,పార్వతి తదితరులు పాల్గొన్నారు.

# చెట్ల పరిరక్షణకు పటిష్ట చట్టం చేయండి

**రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా హామీ ఇవ్వండి**
**ఎన్విరాన్మెంట్ ప్రొటెక్షన్ డెవలప్మెంట్ కౌన్సిల్**

హైదరాబాద్, జూన్ 01, : అందాల పోటీలకు ప్రాధాన్యమిస్తున్న తెలంగాణ ప్రభుత్వం, ప్రకృతి పరిరక్షణ పట్ల నిర్లక్ష్యం వహిస్తోందని “ఎన్విరాన్మెంట్ ప్రొటెక్షన్ డెవలప్మెంట్ కౌన్సిల్” తీవ్ర ఆవేదన వ్యక్తం చేసింది. పచ్చదనాన్ని కాపాడటానికి బదులు, చెట్ల నరికివేత యథేచ్ఛగా కొనసాగుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదని వ్యవస్థాపక అధ్యక్షులు రంగయ్య మండిపడ్డారు. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగానైనా చెట్ల పరిరక్షణకు పటిష్టమైన చట్టాన్ని రూపొందించాలని ఆయన తెలంగాణ సర్కారుకు విజ్ఞప్తి చేశారు.

నిరంతర చెట్ల విధ్వంసం - కొన్ని ఉదాహరణలు:
రంగయ్య మాట్లాడుతూ, రాష్ట్రంలో పచ్చదనం పట్ల వివక్ష కొనసాగుతోందని పలు సంఘటనలను ఉదాహరణగా చూపారు. లి 6 నెలల క్రితం బాలానగర్ ప్రాంతంలోని కేంద్ర ప్రభుత్వ కార్యాలయంలో భారీ చెట్లు నెలకూలాయి. అదే సమయంలో చిక్కడపల్లి ప్రాంతంలో ఒక ప్రభుత్వ కార్పొరేషన్ చెందిన ప్రాంగణంలో పదుల సంఖ్యలో చెట్లు మాయమయ్యాయి. లి అంతకుముందు తెలంగాణ లేబర్ కమీషన్ కార్యాలయంలో వందల సంఖ్యలో చెట్లు మంటల్లో ఆహుతయ్యాయి. లి కూకట్‌పల్లి ప్రాంతంలో లక్షల చెట్లతో నిండిన ఒక ప్రాంతం పచ్చ విధ్వంసానికి గురవుతోందని, దీనిపై అనేకమంది అధికారులకు ఫిర్యాదు చేసినా స్పందన లేదని రంగయ్య ఆవేదన వ్యక్తం చేశారు.ఈ సంఘటనలు రాష్ట్రంలో పర్యావరణ పరిరక్షణ పట్ల ఉన్న నిర్లక్ష్యాన్ని స్పష్టంగా తెలియజేస్తున్నాయని ఆయన అన్నారు.

ప్రభుత్వ నిర్లక్ష్యంపై %జూణజ% ప్రశ్నలు:
సమాజం సుభిక్షంగా ఉండాలంటే పర్యావరణం సమతుల్యంగా, ప్రకృతి పటిష్టంగా ఉండాలని, అందుకు చెట్ల సంఖ్య నిండుగా ఉండాలని %జూణజ% పేర్కొంది. కానీ, రాష్ట్రంలో అందుకు భిన్నంగా పచ్చదనం పట్ల వివక్ష కొనసాగుతోందని రంగయ్య ఆవేదన వ్యక్తం చేశారు. కొందరి నాయనానందం కోసం అందాల పోటీలకు అత్యంత ప్రాధాన్యం ఇచ్చిన తెలంగాణ సర్కారు ప్రకృతి అందం కోసం ఎందుకు పూనుకోవడం లేదని ఆయన సూటిగా ప్రశ్నించారు.గుడి, బడి, ప్రభుత్వ కార్యాలయాలు, ప్రభుత్వ ఆస్తులతో పాటు ప్రైవేట్ ప్రాంతాల్లో కూడా చట్టానికి విరుద్ధంగా చెట్ల నరికివేత కొనసాగుతున్నా పట్టించుకునే వ్యవస్థ లేదన్నారు. ఒకవైపు పచ్చదనం లోపంతో అనేక రకాల కాలుష్యాలు సమాజాన్ని పట్టి పీడిస్తున్నా పాలకుల్లో చేతన కనిపించకపోవడం అత్యంత బాధాకరమన్నారు. నెలరోజుల అందాల పోటీలతో సమాజానికి ఒనగూడిన ప్రయోజనం ఏమిటో పాలకులు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. అదే ప్రకృతి పరిరక్షణతో అందివచ్చే ప్రయోజనం, లోపంతో జరిగే నష్టం ఏమిటో చెప్పే సమాధానం కౌన్సిల్ దగ్గర ఉందని రంగయ్య ఘాటుగా పేర్కొన్నారు.


వాల్టా చట్టం మనుగడపై సందేహాలు:
అసలు ఈ రాష్ట్రంలో వాల్టా చట్టం మనుగడలో ఉన్నట్టా? లేనట్టా? అర్థం కావడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. నగరంలో %ఖదీణ% (అర్బన్ బయో డైవర్సిటీ) అధికారులు, ఫారెస్ట్ అధికారులు వాల్టా చట్టాన్ని వారి స్వలాభానికి ఉపయోగించుకుంటున్నారే తప్ప, చెట్ల సంరక్షణ చేస్తున్నారన్న భరోసా కనిపించడం లేదని వాపోయారు.

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి విజ్ఞప్తి:
ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చొరవతో మూసీనది ప్రక్షాళన, హైడ్రా వ్యవస్థతో చెరువుల సంరక్షణ జరుగుతుందనుకున్న ఆశ కూడా తేలిపోయే పరిస్థితులు కనిపిస్తున్నాయని రంగయ్య తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. గతానికి భిన్నంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యావరణ పరిరక్షణకు ఆశలు కల్పించారని, కానీ అధికారుల తీరుతో ప్రకృతి విధ్వంసం ఆగడం లేదని అన్నారు.ప్రభుత్వం తన చిత్తశుద్ధి ప్రదర్శించి, ఈ తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా చెట్ల పరిరక్షణకు ఒక పటిష్ట చట్టం హామీ ఇవ్వాలని %జూణజ% తెలంగాణ సర్కారుకు విజ్ఞప్తి చేస్తోంది. లేదంటే, రాబోయే తరాలు తీవ్ర పర్యావరణ సమస్యలను ఎదుర్కోవాల్సి వస్తుందని రంగయ్య హెచ్చరించారు.

# పది సంవత్సరాలుగా సాగు చేసుకుంటున్న భూమిని ఆక్రమించేందుకు ప్రయత్నిస్తున్నారని ఓ మహిళా రైతు ఆవేదన....

**నాకు న్యాయం చేయండని అధికారులకు విన్నపం చేసిన మహిళా రైతు.....**






పర్వతగిరి,జూన్ 1 ( వృదయం ప్రతినిధి) : వరంగల్ జిల్లా పర్వతగిరి మండల కేంద్రంలో గత పది సంవత్సరాలుగా సాగు చేసుకుంటున్న భూమిని ఆక్రమించేందుకు ప్రయత్నిస్తున్నారని ఓ మహిళా రైతు ఆదివారం మీడియా ముందు ఆవేదన వ్యక్తం చేసారు.వివరాల్లోకి వెళితే వరంగల్ జిల్లా, పర్వతగిరి మండలం, ఏనుగల్లు గ్రామానికి చెందిన బొలుగొడ్డు స్వరూప,తండ్రి నారాయణ నాకు మా తండ్రి నల్లపు నారాయణ ద్వారా సర్వే నెంబర్లు 499/ఎ,545/బి, 546, 547/ఇ/1, 499/బి/2/2లో గల 4 ఎకరాముల 37 గుంటల వ్యవసాయ భూమిని పొందినాను. ఈ భూమికి రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్, పట్టాదారు పాస్ బుక్, ధరణి పహాణి కలిగియున్నాను. 2005 సం.లో నా భూమిని మా చిన్నయ్య నల్లపు సాంబయ్య ఆక్రమించుటకు ప్రయత్నించగా కోర్టులో కేసు వేశాను. కోర్టు వారు నాకు అనుకూలంగా తీర్పు ఇచ్చి నా భూమికి లాండ్ సర్వే డిపార్టుమెంట్ ద్వారా కొలిపించి, హద్దురాళ్ళు ఏర్పాటు చేయించి డెలివరి పొజిషన్ (కబ్జా) అప్పగించినారు. 2014 సం.లో నల్లపు సౌందర్య, వద్దె రాణి, నల్లపు ఉష, వద్దె రమేష్, వద్దె స్వరూప అనే వ్యక్తులు నాపై దాడిచేసి నా భూమిని ఆక్రమించుటకు ప్రయత్నించగా వారిపై కోర్టులో కేసువేసి నా భూమిలోకి రావద్దని ఇంజెక్షన్ అర్డర్ పొందాను. నా భూమిని ఆక్రమించుకొనుటకు ప్రయత్నిస్తున్నారు. వీరివల్ల నాకు ప్రాణభయం ఉందని, కోర్టు వారు ఇచ్చిన ఇంజక్షన్ ఆర్డర్లను ఉల్లంఘిస్తున్నారు. వారిపై చట్టపరమైన చర్యలు తీసుకొని నాకు న్యాయం చేయాలని అధికారులను వేడుకున్నారు.

పర్వతగిరి ఎస్ఐ వివరణ...
ఈ విషయంపై స్థానిక ఎస్సై బి.ప్రవీణ్ ను వివరణ కోరగా! ఇరు వర్గాలు కోర్టును ఆశ్రయించారు కాబట్టి దీనిలో ఇన్వాల్వ్మెంట్ కాకుండా బోలుగొడ్డు స్వరూప ఇచ్చిన దరఖాస్తుపై కేసు నమోదు చేసి, ఈ విషయం పరిశీలనకై స్థానిక తహసిల్దార్ కు బదిలీ చేసినట్లు తెలిపారు.

# భారతదేశంలో జూన్ 1, నుంచి కొత్త నిబంధనలు అమల్లోకి

**క్రెడిట్ కార్డ్ వినియోగదారులకు కొత్త రూల్స్**
**డ్రైవింగ్ టెస్ట్‌లలో మార్పులు:**
**పాస్‌పోర్ట్ నిబంధనలలో కీలక మార్పులు**




న్యూ ఢిల్లీ జూన్ 1: భారతదేశంలో జూన్ 1, 2025 నుంచి కొత్త నిబంధనలు అమల్లోకి రాబోతున్నాయి. ఈ మార్పులు ప్రధానంగా ఆర్థిక రంగానికి సంబంధించినవి కావడంతో, సామాన్య ప్రజల దైనందిన జీవితంపై గణనీయమైన ప్రభావం చూపనున్నాయి. అయితే ఈ కొత్త రూల్స్ వాటి ప్రభావాలు ఎలా ఉంటాయో ఇక్కడ చూద్దాం.

క్రెడిట్ కార్డ్ వినియోగదారులకు కొత్త రూల్స్
క్రెడిట్ కార్డ్ వినియోగదారులకు కొన్ని కీలక మార్పులు రానున్నాయి. యుటిలిటీ బిల్లుల (విద్యుత్, నీరు వంటివి) చెల్లింపులకు అదనపు ఛార్జీలు విధించే అవకాశం ఉంది. అలాగే, కొన్ని బ్యాంకులు ఇంధన చెల్లింపులపై (ఉదాహరణకు, కోటక్ మహీంద్రా బ్యాంక్) నెలవారీ పరిమితిని మించి చెల్లిస్తే 1% ఛార్జీని వసూలు చేయవచ్చు. అద్దె, యుటిలిటీ బిల్లులు, బీమా వంటి వాటిపై లభించే రివార్డ్ పాయింట్లపై కూడా పరిమితులు విధించే అవకాశం ఉంది. ఆటో-డెబిట్ చెల్లింపులు విఫలమైతే విధించే జరిమానా 2%కి తగ్గించబడవచ్చు. అంతర్జాతీయ లావాదేవీల రుసుములు, రివార్డ్ పాయింట్లపై కూడా మార్పులు ఉండవచ్చు కాబట్టి, మీ బ్యాంకుతో నిర్ధారించుకోవడం మంచిది.

ల నుండి ఉచిత పరిమితికి మించి డబ్బు విత్‌డ్రా చేయడానికి ఛార్జీలు పెరిగే అవకాశం ఉంది. ప్రతి బ్యాంకు తన సొంత నిబంధనలను కలిగి ఉంటుంది, కాబట్టి మీ బ్యాంకు వెబ్‌సైట్ లేదా యాప్‌ను తనిఖీ చేయడం అవసరం. ఇదిలా ఉండగా, ప్రతి నెల 1వ తేదీన దేశీయ సిలిండర్ ధరలు సవరించబడతాయి. చమురు కంపెనీలు మరియు మార్కెట్ పరిస్థితుల ఆధారంగా ధరలు పెరగవచ్చు, తగ్గవచ్చు లేదా మారకుండా ఉండవచ్చు.ఆర్థిక పథకాలపై ప్రభావంకొన్ని బ్యాంకులు ఫిక్స్‌డ్ డిపాజిట్ వడ్డీ రేట్లను తగ్గించవచ్చు. ఉదాహరణకు, సూర్యోదయ్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ 60 బేసిస్ పాయింట్ల వరకు రేట్లను తగ్గించవచ్చు. ఇది పొదుపు చేసే వారిపై ప్రభావం చూపనుంది.ఆధార్ అప్‌డేట్ఆధార్ వివరాలను ఆన్‌లైన్‌లో ఉచితంగా అప్‌డేట్ చేయడానికి జూన్ 14, 2025 చివరి తేదీ. ఈ తేదీ తర్వాత, ఆన్‌లైన్ అప్‌డేట్‌లకు ?25, ఆధార్ కేంద్రాలలో అప్‌డేట్‌లకు ?50 ఛార్జీ విధించబడుతుంది.

ఎంప్లాయీస్ ప్రావిడెంట్ ఫండ్ ఆర్గనైజేషన్ జూన్ 1, 2025 నుండి %జూఖీ% 3.0 ని ప్రవేశపెట్టింది. ఈ నూతన విధానం కింద, (యూనిఫైడ్ పేమెంట్స్ ఇంటర్‌ఫేస్) ద్వారా (ప్రావిడెంట్ ఫండ్) విత్‌డ్రా చేసుకునే సౌకర్యాన్ని కల్పించింది. ఈ మార్పుతో, సభ్యులు తమ మొత్తాన్ని గతంలో మాదిరిగానే కాకుండా, ద్వారా, అలాగే ల ద్వారా కూడా విత్‌డ్రా చేసుకోవచ్చు. ఈ సౌకర్యం ప్రస్తుతం జనరల్ ప్రావిడెంట్ ఫండ్ ( మరియు పబ్లిక్ ప్రావిడెంట్ ఫండ్ ( సభ్యులకు పైలట్ ప్రాజెక్ట్‌గా అందుబాటులోకి వచ్చింది. ఈ కొత్త విధానం విత్‌డ్రాయల్ ప్రక్రియను మరింత తేలికగా, వేగవంతంగా చేస్తుంది. ముఖ్యంగా, పీఎఫ్‌ను పెన్షనర్లకు మరింత అందుబాటులో ఉంచాలనే లక్ష్యంతో ఈ మార్పులు తీసుకురాబడ్డాయి. %జూఖీ% 3.0 ప్లాట్‌ఫామ్ ద్వారా, %ఖీ% విత్‌డ్రాయల్ ప్రక్రియ సరళీకృతం కావడంతో పాటు, % ప్రక్రియలు వేగవంతం అవుతాయి, క్లెయిమ్ ప్రాసెసింగ్ కూడా వేగంగా పూర్తవుతుంది. భవిష్యత్తులో -వంటి కార్డులను కూడా ప్రవేశపెట్టే ఆలోచన ఉంది. జూన్ 30, 2025 నుంచి యాప్‌ల ద్వారా జరిగే లావాదేవీలలో కీలక మార్పు రాబోతోంది. నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ఆదేశాల మేరకు, ఇకపై అన్ని యాప్‌లు డబ్బు అందుకునే వారి అసలు బ్యాంకు పేరును మాత్రమే చూపించాలి. దీని అర్థం ఏమిటంటే.. ఇప్పటివరకు లావాదేవీలు చేసేటప్పుడు %ు=% కోడ్‌ల ద్వారా వచ్చే పేర్లు లేదా యూజర్లు తమకు నచ్చినట్లు పెట్టుకున్న పేర్లు (ఉదాహరణకు రాజు కిరాణ షాపు) ఇకపై కనిపించవు. దీనికి బదులుగా, గ్రహీత ఏ బ్యాంకులో ఖాతా కలిగి ఉన్నారో, ఆ బ్యాంకు అసలు పేరు మాత్రమే కనిపిస్తుంది. ఉదాహరణకు, మీరు ఒక దుకాణానికి డబ్బు పంపుతున్నట్లయితే, ఆ దుకాణం పేరు కాకుండా, వారు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో ఖాతా కలిగి ఉంటే, ‘స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా’ అని కనిపించబోతుంది. ఈ కొత్త నిభందనల వలన డబ్బు ఎవరికి, ఏ బ్యాంకుకు వెళ్తుందో మరింత స్పష్టంగా తెలుసుకోవచ్చు. ఇది లావాదేవీలలో పొరపాట్లు జరగకుండా, మోసాలను తగ్గించడంలో సహాయపడుతుంది.మ్యూచువల్ ఫండ్స్‌పై కొత్త రూల్స్: కట్-ఆఫ్ సమయాల్లో మార్పుమ్యూచువల్ ఫండ్లలో పెట్టుబడి పెట్టేవారికి సెబీ (సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియా) కొత్త నిబంధనలను తీసుకొచ్చింది. జూన్ 1, 2025 నుండి ఈ కట్-ఆఫ్ సమయాలు అమలులోకి వచ్చాయి. కొత్త నిబంధనల ప్రకారం, ఆఫ్‌లైన్ ద్వారా మ్యూచువల్ ఫండ్ లావాదేవీలు (అంటే బ్రోకర్ ఆఫీసులలో లేదా నేరుగా ఫండ్ హౌస్‌లలో) మధ్యాహ్నం 3 గంటల వరకు మాత్రమే స్వీకరించబడతాయి. అంటే, మీరు ఏదైనా కొనుగోలు లేదా అమ్మకం ఆర్డర్‌ను మధ్యాహ్నం 3 గంటలలోపు సమర్పిస్తే, అదే రోజు మార్కెట్ ధరలకు అది వర్తిస్తుంది. అలాగే, ఆన్‌లైన్ ద్వారా మ్యూచువల్ ఫండ్ లావాదేవీలకు (అంటే మొబైల్ యాప్‌లు లేదా వెబ్‌సైట్‌ల ద్వారా) సాయంత్రం 7 గంటలను కట్-ఆఫ్ సమయంగా నిర్ణయించారు. మీరు ఆన్‌లైన్‌లో సాయంత్రం 7 గంటలలోపు ఆర్డర్ చేస్తే, అదే రోజుకి సంబంధించిన యూనిట్ ధర (%చీూఎ%) వర్తిస్తుంది.

డ్రైవింగ్ లైసెన్స్ నిబంధనలు: జూన్ 1, 2025 నుంచి కొనసాగింపు

డ్రైవింగ్ లైసెన్స్‌లకు సంబంధించి గతేడాది జూన్ 1, 2024 నుంచి అమలులోకి వచ్చిన కొత్త నిబంధనలు 2025 జూన్‌లోనూ కొనసాగుబోతున్నాయి. ఈ మార్పులు డ్రైవింగ్ లైసెన్స్ పొందే ప్రక్రియను సులభతరం చేయడంతో పాటు, నిబంధనల ఉల్లంఘనకు కఠినమైన జరిమానాలను కూడా నిర్దేశిస్తాయి.డ్రైవింగ్ టెస్ట్‌లలో మార్పులు:ఇకపై, గుర్తింపు పొందిన ప్రైవేట్ డ్రైవింగ్ స్కూళ్లలో డ్రైవింగ్ టెస్ట్‌లను నిర్వహించనున్నారు. ఈ డ్రైవింగ్ స్కూళ్లు టెస్ట్‌లు నిర్వహించి, విజయవంతంగా పూర్తి చేసిన వారికి సర్టిఫికెట్‌ను జారీ చేస్తాయి. ఈ సర్టిఫికెట్ ఉన్న వారికి రీజినల్ ట్రాన్స్‌పోర్ట్ ఆఫీస్ (%ూ%) వద్ద మళ్లీ టెస్టింగ్ అవసరం లేకుండానే డ్రైవింగ్ లైసెన్స్ జారీ చేయబడుతుంది. ఇది లైసెన్స్ పొందే ప్రక్రియను వేగవంతం చేస్తుంది. లైసెన్స్ లేకుండా డ్రైవింగ్ చేస్తే రూ. 2,000 జరిమానా విధించబడుతుంది. అంతేకాకుండా, మైనర్లు (18 సంవత్సరాలలోపు వారు) డ్రైవింగ్ చేస్తే రూ. 25,000 భారీ జరిమానా విధిస్తారు. ఈ నిబంధనలు జూన్ నెలలో కూడా అమల్లో కాబోతున్నాయి.

పాస్‌పోర్ట్ నిబంధనలలో కీలక మార్పులుపాస్‌పోర్ట్ దరఖాస్తుదారులకు కేంద్ర ప్రభుత్వం ముఖ్యమైన మార్పులు చేసింది. ఫిబ్రవరి 28 నాటి గెజిట్ నోటిఫికేషన్ ప్రకారం, ఈ నిబంధనలు అమల్లోకి వచ్చాయి.పుట్టిన తేదీ ఐడెంటిటీలో మార్పులు:అక్టోబర్ 1, 2023 తర్వాత జన్మించినవారు: పాస్‌పోర్ట్ కోసం దరఖాస్తు చేసుకునేటప్పుడు బర్త్ సర్టిఫికెట్ తప్పనిసరి. అక్టోబర్ 1, 2023 కంటే ముందు జన్మించినవారు: వీరు పుట్టిన తేదీ రుజువుగా పాన్ కార్డ్, డ్రైవింగ్ లైసెన్స్, ఆధార్ కార్డ్ లేదా ఇతర గుర్తింపు పొందిన పత్రాలను ఉపయోగించవచ్చు. బర్త్ సర్టిఫికెట్ అవసరం లేదు.

# తెలంగాణ ఉద్యమకారుడు అద్దంకి దయాకర్ కు మంత్రివర్గం లో స్థానం కల్పించాలి

**గజ్జెల కాంతం, పిడమర్తి రవి.**



హైదరాబాద్,జూన్01వృదయం పతినిధి): తెలంగాణ ఉద్యమకారుల కోటాలో తెలంగాణ ఉద్యమకారుడు అద్దంకి దయాకర్ కు, మాదిగ సామాజిక వర్గం నుండి డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ కు మంత్రివర్గం లో స్థానం కల్పించాలని తెలంగాణ ప్రజాసంఘాల జె ఏ సి రాష్ట్ర చైర్మన్ గజ్జెల కాంతం మరియు ఓ యు జె ఏ సి రాష్ట్ర చైర్మన్ పిడమర్తి రవి విజ్ఞప్తి చేసారు. ఆదివారం తెలంగాణ ఉద్యమ కారుల రౌండ్ టేబుల్ సమావేశం హైద్రాబాద్ లక్డికా పూల్ లోని హోటల్ అశోక నందు తెలంగాణ ప్రజాసంఘాల జె ఏ సి రాష్ట్ర చైర్మన్ గజ్జెల కాంతం మరియు ఓ యు జె ఏ సి రాష్ట్ర చైర్మన్ పిడమర్తి రవిగార్ల ఆధ్వర్యంలో జరిగింది.ఈ సందర్భంగా గజ్జెల కాంతం మాట్లడుతూ తెలంగాణ రాష్ట్రంలో 70 శాతం ఉన్న మాదిగలకు రాష్ట్ర మంత్రి వర్గ విస్తరణ లో మాదిగ సామాజిక వర్గానికి చెందిన విద్యావంతులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ కు అవకాసం కల్పించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తూనే మాల సామాజిక వర్గానికి చెందిన తెలంగాణ ఉద్యమ కారులు అయినటువంటి అద్దంకి దయాకర్ కు మంత్రివర్గంలో చోటు కల్పించి తెలంగాణ ఉద్యమకారులను గౌరవించాలని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి మరియు కాంగ్రెస్ పార్టీ హైకమాండ్ కు విజ్ఞప్తి చేసారు.డాక్టర్ పిడమర్తి రవి మాట్లడుతూ తెలంగాణ రాష్ట్రం కోసం ఉద్యమం చేసిన తెలంగాణ ఉద్యమ కారులకు 250 గజాల ఇంటి స్థలము ఇళ్లు కట్టుకొనుటకు 25 లక్షల రూపాయలు ను అందించాలని, ఆలాగే ఉద్యమ కారులకు 25 వేల రూపాయల పెన్షన్ ను ఇవ్వాలని, ఉద్యోగ నియామకాలలో ఉద్యమ కారులకు అవకాశం కల్పించాలని, కార్పోరేషన్ పదవులలో ఉద్యమ కారులైనా మాదిగలకు మొదటి ప్రాధాన్యత నివ్వాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఓరుగంటి వెంకటేశ్ గౌడ్, మీసాల మల్లేశం, బొంకూరి సురేందర్ సన్ని, డాక్టర్ సంజీవ్ నాయక్,కోల శ్రీనివాస్, గజ్జెల ఆనందరావ్, గజ్జెల మల్లికార్జున్, బోరెల్లి సురేష్, క్యాదాసి ప్రభాకర్, సముద్రాల అజయ్, సుద్దాల లక్ష్మణ్, దేవరకొండ నరేష్, బొమ్మెర స్టాలిన్, నిమ్మల వీరన్న మీసాల మహేష్, గోసికి శంకర్, నీరుకుల్ల అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# పాండిత్యానికి ప్రతి రూపం విద్వన్మణి రాజన్న శాస్త్రి

నిరంతర పఠన మందే మనసును లగ్నం చేసి, సిద్ధి పొందిన సాహితీ తాపసి కొరిడె రాజన్న శాస్త్రి. కావ్య వ్యాఖ్యల్లో మల్లినాథసూరి వలె, శాస్త్ర వ్యాఖ్యలలో అభినవ గుప్తుని వలె, శ్లేష రచనలో శ్రీహర్షుని వలె, కమనీయ కవితలో కాళిదాసు వలె వచన రచనలో దండి వలె, ప్రసంగాలలో కవిసామ్రాట్ వలె భాసించిన బహుముఖ ప్రజ్ఞాశాలి రాజన్న శాస్త్రి. వేద వేదాంగ శాస్త్ర ఆగమ సకల కళలకు కాణాచి అయిన ధర్మపురి క్షేత్రంలో 1933 జూన్ 2న జన్మించిన శాస్త్రి, ఇంటి వద్ద వేద సంస్కృత అధ్యయనాలు చేసి, మహారాష్ట్ర, గుజరాత్, ఇతర ప్రాంతాలలో లబ్ద ప్రతిష్టులైన తాదూరి బాలకృష్ణ శాస్త్రి వద్ద కావ్య పాఠాలు, పాలెపు వేంకటరాయ శాస్త్రి చెంత, అద్వైత పూర్వ మీమాంసాదులను అభ్యసించారు. సంస్కృతాంధ్రాలలో ప్రైవేటుగా పరీక్షలు రాసి ఉపాధ్యాయ, అధ్యాపక స్థాయి నుండి, ఉస్మానియా విశ్వవిద్యాలయం ఆచార్య స్థాయికి, స్వయం కృషితో చేరుకున్నారు. మనోహర కవితాధారలను స్రవించడమే కాకుండా, అమర భాషలు శ్లేషలో రెండర్థాలతో “బలి పుష్ట విలసితం”అనే పేరుతో కాకి, రాజకీయ నేతక్షుద్రవ్యంలో సమానులే అనే భావం ప్రకటితమ య్యేలా, ఆయన ద్వర్థి లఘు రచన సమస్త భారతావనిలో అభిమాన పాత్రతకు కారణమైంది. అలాగే , “గణనాయక స్తవం” పేరుతో రచన... పైకి గణపతి ప్రార్థన, తరచి చూడ, లోన నాయకుల ప్రస్తావన ఇమిడించుకుంది. “మధుపవి గీతి” లో తేనెను త్రాగుతున్న తుమ్మెదను వర్ణిస్తూ త్రాగుబోతు దుశ్చర్యలను శ్లేషార్థంతో విరచించారు. హరిహర స్తుతి మరో శ్లేష కావ్యం. చలన చిత్రాలు కళ, విజ్ఞానం అందించాల్సిన సాధనాలుగా ఉండాలని, కానీ అది హింస, అశ్లీలతతో కూడి ఉంటున్నాయని ఆవేదన భరిత సామాజిక బాధ్యతలు వ్యక్తీకరించారు. అలంకార శాస్త్ర గ్రంథం పరిష్కారమే కాకుండా, అల్లసాని పెద్దనామాత్యుని “మను చరిత్ర” లోని ధ్వని సిద్ధాంత అనువర్తనాన్ని పరిశోధన గ్రంథ రూపంలో వెలువరించి, ప్రతిభను చాటి చెప్పి, డాక్టరేట్ పొందారు. చిన్నయసూరి బాల వ్యాకరణానికి వ్యాఖ్యానం రాశారు. మరో రచన తారావళి గ్రంథం పండితామోదం పొంది, దివంగత ప్రధాని పీ.వీ.నరసింహా రావు ద్వారా సన్మానితుల చేసింది.

దివాకర్ల సాహితి ట్రస్టు నుండి పురస్కార గ్రహీతలు అయినారు. స్వర్ణ భారతి పురస్కారం లభించింది. హైదరాబాద్ సంస్కృత భాషా ప్రచార సమితికి “వైస్ ఛాన్సలర్” గా పనిచేసి సంస్కృత భాషామ తల్లికి నీరాజనాలు అందించే కృషి జరిపారు. దివాకర్ల పండిత మండలిలో “భువన విజయం’ భారతా వరణం, శ్రీనాథ కనకాభిషేకాది రూపకాలలో విభిన్న పాత్రలు ధరించి జీవం పోశారు. తాము పుట్టువు నొంది, పెరిగిన ధర్మపురి క్షేత్రం శ్రీ లక్ష్మీ నరసింహుని సుప్రభాత శ్లోకాలు, నిత్య ఉషోదయ ప్రతిధ్వనులుగా, కొనసాగుతూ వస్తున్నాయి. భర్తృహరి శతక త్రయంకు సంబంధించి చతుర్థ శతకం పేరున, 1987 లో “ఓరియంటల్ కాన్ఫరెన్స్” లో నూతన ఆవిష్కరణలు గావించి, విశేషాలను వివరించారు. “వసుమతీ వసుధాకరం” పేరుతో రాసిన సంస్కృత నాటకం, నాలుగు దశాబ్దాల నాటి సంస్కరణలపై వెలుగొంది ఆకాశవాణి కేంద్రం ద్వారా ప్రసారమై, సంస్కృత భారతిలో ప్రచురితమైంది. “

# జాతీయ వీరత్వానికి చిహ్నంగా సింధూరం



**భోపాల్:** సింధూరం సంప్రదాయకంగా వివాహ బంధానికి చిహ్నమైనప్పటికీ, ఇప్పుడు అది నారీ శక్తి జాతీయ వీరత్వానికి చిహ్నంగా మారిందని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. ఆపరేషన్ సిందూర్‌ను ఉదహరిస్తూ ఇది భారతీయ మహిళల ధైర్యం, శక్తి, సంకల్పాన్ని ప్రతిబింబిస్తోందని ఆయన చెప్పారు. మధ్యప్రదేశ్ భోపాల్‌లో శనివారం నిర్వహించిన మహిళా శక్తీకరణ మహా సమ్మేళనంలో ప్రధానమంత్రి పాల్గొన్నారు. దేవి అహల్యాబాయి హోల్కర్ 300వ జన్మదినోత్సవం సందర్భంగా ఈ కార్యక్రమం నిర్వహించారు.

**పేదలకు సాయం..**

దేవుని ఆరాధన, ప్రజల సేవకు దేవి అహల్యాబాయి ఎలాంటి భేదం చూపలేదని ప్రధాని మోదీ అన్నారు. ఆమె పేదల జీవితాల్లో పురోగతి కోసం అవిశ్రాంతంగా కృషి చేశారని చెప్పారు. కాశీలో సేవ చేసే అవకాశం నాకు లభించడం సంతోషకరమన్నారు. అక్కడే అహల్యాబాయి అభివృద్ధి పనులకు మొదట పునాది వేశారని మోదీ గుర్తు చేసుకున్నారు. ఆమె మహిళలను చేనేత రంగంలో శక్తివంతం చేశారని, నీటి సంరక్షణతో రైతులు ఎక్కువ ఆదాయం పొందేలా సహాయం ద్దారని వెల్లడించారు. స్త్రీలకు కూడా ఆస్తి హక్కులు ఉండాలని, భర్తలు అకాల మరణం చెందినా తిరిగి వివాహం చేసుకోవచ్చని అహల్యా ఆ కాలంలో చెప్పారని మోదీ అన్నారు.

**అనేక కుటుంబాలకు**

అహల్యాబాయి గిరిజన సమూహాల కోసం కూడా కృషి చేశారని, వారికి వ్యవసాయ భూములు కేటాయించి అభివృద్ధికి తోడ్పడ్డారని ప్రధాని అన్నారు. జూనాగఢ్ నుంచి కుటుంబాలను మహేశ్వర్‌కు తీసుకొచ్చి, మహేశ్వరీ చీరల తయారీలో నైపుణ్యం నేర్పించారన్నారు. ఇది ఇప్పటికీ అనేక కుటుంబాలకు ఆదాయ వనరుగా ఉందని మోదీ తెలిపారు. అహల్యాబాయి అభివృద్ధి, పురోగతికి చిహ్నమని.. ప్రజలు ఇచ్చిందే మనకు సొంతమని ఆమె చెప్పారని మోదీ ప్రస్తావించారు.

**మహిళల కోసం..**

ప్రస్తుత ప్రభుత్వం నీటి సరఫరా, గ్యాస్ కనెక్షన్, విద్యుత్ సరఫరా, వైద్య సంక్షేమ పథకాల ద్వారా సమాజ పురోగతి కోసం కృషి చేస్తోందన్నారు మోదీ. గతంలో మహిళలు తమ అనారోగ్యాలను దాచుకునేవారు. తమ కుటుంబంపై భారం కాకూడదని భావించేవారు. కానీ, ఇప్పుడు ఆయుష్మాన్ భారత్ యోజన ద్వారా ఐదు లక్షల రూపాయల వరకూ వైద్య సహాయం పొందుతున్నారని మోదీ చెప్పారు. మూడు కోట్ల మహిళలను లఖ్‌పతి దీదీలుగా చేస్తామని మేము వాగ్దానం చేశాం. ఇప్పుడు వేలాది మంది మహిళలు స్వయం సహాయక బృందాలతో అనుసంధానమై ఉన్నారు. భారతదేశం గొప్ప సంస్కృతి కలిగిన దేశం. మన సంప్రదాయంలో సింధూరం నారీ శక్తికి చిహ్నం. శ్రీరాముడిని ఆరాధించడానికి హనుమంతుడు కూడా సింధూరం ఉపయోగించాడని ప్రధాని మోదీ ప్రస్తావించారు.

# పాక్ చైనాపై ఆధారపడితే.. భారత్ సొంతంగా నిలదొక్కుకుంది





**ఇంటర్నెట్‌డెస్క్:** దేశీయంగా బలోపేతం చేసుకున్న వ్యవస్థలతోనే ఆపరేషన్ సిందూర్ చేపట్టామని సీడీఎస్ అనిల్ చౌహాన్ పేర్కొన్నారు. శనివారం సింగపూర్‌లో నిర్వహించిన ఇంటర్నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఫర్ స్ట్రాటజిక్ స్టడీస్ వార్షిక శిఖరాగ్ర సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈసందర్భంగా చౌహాన్ ఆపరేషన్ సిందూర్ గురించి మాట్లాడారు. 'పాకిస్థాన్ సొంత రక్షణవ్యవస్థలు బలంగా లేకపోవడంతో చైనాపై ఆధారపడింది. భారత్ ఆకాశ్ వంటి స్వదేశీ వ్యవస్థలనే ఉపయోగించింది. స్పేస్, శాటిలైట్ ఇంటెలిజెన్స్ అందరికీ అందుబాటులో ఉంది. మేము మా సొంత శాటిలైట్ వనరులతో సమర్థమంతంగా ఉగ్రశిబిరాలపై దాడులు నిర్వహించాం. ఆ సమయంలో చైనా లేదా విదేశీ శాటిలైట్ చిత్రాలపై దాయాది దేశం ఆధారపడింది. వారికి ఏ దేశం నుంచి అవి అందాయో స్పష్టంగా తెలియదు కానీ.. వారి మిత్రదేశాల నుంచే అంది ఉండవచ్చు. వాయు రక్షణ వ్యవస్థను అభివృద్ధి చేస్తున్నాం.

ఫలించిన భారత్ దౌత్యం.. పాక్ గురించి నిజాలు తెలుసుకున్న కొలంబియా ఆధునిక రక్షణ వ్యవస్థలో సొంతంగా నిలదొక్కుకుంటున్నాం. ఆత్మనిర్భర్ భారత్‌తోనే ఇది సాధ్యమవుతోంది. స్టార్టప్‌లు, ఎంఎస్ఎంఈలు, పెద్ద పరిశ్రమలు ఇప్పుడు రక్షణవ్యవస్థలో పెట్టుబడులు పెడుతున్నాయి. ఇదే మా అతిపెద్ద బలం? యుద్ధమంటూ వచ్చినప్పుడు నష్టం జరుగుతుంది. అయితే, నష్ట తీవ్రత కంటే.. ప్రత్యర్థులపై మన స్పందన ఎలా ఉందనేది ముఖ్యం. కేవలం మూడు రోజుల్లోనే సమర్థమంతంగా, పౌరులకు ఎలాంటి నష్టం కలిగించకుండా మేం స్పందించాం' అని చౌహాన్ పేర్కొన్నారు. ఈసందర్భంగా భారత్ దీర్ఘకాల యుద్ధాలను ఎప్పుడూ కోరుకోదని.. అది దేశ అభివృద్ధిని మందగిస్తుందన్నారు. అలాగే రక్షణ రంగంలో ఆటోమేషన్ విషయంలో అత్యంత అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

**పాక్ ప్రచారం తప్పు..**

ఆరు యుద్ధ విమానాలను కూల్చామంటూ పాక్ చేస్తోన్న ప్రచారం పూర్తిగా తప్పు అని సీడీఎస్ కొట్టిపారేశారు. యుద్ధ విమానాలను నేలకూల్చిన అంశం ముఖ్యం కాదని అంతర్జాతీయ మీడియాతో మాట్లాడారు. అలాగే ఆ విమానాల సంఖ్యను వెల్లడించలేదు.

# రాహుల్ గాంధీ, ప్రియాంకలను చూస్తే... మనకు కనిపించని ఆదర్శ నీతి




**న్యూఢిల్లీ :** రాహుల్ గాంధీ, ప్రియాంకా వాద్రా పరిచయం అక్కరలేని పేర్లు. రాహుల్‌గాంధీ ఎప్పటి నుంచో ప్రత్యకక్ష రాజకీయాల్లో ఉంటున్నారు. ఇక మొన్నటి వరకు పరోక్ష రాజకీయాలో కీలక పాత్ర పోసించిన ప్రియాంక వాద్రా కూడా ఇప్పుడు ప్రత్యేక రాజకీయాలోఅడుగు పెట్టారు. లోకసభ ఉప ఎన్నికల్లో పోటీచేసి గెలిచారు. భారత రాజకీయాల్లో అత్యంత ప్రముఖ మైన నెహ్రూ-గాంధీ కుటుంబానికి చెందిన సోదరులు. వీరి తాత జవహర్‌లాల్ నెహ్రూ, అమ్మమ్మ ఇందిరా గాంధీ, తండ్రి రాజీవ్ గాంధీ?భారత ప్రధానమంత్రులుగా పనిచేసిన వారసత్వంలో భాగంగా, రాహుల్ మరియు ప్రియాంకా రాజకీయ జీవనం కూడా సమాజ సేవ, నాయకత్వంతో నిండి ఉంది. వీరికి ప్రాంతీయ పార్టీల వారసుల తరహాల్లో అధికార ఆకాంక్ష లేదు. పదవుల కోసం పోటీ కన్నా, ఒకరికోసం ఒకరు నిలబడటం, త్యాగాలు చేయడం ద్వారా ఆదర్శంగా నిలుస్తారురాహుల్ గాంధీ 2004లో అమేథీ నుంచి లోక్‌సభ సభ్యుడిగా రాజకీయ జీవనం ప్రారంభించారు, అదే సమయంలో ప్రియాంకా తన తల్లి సోనియా గాంధీ, సోదరుడి తరఫున ఎన్నికల ప్రచారాల్లో కీలక పాత్ర పోషించారు. 2019లో ప్రియాంకా అధికారికంగా రాజకీయాల్లోకి అడుగుపెట్టి, కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రటరీగా నియమితులై, ఉత్తర ప్రదేశ్‌లో పార్టీని బలోపేతం చేసేందుకు కృషి చేశారు. 2024లో రాహుల్ వయనాడ్ స్థానాన్ని వదులుకోవడంతో, ప్రియాంకా ఆ స్థానం నుంచి లోక్‌సభకు ఎన్నికై, కాంగ్రెస్ పార్టీకి మరో బలమైన స్వరంగా మారారు. ఈ సందర్భంలో రాహుల్, ప్రియాంకా కోసం ప్రచారం చేస్తూ, వయనాడ్‌ను కేరళలో అత్యుత్తమ పర్యాటక కేంద్రంగా మార్చాలని సవాల్ విసిరారు, ఇది వారి సోదర బంధాన్ని మరింత హైలైట్ చేసింది..ప్రాంతీయ పార్టీల్లో పదవులు కూడా వారసత్వంగానే వస్తుంటాయి. కొడుకు, కూతురునే అధినేతలు వారసులుగా ప్రకటించే సంప్రదాయం ఉంది. అలా ఇవ్వని పక్షంలో గొడవలు పార్టీని చీల్చినవారూ ఉన్నారు. కానీ, రాహుల్, ప్రియాంకా మధ్య అధికార ఆధిపత్యం కోసం ఎలాంటి పోటీ లేదు. రాహుల్ 2024 ఎన్నికల్లో రాయ్‌బరేలీ, వయనాడ్ రెండు స్థానాల్లో గెలిచినప్పుడు, వయనాడ్ స్థానాన్ని ప్రియాంకా కోసం వదిలిపెట్టారు, ఇది వారి నిస్వార్థ స్వభావాన్ని చాటుతుంది. ప్రియాంకా కూడా రాయ్‌బరేలీ, అమేథీలలో తన తల్లి, సోదరుడి కోసం నిరంతరం కృషి చేస్తూ, పార్టీ కార్యకర్తల మధ్య విభేదాలను సమన్వయం చేసేందుకు తన వంతు కృషి చేశారు. వీరి ఈ త్యాగ గుణం, ఒకరి విజయం కోసం మరొకరు వెనక్కి తగ్గడం ద్వారా, రాజకీయాల్లో అరుదైన సోదర బంధానికి ఉదాహరణగా నిలుస్తుంది.రాహుల్, ప్రి యాంకా బంధం కేవలం రాజకీయ సహకారానికే పరిమితం కాదు, ఇది వ్యక్తిగత స్థాయిలో కూడా లోతైన ప్రేమను ప్రతిబింబిస్తుంది. రాహుల్ తన సోదరి కోసం వయనాడ్ స్థానాన్ని వదులుకోవడం, ప్రియాంకా తన సోదరుడి ఎన్నికల ప్రచారాల్లో అండగా నిలవడం, ఈ చర్యలు వారి పరస్పర గౌరవాన్ని, ప్రేమను చాటుతాయి. వారి త్యాగాలు, కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం, సమాజ సేవ కోసం చేసిన కృషి, వారి బంధానికి గుర్తుగా నిలుస్తాయి. మొన్నటి వరకు షర్మిల, ప్రస్తుతం కల్వకుంట్ల కవిత రాజకీయ వారసత్వం కోసం అంతర్గత విషయాలను బయట పెడుతున్నారు. పార్టీలో చిచ్చుర పడుతున్నారు. అయితే వారసత్వ రాజకీయాలపై తరచూ విమర్శలు వచ్చినప్పటికీ, రాహుల్, ప్రియాంకా తమ నాయకత్వంతో ఆ విమర్శలను తిప్పికొడుతున్నారు. అధికార దాహం కంటే, పార్టీ లక్ష్యాలను సమాజ సేవను ప్రాధాన్యతగా భావించే వీరి వైఖరి రాజకీయ నాయకులకు ఆదర్శంగా నిలుస్తుంది. ప్రియాంకా ఉత్తర ప్రదేశ్‌లో మహిళా సాధికారత కోసం "లడ్కీ హూం, లడ్ సక్తీ హూం" ప్రచారం, రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్ర ద్వారా సామాజిక సామరస్యం కోసం చేసిన కృషి వీరి నీతి ఆధారిత రాజకీయాలకు నిదర్శనం.

## దేశంలో కోవిడ్ కలకలం



**ఢిల్లీ:** దేశంలో మళ్లీ కోవిడ్ కలకలం సృష్టిస్తోంది. క్రమంగా కేసుల సంఖ్య పెరుగుతోంది. 3,395కు యాక్టివ్ కేసులు చేరాయి. గత 24 గంటల్లో కోవిడ్‌తో నలుగురు మృతి చెందారు. యూపీ, ఢిల్లీ, కర్ణాటక కేరళలో ఒక్కొక్కరు మృతి చెందారు. కోవిడ్ నుంచి కోలుకుని 1435 మంది ఆసుపత్రుల నుంచి డిశ్చార్జ్ అయ్యారు. 8 రాష్ట్రాలలో కోవిడ్ కేసుల సంఖ్య పెరుగుతోంది. ఢిల్లీలో 375, గుజరాత్‌లో 265, కర్ణాటకలో 254, కేరళలో 1336, మహారాష్ట్రలో 467, తమిళనాడులో 185, వెస్ట్ బెంగాల్‌లో 205, ఉత్తరప్రదేశ్‌లో 117 కోవిడ్ కేసులు నమోదయ్యాయి. రద్దీ ప్రదేశాల్లో తిరిగేటప్పుడు మాస్కులు ధరించాలని వైద్య నిపుణులు సూచిస్తున్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచలో కరోనా కలకలం రేపింది. పాల్వంచ కేటీపీఎస్ కర్మాగారంలో విధులు నిర్వహించే వెంకట్ అనే వ్యక్తి కరోనా వచ్చినట్లు కేటీపీఎస్ హాస్పిటల్ వైద్యులు నిర్ధారించారు. కాగా, ఏపీలో కోవిడ్ కేసులు పెరుగుతున్నా కానీ.. ప్రజలను అప్రమత్తం చేయకుండా ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందనే విమర్శలు వస్తున్నాయి. ఏలూరు జిల్లాలో కరోనా పాజిటివ్ కేసులు నమోదయ్యాయి. కలెక్టరేట్‌లోని ముగ్గురు ఉద్యోగులకు వైరస్ సోకింది. జలుబు, దగ్గు, జ్వరంతో బాధపడుతున్న ముగ్గురికి కోవిడ్ పరీక్షలు నిర్వహించగా పాజిటివ్‌గా నిర్ధారణ అయినట్లు సమాచారం. అయితే.. ఈ విషయాన్ని గోప్యంగా ఉంచిన అధికారులు.. వైద్యుల సూచన మేరకు ఆ ముగ్గురు ఉద్యోగుల్ని ఐసోలేషన్‌కి పంపించారు. వాట్సాప్ గ్రూపుల ద్వారా ఈ విషయం తెలుసుకున్న స్థానికులు ఆందోళనకు గురయ్యారు. తమను అప్రమత్తం చేయకుండా అధికారులు ఇలా వ్యవహరించడం ఏంటని మండిపడుతున్నారు. ఏపీలో విశాఖపట్నం, కోనసీమ, పశ్చిమగోదావరి, గుంటూరు.. ఇలా కేసులు వెలుగు చూశాయి. కడపలో కరోనా కేసు వెలుగు చూస్తే.. దానిని అధికారులు దాచిపెట్టే ప్రయత్నం చేయడం తెలిసిందే.

## ఏం భయంలేవు.. మళ్లీ అధికారం మనదే..



చెన్నై: 'మదురైలో డీఎంకే సర్వసభ్య సమావేశాన్ని నిర్వహిద్దాం... 2026 అసెంబ్లీ ఎన్నికల్లో విజయం సాధించి తీరుదాం' అంటూ డీఎంకే కార్యకర్తలకు పార్టీ అధ్యక్షుడు స్టాలిన్ బహిరంగ లేఖ రాశారు. తన సారథ్యంలోని ద్రావిడ మోడల్ ప్రభుత్వ పనితీరుపై ఏదో ఒక విమర్శ చేయాలన్న ధోరణితోనే విపక్షాల వ్యవహారశైలి ఉంది. వచ్చే ఎన్నికల్లో బలమైన డీఎంకే కూటమిని ఎదుర్కోలేక అనేక పార్టీలను కలుపుకుని కూటమిగా ఏర్పడటం లేదా రహస్యంగా సమావేశమై మంతనాలు జరుపుతున్నాయి. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు సాగుతోంది. ఇందులోభాగంగా మదురైలో పార్టీ సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించాలని భావించి, స్థలాన్ని కూడా రాష్ట్ర మంత్రులు కేఎన్ నెహ్రూ, ఏవీ వేలు, తంగం తెన్నరసు పరిశీలించారని, జూన్ ఒకటో తేదీ ఉదయం 9 గంటలకు మదురైలో పార్టీ సర్వసభ్య సమావేశం జరుగుతుందని స్టాలిన్ తెలిపారు.. ఈ సమావేశం విజయవంతమయ్యేలా సర్వసభ్యులతో పాటు పార్టీ నేతల సహాయ సహకారాలందించాలి. 2026లో జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా ముందుకు సాగాలని పార్టీ శ్రేణులకు స్టాలిన్ పిలుపునిచ్చారు.

## లాలూకు చుక్కెదురు



**న్యూఢిల్లీ:** ఆర్జేడీ అధినేత, మాజీ సీఎం లాలూ ప్రసాద్ యాదవ్‌కు ఢిల్లీ హైకోర్టులో చుక్కెదురైంది. ల్యాండ్ ఫర్ జాబ్స్ స్కామ్ కేసులో ట్రయల్ కోర్టు విచారణ నిలుపుదల కోరుతూ ఆయన వేసిన పిటిషన్‌ను కోర్టు తిరస్కరించింది. ఇప్పటికే ఈ అంశం ప్రత్యేక న్యాయమూర్తి ముందు వాదనలకు సిద్ధంగా ఉందని, ఈ తరుణంలో స్టే కుదరదని స్పష్టం చేసింది. 2004 నుంచి 2009 వరకు కేంద్రంలో యూపీఏ హయాంలో లాలూ రైల్వే మంత్రిగా పని చేశారు. 2008-09 మధ్య రైల్వే ఉద్యోగాలకు నియామక ప్రక్రియ జరగ్గా.. అందులో కొన్ని అవకతవకలు చోటుచేసుకున్నట్లు ఆరోపణలు వచ్చాయి. కొందరు అభ్యర్థులకు ఉద్యోగాలు ఇచ్చేందుకు వారి నుంచి లాలూ కుటుంబం భూములు, ఇతర ఆస్తులను లంచంగా తీసుకున్నట్లు ఆరోపణలు రావడంతో సీబీఐ కేసు నమోదు చేసింది. ఈ అభియోగాలతో ఆయనతోపాటు మరో 15 మందిపై 2022 మే 18న సీబీఐ కేసు నమోదు చేసి విచారణ చేపట్టింది. అదే ఏడాది అక్టోబరులో తొలి ఛార్జ్‌షీట్‌ను దాఖలు చేయగా, 2023 జులై 3న మరో ఛార్జ్‌షీట్‌ను సమర్పించింది. ల్యాండ్ ఫర్ జాబ్స్ స్కామ్ కేసును ఢిల్లీ రౌస్ అవెన్యూ కోర్టు విచారణ జరుపుతోంది. ఈ కేసులో లాలూ, ఆయన కుటుంబ సభ్యులకు ట్రయల్ కోర్టు గతంలో బెయిల్ కూడా ఇచ్చింది. జూన్ 2వ తేదీన ఈ కేసులో తర్వాతి విచారణ జరగనుంది.

## మావోయిస్టు కేంద్ర కమిటీ కీలక ప్రకటన

**చత్తీస్‌ఘఢ్:** జూన్ 10వ తేదీన భారత్ బంద్‌కు పిలుపునిస్తున్నట్లు మావోయిస్టు కేంద్ర కమిటీ స్పష్టం చేసింది. 27 మంది మావోయిస్టుల ఎన్‌కౌంటర్‌కు నిరసనగా బంద్?కు పిలుపునిచ్చింది. అదే సమయంలో జులై 11 నుంచి ఆగస్టు 3వ తేదీ వరకూ అమరుల స్మారక సభలు నిర్వహించనున్నట్లు పేర్కొంది. ఈ మేరకు మావోయిస్టు కేంద్ర కమిటీ అభయ్ పేరుతో లేఖ విడుదల చేసింది. వచ్చే ఏడాది మార్చి నాటికి మావోయిస్టుల లేకుండా చేయడమే లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం అనేక ఆపరేషన్లు నిర్వహిస్తోంది. ఇందులో ఆపరేషన్ కగార్ ఒకటి. ఇది గతేడాది నుంచి ఊపందుకోగా, ఈ ఆపరేషన్ అనేక మంది మావోయిస్టుల కీలక నేతలు హతమయ్యారు. దేశ వ్యాప్తంగా మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో కేంద్రం తన చర్యలను ముమ్మరం చేసింది. ఈ క్రమంలోనే కేంద్ర ప్రభుత్వం తమతో చర్చలు జ.రపాలని కూడా మావోయిస్టు కేంద్ర కమిటీ ఇదివరకే విన్నవించింది. అయితే మావోయిస్టుల ఏరివేతే లక్ష్యంగా పని చేస్తున్న కేంద్ర ప్రభుత్వంపై నిరసన భారత్ బంద్ కు పిలుపునిచ్చింది మావోయిస్టు కేంద్ర కమిటీ.

# బిజినెస్

## 2024-25 జీడీపీ వృద్ధి 6.5 శాతం




గత ఆర్థిక సంవత్సరం (2024-25) నాలుగో త్రైమాసికం (క్యూ4)లో జీడీపీ వృద్ధి రేటు మార్కెట్ అంచనాలను మించి ఏడాది గరిష్ఠ స్థాయి 7.4 శాతానికి పెరిగింది. ప్రైవేట్ వినియోగం పుంజుకోవడంతో పాటు నిర్మాణం, తయారీ రంగాలు మంచి పనితీరును కనబర్చడం ఇందుకు దోహదపడింది. క్యూ4 వృద్ధి దన్నుతో 2024-25 ఆర్థిక సంవత్సరం మొత్తానికి జీడీపీ వృద్ధి 6.5 శాతంగా నమోదైంది. ఇది నాలుగేళ్ల కనిష్ఠ స్థాయి, 2023-24 వృద్ధి రేటు 9.2 శాతంతో పోలిస్తే బాగా తగ్గినప్పటికీ, ఈ ఫిబ్రవరిలో కేంద్ర ప్రభుత్వం అంచనా వేసిన స్థాయిలోనే ఉంది. అంతేకాదు, చైనాతో పోలిస్తే భారత్ మెరుగైన స్థితిలో ఉంది. ఈ జనవరి-మార్చిలో చైనా జీడీపీ వృద్ధి 5.4 శాతమే. వార్షిక, త్రైమాసిక వృద్ధిపరంగా ప్రపంచంలో వేగంగా వృద్ధి చెందుతున్న బడా ఆర్థిక వ్యవస్థగా భారత్ తన అగ్రస్థానాన్ని కొనసాగించింది. వరుసగా నాలుగేళ్లుగా భారత్ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థల్లోకెల్లా అధిక వృద్ధిని నమోదు చేస్తోంది. గత ఆర్థిక సంవత్సరం చివరి నాటికి భారత ఆర్థిక వ్యవస్థ పరిమాణం రూ.330.68 లక్షల కోట్లకు (3.9 లక్షల కోట్ల డాలర్లు) చేరుకుంది. తద్వారా ప్రపంచంలో ఐదో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఉంది. అమెరికా, చైనా, జర్మనీ, జపాన్ మొదటి నాలుగు స్థానాల్లో ఉన్నాయి. ఈ ఆర్థిక సంవత్సరం (2025-26)లో 6.3-6.8 శాతం వృద్ధి రేటుతో భారత్ జపాన్‌ను అధిగమించి నాలుగో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించే అవకాశాలున్నాయి. మరికొన్నేళ్లలో భారత ఎకానమీ సైజు 5 లక్షల కోట్ల డాలర్లకు చేరుకోవచ్చని అంచనా.

## నాలుగేళ్లలో రూ.8,000 కోట్ల పెట్టుబడులు




అపోలో హాస్పిటల్స్ ఎంటర్‌ప్రైజెస్.. వచ్చే మూడు నుంచి నాలుగేళ్ల కాలంలో రూ.8,000 కోట్ల పెట్టుబడులు పెట్టనున్నట్లు ప్రకటించింది. ఈ పెట్టుబడులతో దేశవ్యాప్తంగా కొత్తగా 4,300 పడకలను అందుబాటులోకి తీసుకురానున్నట్లు తెలిపింది. కొత్త హాస్పిటల్స్ ఏర్పాటు సహా ప్రస్తుత హాస్పిటల్స్ విస్తరణ ద్వారా ఈ అదనపు పడకలను చేర్చుకోనున్నట్లు అపోలో హాస్పిటల్స్ పేర్కొంది. ఇప్పటికే తొలి దశలో 2,000 పడకల ఏర్పాటుకు సంబంధించిన పనులు సాగుతున్నాయని పేర్కొంది. జూబ్లీహిల్స్, సికింద్రాబాద్ హాస్పిటల్స్ విస్తరణ ద్వారా 160 పడకలు చేర్చుకోవటంతో పాటు గచ్చిబౌలిలో కొత్తగా ఏర్పాటు చేస్తున్న హాస్పిటల్‌తో హైదరాబాద్‌లో మొత్తం పడకల సంఖ్య 1,400కు చేరుకోనుందని తెలిపింది. అలాగే బెంగళూరులో 200 పడకల సామర్థ్యం గల హాస్పిటల్ కొనుగోలుతో పాటు కొత్త హాస్పిటల్ ఏర్పాటుతో మొత్తం పడకల సంఖ్య 1,500కు చేరుకోనుందని పేర్కొంది. మరోవైపు పుణె, కోల్‌కతా, ఢిల్లీ ఎన్‌సీఆర్‌లో నెలకొల్పుతున్న హాస్పిటల్స్ కూడా ఈ ఏడాది అందుబాటులోకి రానున్నాయని తెలిపింది. క్యూ4 ఆదాయం రూ.5,592 కోట్లు: మార్చితో ముగిసిన చివరి త్రైమాసికం (క్యూ4)లో అపోలో హాస్పిటల్స్ రూ.5,592 కోట్ల కన్సాలిడేటెడ్ ఆదాయంపై రూ.390 కోట్ల నికర లాభాన్ని ప్రకటించింది. 2023-24 ఆర్థిక సంవత్సరం ఇదే కాలం (రూ.254 కోట్లు)తో పోల్చితే లాభం 54 శాతం వృద్ధి చెందగా ఆదాయం (రూ.4,944 కోట్లు) 13 శాతం పెరిగింది. పూర్తి ఆర్థిక సంవత్సరానికి గాను రూ.21,794 కోట్ల ఆదాయంపై రూ.1,446 కోట్ల నికర లాభాన్ని నమోదు చేసింది. కాగా 2024-25 ఆర్థిక సంవత్సరానికి గాను రూ.5 ముఖ విలువ కలిగిన ప్రతి షేరుకు రూ.10 తుది డివిడెండ్‌ను డైరెక్టర్ల బోర్డు సిఫారసు చేసింది.

# ఉషా సరికొత్త ఉత్పత్తులు



భారత దేశంలో ఉన్న వినియోగదారుల మాన్నికైనా వస్తువులను అందించే బ్రాండ్ ఉషా. ఈ అంతర్జాతీయ బ్రాండ్ తాజాగా మూడు వంటగది పరికరాలైన 1200ఔ వీ+ మిక్సర్ గ్రైండర్, ఉషా కోల్ట్ ప్రైమ్ మిక్సర్ గ్రైండర్, ఉషా ఓ టి జి 20 నా ఒవెన్ టోస్టర్ గ్రిల్లర్ తో విస్తరిస్తున్నట్లు ప్రకటించింది. అధిక పనితీరు, ఆధునిక జీవనం కోసం తయారు చేయబడినది. “భారత గృహాలు మారుతున్న జీవ విధానాన్ని, విభిన్న అలవాట్లను ఆస్వాదిస్తున్నందున సామర్థ్యం, డిజైన్, వాడుక ని కాలగలిపు అందించే ఉత్పత్తులను అందించడం మనం ముఖ్యమైన లక్ష్యం. ప్రతి ఒక్క పరికరం సాటిలేని వంట అనుభవాన్ని అందించడానికి తగ్గట్టు ఎక్కడా చూడని ఫీచర్స్ ని, ఆలోచనాత్మకమైన డిజైన్ ని అందిస్తున్నాయి.”లాంచ్ గురించి మాట్లాడుతూ ఉషా ఇంటర్నేషనల్ పరికరాల ప్రెసిడెంట్ మిస్టర్ రామ్ సుందర్శన్ అన్నారు. ఉషా 1200 ఔ ఎం జి (టర్బో ఎక్స్) మిక్సర్ గ్రైండర్. ఎక్కువ నాణ్యత కలిగిన 1200 ఔ, 100 కాపర్ మోటార్ తో పాటు రెండు బాల్ బేరింగ్ ల తో పాటు 24,000 ౹ావీని అందిస్తుంది. అది గట్టి పదార్థాలైన పసుపు వంటి వాటిని కూడా చాలా సులభంగా గ్రైండ్ చేయగలదు. ముఖ్యమైన ఫీచర్స్ లో సులభమైన వాడుక కోసం క్లిప్ పెట్టి లాక్ చేసే జార్ లను, మూడు ఇంతల వేగం కలిగిన సెట్టింగ్ లను ఇంచ్ ల తో గ్రైండింగ్ ని మెత్తగా చేస్తాయి. 90 నిమిషాల నిరంతర పని సమయాన్ని అందించగలవు. అది నాలుగు గ్రేడ్ ల స్టెయిన్ లెస్ స్టీల్ బ్లేడ్ లతో వస్తుంది. పోలీ కార్బొనేట్ మూతలను, స్వీయ పనితీరుని మెరుగుపరిచే బ్రాన్జ్ బుష్ లతో, స్టెయిన్ లెస్ స్టీల్ బ్లేడ్ లతో వస్తుంది. షాక్ నిరోధక ఏబిఎస్ శరీరంతో, యాంటీ స్కిడ్ పాదంతోపాటు వచ్చే పళ్ల జాలీతో టర్బో ఎక్స్ యొక్క ధర ?10,290 ఉంటుంది మరియు అది 2 సంవత్సరాల ఉత్పత్తి వారంటీ తోపాటు 5 ఏండ్ల మోటార్ వారెంటీతో వస్తుంది. చక్కని డిజైన్ తో పాటు మంచి పనితీరుతో రావడం వల్ల ఉషా కోల్ట్ ప్రైమ్ మిక్సర్ గ్రైండర్ మన రోజువారీ వాడుక కోసం డిజైన్ చేయబడినది. అది 500 ఔ, 100% కాపర్ మోటార్ తో పాటు 20,000 ౹ావీ వేగం తో వస్తుంది మరియు దానిలో మూడు స్టెయిన్ లెస్ స్టీల్ జార్స్ ఉంటాయి దాని తోపాటు 4 ఫిన్ టెక్నో బ్లేడ్ లను, లీక్ లేని ఫ్లెక్సీ మూతలను మరియు ఎర్గనమిక్ హ్యాండిల్ లను కలిగి ఉంటుంది. అవి తడి మరియు పొడి గ్రైన్డింగ్ లకు మరియు చట్నీ లకు బాగా పనికొస్తాయి. ఈ పరికరం మూడు వేగాల కలిగిన సెట్టింగ్ లను, డ్యూయల్ వేగం కలిగిన ఇంచింగ్ తో పాటు మెరుగైన నియంత్రణ ని అందిస్తుంది. దాని డిజైన్ లో షాక్ ప్రూఫ్ ఏబిఎస్ శరీరం, క్రోమ్ డీటైలింగ్, జారిపోకుండా ఉండే విధంగా అదనపు భద్రత కోసం రక్షణ ప్లగ్ ని అందిస్తుంది. కోల్ట్ ప్రైమ్ ధర ?4,690. అది 2- సంవత్సరాల ఉత్పత్తి వారెంటీ తో పాటు, 5 సంవత్సరాల మోటార్ వారెంటీని, రెండు ఏండ్లు ఉచిత ఇంటి సవేలను కలిగి ఉంటుంది.

# గోల్డ్ లోన్స్‌పై కేంద్రం కీలక నిర్ణయం.. కొత్త మార్గదర్శకాలు ప్రతిపాదనలో ఆర్‌బీఐ!

ఇంట్లో ఉన్న బంగారాన్ని తాకట్టు పెట్టి రుణం తీసుకోవడాన్ని గోల్డ్ లోన్ అంటారు. దీనికి సంబంధించి, రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఏకరీతి నియమాలను రూపొందించాలని నిర్ణయించింది. భారతదేశంలో బంగారాన్ని పెట్టుబడిగా భావిస్తారు. ఇది కష్ట సమయాల్లో ఉత్తమ మూలధనంగా ఉపయోగప డుతుంది. బహుశా ఈ నమ్మకం వల్లనే, పురాతన కాలం నుండి దేశంలో 'గోల్డ్ లోన్' లాంటి సౌకర్యం ఉంది. 'మదర్ ఇండియా' సినిమాలోని 'బిర్జు' ని మీరు గుర్తుంచుకునే ఉంటారు. అతను తన తల్లి తనఖా పెట్టిన గాజులను సుఖి లాలా నుండి విడిపించుకుంటాడు. ఎందుకంటే అతని తల్లి ఆ గాజులకు బదులుగా లాలా నుండి అప్పు తీసుకుంది. గతంలో, గ్రామాలు, పొరుగు ప్రాంతాలలో, ధనవంతులు లేదా వడ్డీ వ్యాపారులు తమ బంగారాన్ని తాకట్టుగా ఉంచి అవసరమైన వారికి నగదు ఇచ్చేవారు. అప్పుడు ఈ బంగారం తరచుగా జప్తు చేయడం జరిగేది. తరువాత, దీని నుండి ప్రజలను రక్షించడానికి, బ్యాంకులు, నాన్-బ్యాంకింగ్ ఫైనా న్స్ కంపెనీలు బంగారు రుణాల అందించడం ప్రారం భించాయి. ఇప్పుడు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్యాంకులు, ఈ బంగారు రుణ సౌకర్యాన్ని ఏకరీతి నిబంధనల పరిధిలోకి తీసుకురావాలని కోరుకుంటోంది. సామాన్యుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం ఆర్‌బిఐకి అనేక సూచనలు చేసింది. భారత రిజర్వ్ బ్యాంక్ రూపొందించిన బంగారు రుణాల కోసం ఏకరీతి నియమాల ముసాయిదాను ఆర్థిక మంత్రిత్వ శాఖ పరిధిలోని ఆర్థిక సేవల విభాగం సమీక్షించింది. దీని తరువాత, కొత్త నిబంధనలను అమలు చేసే ముందు అనేక విషయాలను దృష్టిలో ఉంచుకోవాలని =దీ×ని కోరింది. సామాన్యులకు బంగారు రుణం అవసరమని దృష్టిలో ఉంచుకుని, కొత్త నిబంధనలను అమలు చేస్తున్నప్పుడు, చిన్న మొత్తాలకు రుణాలు తీసుకునే వారిపై ప్రతికూల ప్రభావం చూపకూడదని ప్రభుత్వం పేర్కొంది. అంతే కాదు, వీలైతే, రూ. 2 లక్షల వరకు బంగారు రుణం తీసుకునే వ్యక్తులను ఆర్‌బిఐ ఈ కఠినమైన నిబంధనల పరిధికి దూరంగా ఉంచాలి. తద్వారా చిన్న రుణగ్రహీతలు త్వరగా, సకాలంలో బంగారు రుణాన్ని పొందవచ్చు. ఈ బంగారు రుణ నియమాలను సరిగ్గా అమలు చేయడానికి సమయం పడుతుంది. కాబట్టి, దాని సన్నాహాలు పూర్తి చేసిన తర్వాత, జనవరి 1, 2026 కి ముందు దీనిని అమలు చేయకూడదని కేంద్ర మార్గదర్శకాలు జారీ చేసింది. ఈ సూచనలను రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సమీక్షిస్తోంది. త్వరలో దానిపై నిర్ణయం తీసుకోవచ్చు. అదే సమయంలో, ప్రభుత్వం తన సూచనలపై, ఈ విషయానికి సంబంధించిన అన్ని వాటాదారులను ఆర్‌బిఐ సంప్రదిస్తుందని ఆశాభావం వ్యక్తం చేసింది. ఇది సామాన్య ప్రజల నుండి సూచనలను కూడా పొందుతుంది. కొత్త నిబంధనల ప్రకారం, వెండి ఆభరణాలు, నాణేలను తాకట్టు పెట్టడం ద్వారా కూడా రుణాలు తీసుకోవచ్చు. దీనికి కూడా ఆర్‌బిఐ ప్రమాణాలను నిర్దేశిస్తుంది. ఇది 925 స్వచ్ఛత వెండికి చెల్లుబాటు కావచ్చు. ఇది కాకుండా, బంగారు రుణం కోసం కస్టమర్‌తో సంతకం చేసే ఒప్పందంలో ప్రతి నియమం గురించి పూర్తి సమాచారం



# గుజరాత్ గుండె పగిలింది!

# స్పోర్ట్స్



**ఇంటర్నెట్ డెస్క్:** ఐపీఎల్ 2025లో భాగంగా శుక్రవారం గుజరాత్ టైటాన్స్ ముంబయి ఇండియన్స్ మధ్య ఎలిమినేటర్ మ్యాచ్ జరిగింది. ఈ పోరులో మొదట బ్యాటింగ్ చేసిన ముంబయి 20 ఓవర్లకు 5 వికెట్లు నష్టపోయి 228 పరుగులు సాధించింది. ఛేదనలో గుజరాత్ నిర్ణీత ఓవర్లలో 6 వికెట్లు కోల్పోయి 208 రన్స్ చేయగలిగింది. ఇలా కీలకమైన పోరులో 20 పరుగుల తేడాతో ఓటమి పాలై, ఇంటిముఖం పట్టింది. గుజరాత్ ఓటమిని జీర్ణించుకోలేకపోయిన అభిమానులు, ఆ జట్టు ఆటగాళ్ల కుటుంబసభ్యులు కన్నీటిపర్యంతమయ్యారు. మ్యాచ్ అనంతరం గుజరాత్ టైటాన్స్ కోచ్ అశిష్ నెహ్రా కుమారుడు స్టాండ్స్‌లో ఏడుస్తూ కనిపించాడు. అలాగే శుభ్‌మన్ గిల్ సోదరి కూడా కన్నీరు కార్చారు. ఈ మ్యాచ్‌లో మూడు క్యాచ్‌లను గుజరాత్ టైటాన్స్ ఆటగాళ్లు జారవిడిచారు. ఇవే వారిని విజయానికి దూరం చేశాయి. మూడు పరుగుల వద్ద రోహిత్ శర్మ ఇచ్చిన క్యాచ్‌ను గెరాల్డ్ కొయెట్జీ జారవిడిచాడు. తర్వాత 12 పరుగుల వద్ద హిట్‌మ్యాన్ ఇచ్చిన క్యాచ్‌ను కుశాల్ మెండిస్ కూడా ఒడిసి పట్టుకోలేకపోయాడు. ఈ తప్పిదాలు మ్యాచ్‌ను మలుపు తిప్పాయి. తనకు వచ్చిన లైఫ్‌లను సద్వినియోగం చేసుకున్న రోహిత్ 4 సిక్స్‌లు, 9 ఫోర్ల సాయంతో ఏకంగా 81 పరుగులు చేశాడు. సూర్యకుమార్ యాదవ్ ఇచ్చిన క్యాచ్‌ను కూడా మెండిస్ వదిలేశాడు. దీని తర్వాత మరో ఎనిమిది పరుగులు మాత్రమే జోడించి స్కై (33) పెవిలియన్ బాట పట్టాడు. చివర్లో హార్దిక్ పాండ్య విరుచుకుపడటంతో ముంబయి 228 పరుగులు చేయగలిగింది. 'ఇది నిజంగా అద్భుతమైన మ్యాచ్. నిజానికి మేం చక్కగానే ఆడాం. కానీ చివరి మూడు, నాలుగు ఓవర్లు మాకు మ్యాచ్‌ను దూరం చేశాయి. మూడు తేలికైన క్యాచ్‌లను వదిలేసి, మ్యాచ్ గెలవాలంటే అసాధ్యం. అలాంటి పరిస్థితుల్లో బ్యాటర్లను నియంత్రించడం బౌలర్లకు అంత తేలిక కాదు. మేం వారిని 210 పరుగులకు కట్టడి చేసి ఉంటే పరిస్థితి మరోలా ఉండేది. చివరి ఓవర్లోనూ మేం ఒకటి, రెండు సిక్స్‌లు తక్కువ ఇచ్చి ఉంటే బాగుండేది' అని మ్యాచ్ అనంతరం గుజరాత్ టైటాన్స్ సారథి శుభ్‌మన్‌గిల్ అన్నాడు

## బుమ్రా బౌలింగ్ కోటా పూర్తి కానంత వరకూ.. మ్యాచ్ ముగియనట్లే: ఏబీ డివిలియర్స్



**ఇంటర్నెట్ డెస్క్:** ఐపీఎల్ 2025లో భాగంగా ముంబయి ఇండియన్స్ గుజరాత్ టైటాన్స్ మధ్య శుక్రవారం ఎలిమినేటర్ మ్యాచ్ జరిగింది. ఈ పోరులో తొలుత బ్యాటింగ్ చేసిన ముంబయి, గుజరాత్ ముందు 228 పరుగుల లక్ష్యాన్ని ఉంచింది. ఛేజింగ్‌లో గుజరాత్ నిర్ణీత 20 ఓవర్లలో ఆరు వికెట్లు కోల్పోయి 208 పరుగులు మాత్రమే చేయగలిగింది. దీంతో ముంబయి ఇండియన్స్ 20 పరుగుల తేడాతో ఈ మ్యాచ్‌ను గెలిచింది. పంజాబ్ కింగ్స్‌తో క్వాలిఫయర్ 2 ఆడేందుకు అర్హత సాధించింది. పరాజయం పాలైన గుజరాత్ టైటాన్స్ ఐపీఎల్ టోర్నీ నుంచి నిష్క్రమించింది. ఈ మ్యాచ్‌లో జస్ప్రీత్ బుమ్రా కీలక సమయంలో వాషింగ్టన్ సుందర్‌ను తన అద్భుతమైన యార్కర్‌తో 48 పరుగుల వద్ద క్లీన్‌బౌల్డ్ చేశాడు. నాలుగో వికెట్‌కు సాయిసుదర్శన్‌తో కలిసి అతడు నెలకొల్పిన 84 పరుగుల భాగస్వామ్యానికి తెర దించాడు. ఇదే మ్యాచ్‌ను మలుపు తిప్పింది. ఈ విషయమై దక్షిణాఫ్రికా మాజీ క్రికెటర్ ఏబీ డివిలియర్స్ ఓ లైవ్ స్ట్రీమింగ్ ప్లాట్‌ఫాంతో మాట్లాడాడు. “బుమ్రాకు సరైన సమయంలో ముంబయి ఇండియన్స్ కెప్టెన్ హార్దిక్ బంతిని అందించాడు. సాయి సుదర్శన్ అతడి బౌలింగ్‌లో బాగా ఆడాడు. అందుకే బుమ్రాతో కాస్త ఆలస్యంగా బౌలింగ్ చేయించాడు. ఎప్పుడైతే జస్ప్రీత్ బుమ్రా తన కోటాలో మిగిలిన రెండు ఓవర్లు వేయడానికి వచ్చాడో.. అప్పుడే నా కుమారుడితో నేను.. 'అతడి బౌలింగ్ పూర్తయ్యేంత వరకు, ఈ మ్యాచ్ ముగియనట్లే' అన్నాను. తాను ఎందుకు అత్యుత్తమమో బుమ్రా ఈ మ్యాచ్‌లో మరోసారి నిరూపించుకున్నాడు' అని ఏబీ డివిలియర్స్ అన్నాడు. అలాగే ఈ సీజన్లో భీకర ఫామ్‌లో ఉన్న సాయిసుదర్శన్ వికెట్ కోల్పోవడంపై కూడా అతడు మాట్లాడాడు. 'రిచర్డ్ గ్లీసన్ బౌలింగ్‌లో 16వ ఓవర్లో సాయిసుదర్శన్ (80) పెవిలియన్ బాటపట్టాడు. ఇది కూడా మ్యాచ్‌కు మరో టర్నింగ్ పాయింట్. ఈ కీలకమైన మ్యాచ్‌లో గుజరాత్ టైటాన్స్‌కు ఏదీ తమకు అనుకూలంగా జరగలేదు. వాళ్లు మూడు క్యాచ్‌లు డ్రాప్ చేశారు. కుశాల్ మెండిస్ హిట్ వికెట్‌గా వెనుదిరిగాడు' అని డివిలియర్స్ ముగించాడు.

## గంభీర్ సెలక్ట్ చేయడు.. రిజెక్ట్ మాత్రమే చేస్తాడు: అతుల్ వాసన్



**ఇంటర్నెట్ డెస్క్:** టీమ్‌ఇండియా జూన్ 20 నుంచి ఇంగ్లండ్‌లో పర్యటించనుంది. ఇందులోభాగంగా అయిదు టెస్టుమ్యాచ్‌ల సిరీస్ ఆడనుంది. ఈనేపథ్యంలో ఇటీవలే ఇంగ్లండ్ పర్యటనకు వెళ్లనున్న భారత జట్టును బీసీసీఐ సెలక్టర్లు ప్రకటించారు. ఇందులో శ్రేయస్ అయ్యర్‌కు స్థానం దక్కలేదు. నిజానికి అతడు మంచి ఫామ్‌లో ఉన్నాడు. ప్రస్తుత ఐపీఎల్‌లోనూ చక్కగా రాణిస్తున్నాడు. అయినా జట్టులో చోటు దొరకలేదు. ఇదే విషయమై విలేకర్లు ప్రశ్నిస్తే బీసీసీఐ చీఫ్ సెలక్టర్ అజిత్ అగార్కర్ అసలు కారణం ఏంటో వివరించే ప్రయత్నం చేశాడు. కానీ టీమ్‌ఇండియా కోచ్ గౌతమ్ గంభీర్ మాత్రం 'నేను సెలక్టర్‌ను కాదు..' అని జవాబిచ్చాడు. టీమ్‌ఇండియా మాజీ పేసర్ అతుల్ వాసన్ ఒక ఓటీటీ షోలో ఈ అంశం మీద మాట్లాడుతూ 'గంభీర్ సెలక్ట్ చేయడు.. కేవలం రిజెక్ట్ మాత్రమే చేస్తాడు' అంటూ చురకలంటించాడు. భారత జట్టు ఎంపికలో కోచ్‌కు కూడా కీలక పాత్ర ఉంటుందని వివరించాడు. శ్రేయస్ అయ్యర్‌ను టీమ్‌లోకి ఎందుకు తీసుకోలేదో అతడు వివరంగా చెప్పి ఉండాల్సిందని ఈసందర్భంగా అతుల్ వాసన్ అన్నాడు. శ్రేయస్ అయ్యర్‌ను ఎంపిక చేయకపోవడంపై పలువురు క్రీడాభిమానులు, విశ్లేషకులు ఆశ్చర్యం వ్యక్తంచేస్తున్నారు. మంచి ఫామ్‌లో ఉన్న అతడికి జట్టులో చోటు కల్పించకపోవడం సరైన నిర్ణయం కాదంటున్నారు.

# చక్కని ఆరోగ్యం

## లేత కానుగ ఆకులను ముద్దగా నూరి నువ్వుల నూనెతో...

ప్రకృతి మనకు అందిచిన మొక్కల్లో ఎన్నో ఔషధ గుణాలున్నాయి. అలాంటివాటిలో కానుగచెట్టు ఒకటి. కానుగ గింజలను, దిరిశన గింజలను చూర్ణంచేసి తేనె, నెయ్యిలను కలిపి తీసుకుంటే ఉన్మాదాలకు మంచి మందుగా పనిచేస్తుంది. శరీరాంతర్గత రక్తస్రావాన్ని ఆపే శక్తి కానుగకు వుంది. కానుగ గింజలను మెత్తగా నూరి తేనెతోనూ, నెయ్యితోనూ, పంచదారతోనూ కలిపి తీసుకుంటే అలాంటి రక్తస్రావం ఆగిపోతుంది.

బాహ్యాభ్యంతర రక్తస్రావం తగ్గేందుకు కానుగ గింజలను మెత్తగా నూరి వేడిచేసిన ఉప్పును కలిపి పెరుగుమీద తేటతో మూడురోజులపాటు తీసుకుంటే ఆ రక్తస్రావం నిలిచిపోతుంది. లేత కానుగ ఆకులను తెచ్చి ముద్దగా నూరి నువ్వుల నూనె, ఆవు నెయ్యిల మిశ్రమంలో వేయించి, వేయించిన గోధుమ పిండిని కలిపి తీసుకుంటే అరుగుదల పెరిగి, సుఖ విరేచనమై అర్శమొలలు తగ్గుతాయి. కానుగ చెట్టు పుల్లతో పళ్లు తోముకుంటుంటే నాలుక మీద ఉండే రుచిగ్రాహక గ్రంథులు ఉద్దీపన చెంది రుచి పెరుగుతుంది. కానుగ ఆకులు, కాండం బెరడు, కానుగ వేర్లు, వేప చెట్టు బెరడును, జాజికాయలను, తానికాయలను కచ్చాపచ్చాగా



దంచి నీళ్లలో వేసి కషాయం తయారుచేసి జలనేతి పాత్రతో గాని లేదా బల్బ్‌సిరంజితోగాని సైనస్‌లని శుభ్రపరిస్తే ఫలితం వుంటుంది. ఇలా కానుక చెట్టుతో ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలున్నాయి.

## చేపల్లో వుండే పోషకాలు ఏమిటో తెలుసా?

నాన్ వెజ్ ఆహారంలో చేపలు కూడా ఒకటి. వీటిలో ఉత్తమ పోషకాలున్నాయి. గుండెజబ్బుతో బాధపడుతున్నవారు చేపల్ని తింటే మేలు జరుగుతుంది. చేపల్లో ఉండే ఒమెగా-3 ఫ్యాటీ ఆసిడ్లు పిల్లల పెరుగుదలకు అవసరం, అంతేకాదు ఇవి గుండెజబ్బుల్ని కలిగించవు. చేప కొవ్వు ద్వారా ఎ, డి, ఇ, కె విటమిన్లు మన శరీరానికి అందుతాయి. ఆకుకూరల ద్వారా లభించే విటమిన్ ఎ కన్నా చేపల్లో ఉన్న విటమిన్ ఎ తేలిగ్గా శరీరానికి అందుతుంది. చేపల కాలేయంలో ఉండే విటమిన్ డి ఎముకల పెరుగుదలకు కీలకం. ఆహారంలో ఉన్న కాల్షియంను స్వీకరించడానికి, వినియోగానికి విటమిన్ డి అవసరం. సముద్రపు చేపల్లో అయోడిన్ అధికంగా ఉంటుంది. చేపల్లో ఇనుము, కాల్షియం, జింకు, భాస్వరం, ఫ్లోరిన్లు బాగా ఉపయోగపడే రూపంలో ఉంటాయి. గట్టి ఎముకలకు, పళ్లకు ఫ్లోరిన్ అవసరం.



రక్తవృద్ధికి హీమోగ్లోబిన్ అవసరం. ఇందుకు ఇనుము బాగా తోడ్పడుతుంది. ఇది చేపల్లో విరివిగా లభిస్తుంది.

## జామ ఆకులతో మొటిమలకు చెక్ పెట్టండిలా..!!

ఇటీవల కాలంలో చాలా మంది ఎదుర్కొంటున్న ప్రధాన చర్మ సమస్యల్లో మొటిమలు కూడా ఒకటి. ముఖ్యంగా యవ్వనంలోకి వచ్చాక చాలామందిని మొటిమల సమస్య వేధిస్తుంటుంది. చర్మంలో ఉన్న నూనె గ్రంథుల నుండి అధిక చమురు స్రావం ఖచ్చితంగా మొటిమలకు ప్రధాన కారణం. పర్యావరణ కాలుష్యం, సూర్యుడికి బహిర్గతం, సౌందర్య సాధనాల వినియోగం, అధిక ఒత్తిడి, జంక్ ఆహారాలు మరియు నీటిని తక్కువగా తీసుకోవడం వల్ల కూడా మొటిమలు రావడానికి కారణాలుగా చెప్పుకోవచ్చు.



అయితే ఈ మొటిమలకు జామ ఆకులతో చెక్ పెట్టవచ్చు. అవును: జామపండ్లతో ఎన్ని రకాల ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయో... జామ ఆకులతోనూ చాలా ఉన్నాయి. ముఖ్యంగా జామ ఆకులను ఆయుర్వేద మందుల తయారీలో విరివిగా వాడుతున్నారు. ప్రధానంగా తలనొప్పి, జలుబు, గొంతు నొప్పి, పంటినొప్పితో తరచు బాధపడుతున్న వారికి ఉపయోగించే ఆయుర్వేద మందుల్లో జామ ఆకుల పాత్ర కీలకం. జామ ఆకులతో చేసిన కషాయాన్ని తాగితే శరీరానికి అవసరమైన పోషకాలు అందడంతోపాటు చాలాసేపటి వరకు ఆకలి వేయదు. మరియు బరువు కూడా తగ్గుతారు. అయితే కొన్ని జామ ఆకుల్ని తీసుకుని బాగా నలిపి వాటిని మొటిమలు, మచ్చలు ఉన్న ప్రదేశాల్లో లేక మొత్తం ముఖానికి పూసుకోవాలి.

అరగంట తర్వాత చల్లటి నీటితో ముఖాన్ని శుభ్రం చేసుకోవాలి. వారానికి రెండు సార్లు చేయడం వల్ల జామ ఆకుల్లో ఉండే యాంటీ-బాక్టీరియా తత్వం మొటిమలను కలుగజేసే కణాలను తొలగిస్తుంది. ఇవి చర్మం పై ఉండే నల్లని మచ్చలు, మరకలను తొలగిస్తాయి. అలాగే కొన్ని జామ ఆకులను తీసుకుని వాటిని నీటిలో వేసి బాగా మరిగించాలి. తరువాత వీటికి? పసుపుని కలిపి మెత్తని పేస్ట్‌లా చేసుకోవాలి. దీనిని ముఖానికి పట్టించి మునివేళ్ళతో మృదువుగా మర్దన చేయాలి. తర్వాత చల్లని నీటితో కడిగేయాలి. ఇలా వారానికి రెండు సార్లు చేయడం వల్ల బ్లాక్ హెడ్స్ తగ్గడంతో పాటు ముఖం కాంతివంగా మెరుస్తుంది.

## అరటి పండుతో ఇలా చేస్తే.. ఎలాంటి జుట్టు సమస్యలైనా పోవాల్సిందే..!!



అరటి పండు ఆరోగ్యానికి ఎంత మంచిదో ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. అరటిలో ఫైబర్, పొటాషియం, కార్బొహైడ్రేట్స్ పోషకాలతోపాటూ, విటమిన్ సీ, ఇతర ఖనిజాలుంటాయి.

లతిన్నవెంటనే ఎనర్జీ రావాలంటే, అందుకు అరటిపండ్లే బెస్ట్ ఆప్షన్. రక్తపోటును తగ్గించడం, గుండె ఆరోగ్యాన్ని కాపాడటం, రోగనిరోధకత పెంచడం లో అరటిపండు ఎంతో చక్కగా సహాయపడుతుంది. అయితే అరటి పండు కేవలం ఆరోగ్యానికి మాత్రమే కాదు.. జుట్టు సంరక్షణలోనూ గ్రేట్‌గా ఉపయోగపడుతుంది. మరి అరటి పండును జుట్టుకు ఎలా ఉపయోగించాలి అన్నది ఇప్పుడు తెలుసుకుందాం. అరటి పండ్లను ముక్కలుగా చేసుకుని బాగా పేస్టులా కలపండి. అందులో రెండు టీ స్పూన్ల కొబ్బరి నూనె, ఒక టేబుల్ స్పూన్ కొబ్బరి పాలు వేసి బాగా కలపండి. తర్వాత జుట్టు కుదుళ్లలోకి ఈ మిశ్రమం వెళ్లేలా తలకు పట్టించాలి. అర గంట తర్వాత చల్లని నీటితో శుభ్రం చేసుకోండి. ఆ తర్వాత షాంపుతో తలను స్నానం చేయండి. ఇలా చేయడం వల్ల తలకు ఇన్ఫెక్షన్లు సోకకుండా కాపాడుతుంది. మరియు పొడిబారిన, దెబ్బతిన్న జుట్టును రిపేర్ చేస్తుంది. చుండ్రు కూడా తగ్గుతుంది.

అలాగే అరటి పండును ముక్కలుగా చేసి పేస్టులా చేసుకోండి. ఆ తర్వాత అందులో పాలు వేసి మరింత మెత్తగా కలపండి. ఇప్పుడు ఈ మిశ్రమాన్ని జుట్టు కుదుళ్ల వరకు వెళ్లేలా పట్టించాలి. అర గంట తర్వాత చల్లని నీటితో జుట్టును శుభ్రం చేసుకోండి. అనంతరం షాంపుతో తల స్నానం చేయండి. జుట్టును ఎదుగుదలకు, బలోపేతం చేయడానికి, మాయిశ్చరైజ్ చేసేందుకు ఈ ప్యాక్ ఉపయోపడుతుంది. మరియు ఈ ప్యాక్ పొడిబారిన, చింపురుగా ఉండే జుట్టును సరిచేయగలదు. సో.. ఖచ్చితంగా ఈ రెండు హెయిన్ ఫ్యాక్స్ ట్రై చేసి ఎంజాయ్ చేయండి.

## మినప్పప్పు తింటే బరువు తగ్గుతారా.. ఖచ్చితంగా తెలుసుకోండి..!!

అధిక బరువు.. ఇటీవల కాలంలో ప్రతి ఒక్కరూ ఎదుర్కొంటున్న సమస్య. ఈ అధిక బరువును తగ్గించుకోవడానికి రకరకాల ప్రయత్నాలు చేస్తారు చాలా మంది. నోరు కట్టేసుకోవడంతోపాటు గంటల తరబడి వ్యాయామం చేసినా ఒక్క కిలో బరువు కూడా తగ్గదు. వాస్తవానికి తినకుండా ఉంటే బరువు తగ్గిపోతామని అనుకుంటారు. నిజానికి అలా చెయ్యకూడదు. ఎందుకంటే మన బరువుకి తగ్గట్టు తగినంత ఫుడ్ బాడీకి ఇవ్వకపోతే చాలా అవయవాలు సరిగా పనిచెయ్యవు. దీంతో మరిన్ని సమస్యలు ఎదుర్కోవాల్సి వస్తుంది. అధిక బరువు ఒత్తిడి, నిద్రలేమి, శారీరక రుగ్మతలు, ఆహారపుటలవాట్లు కారణాలుగా చెప్పుకోవచ్చు. ఇక ఈ అధిక బరువు వల్ల చూడడానికి లావు గా కనపడడమే కాకుండా అధిక బరువు వల్ల టైప్ 2 డయాబెటీస్, గుండె జబ్బులు, హైబీపీ వంటి దీర్ఘ కాలిక రోగాలు వచ్చే ముప్పు ఎక్కువ ఉంది. అందుకే సరైన పద్ధతిలో బరువు తగ్గించుకోవాలి. అయితే బరువు తగ్గించడంలో మినప్పప్పు బాగా సహాయపడుతుంది. నిత్యావసరాల్లో ఒకటైన మినప్పప్పు గురించి ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. ఎందుకంటే.. ఇడ్లీ నించీ దోసె వరకూ మనం వాడే పప్పు మినప్పప్పు. మినప్పప్పు లో ఉన్న ఫైబర్ వలన కడుపు నిండినట్లుగా అనిపిస్తుంది. మినప్పప్పు గ్లైసెమిక్ ఇండెక్స్ చాలా తక్కువ. మినప్పప్పుతో చేసిన ఆహారం



తిన్నాక బింజ్ ఈటింగ్ వైపు మనసు పోకుండా ఉంటుంది. ఇందులో ఉండే ఐరన్ వల్ల ఆక్సిజెన్ శరీరానికంతటికీ అందుతుంది. దాంతో చురుకుదనం పెరుగుతుంది. అది సహజంగానే బరువు తగ్గడానికి దారి తీస్తుంది. కాబట్టి, బరువు తగ్గాలనుకునే వారు ఖచ్చితంగా డైట్‌లో మినప్పప్పు చేర్చుకుంటే మంచిది. అలాగే ఇందులో ఉండే ఫోలిక్ ఆసిడ్ వలన ప్రెగ్నెంట్స్ కూడా ఈ పప్పును ఎలాంటి భయం లేకుండా తినవచ్చు. మినప్పప్పుతో.. మినప వడలు, మినపట్టు, ఇడ్లీలు, దోసెలు, సున్నుండలు ఇలా రకరకాల వంటలు చేస్తారు. అయితే ఈ పప్పు ని రోజువారీ ఆహారంలో ఎలా తిన్నా మంచిదే.

## టీ తాగిన తర్వాత నీళ్లు తాగడం మంచిదేనా ..?

టీ లేదా కాఫీ మనిషి యొక్క జీవితంలో ఒక బాగమైనవి పొద్దున్న లేసింది మొదలు రాత్రి పడుకునేవరకు ఎదో ఒక సందర్భంలో టీ గాని , కాఫీ గాని తాగకుండా చాలా మంది ఉండలేరు ..తలనొప్పిగా ఉన్నా, మగతగా ఉన్నా చాలామంది టీ తాగి కాస్త రిలాక్స్ అవుతారు. కొందరికి టీ, కాఫీ తాగిన వెంటనే నీళ్లు తాగే అలవాటు ఉంటుంది. అయితే, ఈ అలవాటు వల్ల పెద్దగా నష్టం ఉండదని నిపుణులు చెబుతున్నారు. వేడి వేడి టీ తాగిన తర్వాత నీళ్లు తాగితే పండ్లను కదిలిస్తాయని, ఫలితంగా త్వరగా దంతాలు ఊడిపోతాయని అంటారు. దీనిపై మీకు ఎలాంటి చింత అవసరం లేదు అని అంటున్నారు నిపుణులు ..అయితే టీ తాగిన తర్వాత నీళ్లు తాగితే నష్టమా లాభమా తెల్సుకుందాం .అలాగే టీ లేదా కాఫీ ముందు నీళ్లు తాగడం వాళ్ళ కలిగే ఉపయోగాలు కూడా తెల్సుకుందాం టీ కాఫీల్లో కెఫిన్ స్థాయిలు ఎక్కువగా ఉంటాయి. ఇవి క్యాన్సర్, ఉబకాయాన్ని నివారిస్తాయి. కానీ, వీటిలో కెఫిన్‌తోపాటు ఫ్లోరైడ్ కూడా ఎక్కువగా ఉంటుంది. అలాగే పళ్లను గార పట్టించే టానిన్ పదార్థాలు ఉంటాయి. కాబట్టి, టీ తర్వాత నోటిని నీళ్లతో పుకిలించడం మంచిది. ఆహారం లేదా టీ, కాఫీ, పాలు, నీళ్లను వేడి వేడిగా తీసుకోకూడదు. అలా చేస్తే నోటి నుంచి అన్నవాహిక వరకు ఉండే ఏరో డైజస్టివ్ సిస్టమ్‌పై ఉండే పొర దెబ్బతింటుంది. అవి తాగే ముందు కొన్ని నీళ్లు తాగితే



ఆ ప్రమాదం తప్పుతుంది.

టీ, కాఫీ, పాలు తాగే ముందు నీళ్లు తాగడం మంచిది. దీని వల్ల నాలుక మీద ఉండే టేస్ట్ బడ్స్ దెబ్బతినకుండా ఉంటాయి. ముందుగా నీళ్లు తాగడం వల్ల అవి కాస్త ఉష్ణోగ్రతను భరించగలుగుతాయి. టీ, కాఫీలు ఎసిడిటీ కలిగిస్తాయి. వాటి వల్ల దంతాలు పాడయ్యే ప్రమాదం ఉంది. ఎసిడిటీ వల్ల కడుపు, గొంతులో కూడా సమస్యలు ఏర్పడతాయి. నీళ్లు తాగిన తర్వాత టీ, కాఫీలు తీసుకుంటే ఏ సమస్య ఉండదు. టీలో కెఫిన్, థియామిన్ లాంటి రసాయనాలు ఉంటాయి. అందుకే వాటిని అతిగా తాగడం మంచిది కాదు. టీ తాగేముందు ముందు లేదా తర్వాత నీళ్లు తాగితే విషతుల్యాలను మూత్రం రూపంలో బయటకు పంపండం వీలవుతుంది. అయితే, టీ తాగిన 5 నిమిషాల తర్వాత నీళ్లు తాగడం మంచిది.

## ఈ రొయ్యలు రెండేళ్లయినా చెడిపోవు..

కరోనా కాలంలో ఇమ్యూనిటీ పెంచుకోవడానికి ఒక మార్గం రొయ్య. అయితే వాటిని తినాలంటే మార్కెట్‌కు వెళ్లి గంటల తరబడి నిల్చుంటే కానీ కొనలేం. ఫ్రీజ్‌డ్రైయింగ్ చేసిన రొయ్యల ప్యాకెట్ తెచ్చుకుంటే.. రెండేళ్లయినా చెడిపోదు. ఎప్పుడు కావాలంటే అప్పుడు తాజారొయ్యిల్ని తిన్న అనుభూతి కలుగుతుంది. సముద్ర ఉత్పత్తుల ఎగుమతుల్లో దేశంలోనే ఆంధ్రప్రదేశ్‌ది అగ్రస్థానం. ఏటా రూ.16 వేట కోట్ల ఉత్పత్తులను ఎగుమతి చేస్తున్నారు. రొయ్యల్లో బ్రౌన్ వైట్, టైగర్ రకాలు ఆంధ్రా కోస్తా తీరంలో ఎక్కువగా పడతాయి. ఇప్పుడు బ్రౌన్ రకపు రొయ్యలు బాగా దొరుకుతున్నాయి. కాకినాడలో సముద్ర తీరం సందడిగా ఉంది. వారం కిందట బోట్లలో డీజిల్, ఐస్, ఆహార పదార్థాలు తీసుకుని వేటకు వెళ్లిన జాలర్లు తీరానికి చేరుకున్నారు. ఈసారి చేపల కంటే రొయ్యలు బాగా వలలో పడటంతో వారంతా సంతోషంగా ఉన్నారు.. కానీ ఎగిసిపడే కెరటాల మధ్య సముద్రంలో రొయ్యల వేట ఆటుపోట్ల మధ్య సాగుతుంటుంది. వేటకు లక్షల రూపాయల్లో వ్యయం అవుతుంటే... సరుకు అమ్మితే వేలల్లో వస్తుండటం జాలర్లను నిరాశ పరుస్తుంటుంది. దీనికి తోడు వేసవిలో రెండు నెలల పాటు వేటకు విరామం. జూన్ నుంచి అక్టోబరు వరకే మత్స్యకారులకు రొయ్యల వేటకు అవకాశం ఉంటుంది. మరబోట్లలో సముద్రంలో వేటకు వెళితే.. పదిహేను రోజుల వరకు తిరిగి రారు. వాతావరణ పరిస్థితులను తట్టుకుంటూ ప్రాణాలను అరచేత పట్టుకుని వేటను సాగిస్తారు. 'సముద్రంలో లోతు తక్కువగా వున్న చోటనే రొయ్యలు దొరుకుతాయి. మరబోట్లలో వుండే 'ఎకో సౌండర్' పరికరం ద్వారా సముద్రం లోతును చూసుకుని రొయ్యలను వేటాడతాం..' అన్నాడు, బోటుదిగి రొయ్యల బుట్టను మోసుకుంటూ వస్తున్న ఒక జాలరి. అయితే కరోనా లాక్‌డౌన్ వల్ల ఎగుమతులు ఆగిపోవడంతో రొయ్యల ధర పడిపోయింది. ఎంతకో కొంతకు అమ్ముకుని ఇంటికి వెళదామనుకున్న సమయంలో వారి ముందుకు వచ్చారు సన్ రైప్ ఆగ్రోప్రోడక్ట్స్ ప్రతినిధులు. 'మీకు తగిన ధర చెల్లిస్తాం. ఇక నుంచి మాకే రొయ్యల్ని ఇవ్వండి' అన్నారు. మొత్తం రొయ్యల్ని మత్స్యకారుల నుంచి కొన్నారు. కొంత ఊరట లభించింది. అలా సేకరించిన తాజా రొయ్యలు మూడేళ్ల వరకు చెక్కుచెదరని తాజాదనంతో నిలువ ఉండేలా శూన్యశీతలీకరణ (ఫ్రీజ్ డ్రైయింగ్) ద్వారా 'రెడీ టు కుక్', 'రెడీ టు ఈట్' లాంటి ఆధునాతన ఉత్పత్తులుగా ప్యాక్ చేసి మార్కెట్ చేస్తున్నది ఈ సంస్థ. "ఇప్పుడున్న పరిస్థితుల్లో ప్రజలు సామాజిక దూరం పాటించాల్సిందే. మార్కెట్‌కు వెళ్లి జనసమూహాల మధ్య రొయ్యలు కొని వాటిని శుభ్రం చేయించుకుని, ఇంటికి తెచ్చుకోవడం సమయంతో కూడుకున్న పని. అసలే కరోనా భయం. అంతసేపు చేపల మార్కెట్‌లో నిల్చోలేని పరిస్థితి. ఇలాంటి ఉత్పాతాలు వచ్చినప్పుడు.. అన్ని సీజన్లలో రొయ్యలు వండుకునేలా ఉత్పత్తులను తయారుచేస్తున్నాం. చెరువుల్లో కృత్రిమంగా పెంచినవి కాకుండా.. సముద్రంలో సహజంగా పెరిగిన రొయ్యలు మాత్రమే సేకరించి, ఆధునిక టెక్నాలజీతో వాటిలోని తేమను అతిశీతలీకరణ పద్ధతి ద్వారా పూర్తిగా తొలగిస్తాం. దీనివల్ల రొయ్యలలోని పోషక విలువలు, రంగు, రుచి, వాసనలుగానీ, అందులోని విటమిన్లు, లవణాలు, మాంసపుకృత్తులు ఏ మాత్రం తరిగిపోకుండా ఉంటాయి. కిలో రొయ్యల్ని ప్రాసెస్ చేస్తే వందగ్రాములు అవుతాయి. వాటిని వివిధ సైజుల్లో ప్యాక్ చేసి మార్కెట్ చేస్తున్నాం.." అన్నారు సంస్థ ప్రతినిధి సుబ్బారావు. ఇవి ఫ్రిజ్‌లో పెట్టక పోయినా నిలువ ఉంటాయి. అదీ వీటి ప్రత్యేకత. వండుకునే ముందు, పదినిమిషాలు నీటిలో వేస్తే తాజా రొయ్యల్లా మారతాయి. రుచికరమైన వంటల్ని చేసుకోవచ్చు. సన్‌రైప్ ఆగ్రోప్రొడక్ట్స్ సంస్థ ద్వారా, కొంతమంది మత్స్యకారులకు ప్రాసెసింగ్, మార్కెటింగ్‌లలో ఉపాధి లభిస్తోంది. వీరికి ఫుడ్ ప్రాసెసింగ్‌లో తగిన శిక్షణ కూడా ఇస్తున్నారు.

## ఒక్క వ్యాపారి వల్ల వందల మందికి కరోనా టెన్షన్...

అసోంలో అతనో కూరగాయల వ్యాపారి. ఈమధ్య దగ్గు రావడం మొదలైంది. ఇంట్లో వాళ్లు అనుమానాస్పదంగా చూశారు. చట్నీతో అన్నం తిన్నాను కదా... కాస్త వేడి చేసినట్లుంది అన్నాడు. సరేలే జాగ్రత్త అన్నారు. నాకేం కాదు... అంటూ... కూరగాయలు అమ్మేందుకు బయల్దేరాడు. అలా అమ్ముతుంటే... ఓ చోట... పోలీసులు చూశారు. "ఏవయ్యా పెద్దాయన... దగ్గుతున్నావు... ఏమైంది... ఆరోగ్యం బాలేదా" అన్నారు. రెండ్రోజులుగా వేడి చేసి దగ్గు వస్తోంది అన్నాడు. "వేడా... మరి కరోనా టెస్టు చేయించుకున్నావా" అని అడిగితే... "లేదు సారూ... నాది మంచి శరీరం... నాకు రోగాలేవీ రావు. చూడండి... ఈ వయసులో కూడా దిట్టంగా ఉన్నా" అంటూ మళ్లీ దగ్గాడు.

కావచ్చు... ఆరోగ్యం బాగుంటే మంచిదే. కానీ... కంటిన్యూగా దగ్గు వస్తోంది కదా... పద... టెస్టు చేయిస్తా... అంటూ ఓ సెంటర్‌కి తీసుకెళ్లి... శాంపిల్ టెస్టు చేయించాడు. "ఓ మూడ్రోజులు కూరగాయలు అమ్మకు. టెస్టు రిజల్ట్ వచ్చే వరకూ ఇంట్లోనే ఉండు. రెస్టు తీసుకో" అని పోలీస్ మరీ మరీ చెప్పాడు. "సరే సారూ... అలాగే... మీరు నా మంచి కోసమేగా చెబుతున్నారు" అంటూ బండి వెనక్కి తిప్పాడు... ఇంటికి వెళ్తూ... దారిలో కూరగాయలు అమ్ముకుంటూ వెళ్లాడు. మర్నాడు మళ్లీ కథ మామూలే. నాకేం కాదు అంటూ... "ఇంట్లోనే ఉంటే... కూరగాయలు పాడైపోతాయి. అదిగో... ఆ టమాటాలు చూడు... అప్పుడే మచ్చలొచ్చేస్తున్నాయ్" అంటూ బయల్దేరాడు. ఈసారి రోజూ వెళ్లేవైపు వెళ్లలేదు. అక్కడ పోలీస్ ఉన్నాడని... రూట్ మార్చి వేరేవైపు వెళ్లాడు. ఇలా రెండ్రోజులు చేశాడు.

మూడో రోజు రిపోర్ట్ వచ్చింది. కూరగాయల వ్యాపారికి కరోనా పాజిటివ్ అని తేలింది. ఆ రిపోర్ట్ చూసిన పోలీసు షాక్ అయ్యారు. ఆఘమేఘాలపై ఆ కూరగాయల వ్యాపారి ఇంటికి వెళ్లి... ఇంట్లో రెస్టు తీసుకుంటున్నాడా అని అడిగితే... కూరగాయలు అమ్మేందుకు బయటకు వెళ్లాడని చెప్పారు. అంతే... పోలీసు మళ్లీ షాక్ అయ్యారు. ఆయనకు ఫోన్ చేసి... అర్జెంటుగా ఇంటికి రమ్మని చెప్పారు. ఇంటికి వచ్చాక అసలు విషయం చెప్పారు. ఆయన్ని ఆస్పత్రిలో చేర్చారు.

ఇప్పుడు కొత్త సమస్య ఏంటంటే... ఆ మూడ్రోజుల్లో ఆయన... కొన్ని వందల మందికి కూరగాయలు అమ్మాడు. అసోంలో ఆదివారం రాత్రి నుంచి 14 రోజులు తిరిగి లాక్‌డౌన్ విధించడంతో... ఎక్కువ మంది కూరగాయలు కొనుక్కున్నారు. ఇప్పుడు వాళ్లలో ఎంత మందికి కరోనా వ్యాపించిందో అనే టెన్షన్ పోలీసులకు పట్టుకుంది. ఎక్కడెక్కడ అమ్మాడో మొత్తం వివరాలు తెలుసుకొని... టెస్టింగ్ ఆపరేషన్ మొదలుపెట్టారు. ఇందులో ఎవర్ని తప్పుపట్టాలి... పేదరికం ఆ పెద్దాయనను ఇంట్లో ఉండనివ్వలేదు. ఇటు చూస్తే కరోనా ఎవరికి సోకిందో అనే సమస్య. ఈ వైరస్ వల్ల ఇలాంటి ఎన్నో అనర్థాలు జరుగుతున్నాయి.

# భరత్ పూర్వ విద్యార్థికి ఇండియన్ ఫారెస్ట్ సర్వీస్ లో 55ర్యాంక్



మధిర జూన్ 1 (వృదయం ప్రతినిధి) ఎన్టీఆర్ జిల్లా రామిరెడ్డిపల్లికి చెందిన ఆలపాటి శ్రీనివాస రావు గారి కుమారుడు ఆలపాటిగోపీనాథ్ ఓసి క్యాటగిరిలో 55 వ ర్యాంకు సాధించి ఇండియన్ ఫారెస్ట్ సర్వీసెస్ కు ఎన్నికయ్యాడు. త్వరలో ముస్సోరి మరియు డెహ్రాడూన్ లో ట్రైనింగ్గా రంభమవుతుందని తెలిపారు. మధిర భరత్ విద్యానికేతన్ లో ఒకటి నుంచి 10వ తరగతి వరకు విద్యాభ్యాసం చేసి ఆల్ ఇండియా లెవెల్ ర్యాంకు సాధించినందుకు భరత్ విద్యా సంస్థల డైరెక్టర్ శీలంవెంకటరెడ్డి ప్రత్యేకంగా అభినందించి సన్మానం చేశారు. ఈ సందర్భంగా గోపీనాథ్ ను అతని సోదరి భరత్, శీలం పుల్లారెడ్డి విద్యాసంస్థల్లో ర్యాంకర్ ఆలపాటి తేజ, వారి బావ పాటిబండ్ల సిద్ధార్థ,పాఠశాల హెచ్ఎం జే. కోటేశ్వరరావు, ఐబిటీ డీన్ కటికల రవీంద్ర రెడ్డి, కరస్పాండెంట్, శీలం విద్యాలత మేడం అభినందనలు తెలియ జేశారు.

# భూధార్ ఉంటేనే కేంద్ర పథకాల వర్తింపు...

## ప్రశాంత్ కుమార్ పర్వతగిరి మండల వ్యవసాయ అధికారి...



పర్వతగిరి, జూన్ 01 ( వృదయం ప్రతినిధి): వరంగల్ జిల్లా పర్వతగిరి మండలం కేంద్రంలో మండల వ్యవసాయ అధికారి ప్రశాంత్ కుమార్ మాట్లాడుతూ భూధార్ కార్డు ఉంటేనే వ్యవసాయ పరంగా కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు వర్తించను న్నాయి. ఆ మేరకు తప్పనిసరిగా భూధార్ గుర్తింపు కార్డు పొందాలని కేంద్ర ప్రభుత్వం ఆదేశించింది. ఈ మేరకు పర్వతగిరి మండలంలో వ్యవసాయ విస్తీర్ణాధికారులు రైతు వేదికలు, గ్రామాలకు వెళ్లి భూముల వివరాలను నమోదు చేస్తున్నారు. భూధార్ ఉ ంటేనే కేంద్ర పథకాల వర్తింపు పర్వతగిరి మండలం లో ఏఈఓ లు రైతుల భూముల వివరాలు సేకరిస్తున్నారు.ఆధార్ మాదిరిగా రైతులకు భూధార్ కార్డులు ఇవ్వడం జరుగుతుంది కావున రైతులందరూ సద్వినియోగం చేసుకోగలరని మండల వ్యవసాయ అధికారి ప్రశాంత్ కుమార్ తెలిపారు.

# నాణ్యమైన విత్తనం లాభసాటి వ్యవసాయానికి సోపానంబి

## కృషి విజ్ఞాన కేంద్రం, బెల్లంపల్లి ప్రోగ్రాం కోఆర్డినేటర్ డా. కోట శివకృష్ణ

బెల్లంపల్లి, జూన్1 (వృదయం ప్రతినిధి) ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం మరియు వ్యవసాయ శాఖ, తెలంగాణ రాష్ట్రం ఆధ్వర్యంలో పంటల సాగులో నాణ్యమైన విత్తనం యొక్క ప్రాముఖ్యతను గుర్తించి, వ్యవసాయశాఖ వ్యవసాయ వర్సిటీ ఈ సంవత్సరం 'నాణ్యమైన విత్తనం-రైతన్నకు నేస్తం' అనే ఒక వినూత్న కార్యక్రమాన్ని చేపట్టింది, దానిలో భాగంగా గ్రామ గ్రామాన నాణ్యమైన విత్తన వంపిణీ కార్యక్రమాన్ని ఎంపిక చేసిన రైతులకు కొద్ది మొత్తంలో పంపిణీ చేయబోతున్నామని కృషి విజ్ఞాన కేంద్రం, బెల్లంపల్లి ప్రోగ్రాం కోఆర్డినేటర్ డా. కోట శివకృష్ణ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పథకం ద్వారా రాష్ట్రంలోని అన్ని రెవెన్యూ గ్రామాల్లో వ్యవసాయ పరిశోధన



స్థానాల ద్వారా ఉత్పత్తి చేయబడిన నాణ్యమైన విత్తనాన్ని ఎంపిక చేయబడిన ముగ్గురు నుండి ఐదుగురు అభ్యుదయ రైతులకు అందజేయబడుతుంది, ఈ పథకాన్ని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి ఆలోచన మేరకు వ్యవసాయశాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు సూచన మేరకు జూన్ 2వ తేదీన ఈ వినూత్న కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి చేతుల మీదుగా ప్రారంభించబడుతుందని తెలిపారు. ఈ నాణ్యమైన విత్తనాన్ని రైతులు సాగు చేసి తదుపరి పంట ద్వారా ఉత్పత్తైన విత్తనాన్ని తోటి రైతు సోదరులకి తక్కువ ధరకే అందజేయాలని, ఎంపిక చేయబడిన రైతులు విత్తనోత్పత్తి పై ఎప్పటికప్పుడు వ్యవసాయ శాస్త్రవేత్తలు వ్యవసాయ అధికారుల ద్వారా సలహాలు, సూచనలు ఇవ్వడం ద్వారా రాబోయే రెండు మూడు సంవత్సరాలలో ప్రతి గ్రామాన విత్తన స్వయం సమృద్ధి సాధించడమే కాకుండా తెలంగాణ రాష్ట్రం విత్తన భద్రతలో దేశంలోని మిగతా రాష్ట్రాలకు ఆదర్శంగా నిలవాలన్నదే ముఖ్య ఆశయమని తెలిపారు. కావున రైతు సోదరులు కార్యక్రమం ఉద్దేశ్యాన్ని గుర్తించి సహకరించాలని కోరుకున్నారు.

# వృద్ధులకు ప్రత్యేక వైద్య సేవలు...

## సీనియర్ సిటిజన్స్ రాష్ట్ర కార్యదర్శి హరి ఆశోక్ కుమార్



జగిత్యాల జూన్ 01(వృదయం ప్రతినిధి) వయో వృద్ధులకు ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రత్యేక వైద్య సేవలు అందుబాటులోకి తెచ్చేలా ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు చర్యలు చేపట్టడంపై తెలంగాణ ఆల్ సీనియర్ సిటీజన్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి జగిత్యాల జిల్లా అధ్యక్షులు హరి ఆశోక్ కుమార్ హర్షం వ్యక్తం చేశారు ఆదివారం జిల్లా కేంద్రంలోని అసోసియేషన్ కార్యాలయంలో వృద్ధులకు ప్రత్యేక వైద్య సేవల పై సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా హరి ఆశోక్ కుమార్ మాట్లాడుతూ జగిత్యాల జిల్లాలో 1లక్షా 8 వేల 396 మంది వయోవృద్ధులున్నారని తమ అసోసియేషన్ సర్వేలో తేలిందన్నారు వీరు అయితే వయోవృద్ధులు కుటుంబ సమస్యలతో పాటు వివిధ కారణాలతో ఒత్తిడులకు గురవుతున్నారని ఈ నేపథ్యంలో వారికి ఉపశమనం కలిగించడానికి తమ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు పి.నర్సింహా రావు వినతిపత్రం పై ప్రభుత్వం స్పందించి ఒకే చోట వివిధ వ్యాధులకు చికిత్స అందేలా రాష్ట్రంలోని 34 ప్రభుత్వ బోధనాసుపత్రుల్లో వయోవృద్ధులకై చికిత్స వార్డులు ఏర్పాటు చేశారన్నారు ఈ వార్డుల్లో జనరల్ మెడిసిన్ సర్జరీ నేత్ర చెవి ముక్కు దంత గొంతు మానసిక నరాలకి సంబంధించిన దీర్ఘకాలిక వ్యాధులకి ఇన్ పేషంట్లుగా చికిత్స అందిస్తారని తెలిపారు జగిత్యాల ప్రభుత్వ ఆసుపత్రిలో వయోవృద్ధులకు ప్రత్యేక చికిత్స వార్డు ఏర్పాటు చేశారని వివరించారు ఈసమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి గౌరిశెట్టి విశ్వనాథం కోశాధికారి వేల్ముల ప్రకాష్ రావు ఉపాధ్యక్షులు పి హన్మంత రెడ్డి ఎండి యాకూబ్ ఆర్గనైజింగ్ కార్యదర్శులు పి అశోక్ రావు నారాయణ నాయిని సంజీవ రావు కండ్లే గంగాదర్ పబ్బా శివానందం బి రాజేశ్వర్ తదితరులు పాల్గొన్నారు

# బీటీ రోడ్డు నిర్మాణానికి భూమి పూజ...

## ఎమ్మెల్యే డాక్టర్ యం సంజయ్ కుమార్

జగిత్యాల జూన్ 01(వృదయం ప్రతినిధి) జగిత్యాల పట్టణ 29వ వార్డులో ఈద్గా వద్ద 15 లక్షలతో బీటీ రోడ్డు నిర్మాణానికి దగ్గులమ్మ ఆలయం దగ్గర 21 లక్షలతో బీటీ రోడ్డు నిర్మాణానికి భూమి పూజ చేసిన జగిత్యాల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ యం సంజయ్ కుమార్ అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ జగిత్యాల పట్టణ అభివృధి నా లక్ష్యం అన్నారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అండతో జగిత్యాల సమగ్ర అభివృద్ధి కృషి చేస్తానన్నారు జగిత్యాల పట్టణంలో రహదారులు పార్కులు మార్కెట్ లు ఓపెన్ జిమ్ లు డివైడర్ లు విద్య వైద్యం అభివృద్ధి చేశానని



గాంధీనగర్ నుండి చలిగల్ వరకు 18 కోట్ల తో బ్లాక్ స్పాట్ రోడ్డు మంజూరు చేయడం జరిగిందన్నారు 29 వ వార్డులో దాదాపు 1 కోటి 50 లక్షలతో పనులు చేశానని 1 కిమీ మేర యావర్ రోడ్డు విస్తరణ చేపట్టామన్నారు త్వరలోనే అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణానికి నిధులు మంజూరు కేంద్ర మంత్రులను సైతం కలవడం జరిగిందని ముదిరాజ్ లు ముస్లింలు ఉండే ప్రాంతం ఐకమత్యంతో ఉండే ప్రాంతం 29వ వార్డు అన్నారు రానున్న రోజుల్లో పట్టణం అభివృద్ధి కి చేస్తానని రాజకీయాలు ఎన్నికల వరకే పరిమితం కావాలని అభివృద్ధి నిరంతర ప్రక్రియ అన్నారు ఈ కార్యక్రమంలో కమిషనర్ స్పందన డిఈ వరుణ్ ఏఈ శరన్ మాజీ కౌన్సిలర్ పంబాల రాము బాలే శంకర్ దుమాల రాజ్ కుమార్ మాజీ కౌన్సిలర్ తోట మల్లికార్జున్ రజాక్ ముకీద్ కుసర్ పటేల్ జనపురం రాజేందర్ జంగిలి బాబు లింగం భీమయ్య పెద్దక్క నర్సవ్వ లచ్చక జయ రమ్య గంగు గిరి మహేష్ రవి శంకర్ రాజు మాజీ కౌన్సిలర్లు పట్టణ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# ఊర్కొండపేట విద్యుత్ సబ్ స్టేషన్ మంజూరు

## -ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి పాలభిషేకం చేసిన కాంగ్రెస్ నాయకులు



ఊర్కొండ న్యూస్ 01 (వృదయం ప్రతినిధి) ఊర్కొండ : మండల పరిధిలోని ఊరుకొండ పేట గ్రామంలో నిరంతరం విద్యుత్ కోతలతో, గ్రామస్తులు, రైతన్నలు తీవ్ర ఇబ్బందులు పడుతున్న తరుణంలో అడిగిన వెంటనే విద్యుత్ సబ్ స్టేషన్ ను మంజూరు చేయించిన ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి గారికి ఆదివారం గ్రామ బస్టాండ్ ఆవరణంలో కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో వారి చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. అనంతరం కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ గ్రామంలో ప్రజలకు, రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా విద్యుత్ సబ్టేషన్ను మంజూరు చేయించినందుకు కాంగ్రెస్ నాయకులు మరియు గ్రామ ప్రజల తరుపున ధన్యవాదాలు తెలియజేశారు.

# కొక్కిరాల సత్యపాల్ రావు కే ఐఎన్టీయూసీ సంపూర్ణ మద్దతు:

## రాష్ట్ర కనీస వేతనాల బోర్డు చెర్మన్, ఐఎన్ టీ యూసీ సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్



బెల్లంపల్లి, జూన్1 (వృదయం ప్రతినిధి) కాసిపేట మండలంలోని దేవాపూర్ ఓరియంట్ కర్మాగారం గుర్తింపు సంఘం ఎన్నికలో ఐఎన్ టి యూసీ సంపూర్ణ మద్దతు (ఓరియంట్ సిమెంట్ స్టాఫ్ %డ% వర్కర్స్ ఫెడరేషన్ యూనియన్ రి నెం 2131 )తమ అభ్యర్థిగా కొక్కిరాల సత్యపాల్ రావు బరిలో ఉ ంటున్నారని రాష్ట్ర కనీస వేతనాల బోర్డు చైర్మన్ ఐఎన్ టియూసీసెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. గతంలో తన తండ్రి కూడా తమ అనుబంధ గుర్తింపు ఐన్టియూసి సంఘంతోనే స్వర్గీయ కొక్కిరాల రఘుపతి రావు విజయం సాధించారని గుర్తు చేశారు. తమ అనుబంధ సంఘం పూర్తిగా కొక్కిరాల సత్యపాల్ రావు కు సంపూర్ణ మద్దతు ఇస్తున్నామని ఆయన తెలిపారు.

# ఏఎస్ఐ కి తెలంగాణ పోలీసు సేవా పథకం



కోరుట్ల జూన్ 01(వృదయం ప్రతినిధి) కోరుట్ల పోలీస్ స్టేషన్లో ఏఎస్ఐ గా విధులు నిర్వహిస్తున్న ఎం సత్తయ్య హెూం మంత్రిత్వ శాఖ అందజేసే తెలంగాణ పోలీస్ సేవా పథకానికి ఎంపికయ్యారు పోలీసు విధుల నిర్వహణలో చక్కని ప్రతిభ చూపి విశిష్ట సేవలు అందించిన వారికి పోలీస్ సేవా పథకం అందిస్తున్నారు ఈ క్రమంలో కోరుట్ల పోలీస్ స్టేషన్ లో ఏఎస్ఐ గా విధులు నిర్వహిస్తున్న సత్తయ్య కు పోలీసు సేవా పథకం రావడంతో మెట్పల్లి డిఎస్పి అడ్లూరి రాములు కోరుట్ల సర్కిల్ ఇన్స్పెక్టర్ సురేష్ బాబు సబ్ ఇన్స్పెక్టర్ శ్రీకాంత్ తోటి సిబ్బంది ఆయనను అభినందించారు

# ఉచిత నేత్ర వైద్య శిబిరం...


## ఎమ్మెల్యే డాక్టర్ యం సంజయ్ కుమార్



జగిత్యాల జూన్ 01(వృదయం ప్రతినిధి) జగిత్యాల పట్టణ పావని కంటి ఆసుపత్రిలో ఆపి రోటరీ క్లబ్ జగిత్యాల ఆధ్వర్యంలో జగిత్యాల నియోజకవర్గానికి చెందిన 19 మంది నిరుపేదలకు ఉచిత కంటి శస్త్ర చికిత్సలు నిర్వహించిన జగిత్యాల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ యం సంజయ్ కుమార్ అనంతరం ఉచిత కంటి అద్దాలు మందులను పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో డాక్టర్ విజయ్ నాయకులు బిట్ల నర్సయ్య కూతురు రాజేష్ పరశురాం గౌడ్ యంఏ ఆరిఫ్ ఏనుగుల రాజు తదితరులు పాల్గొన్నారు

# పెట్రోల్ బంక్ ప్రారంభం...

## టిపిసిసి డెలిగేట్ సుజిత్ రావు



మెట్ పల్లి జూన్ 01 (వృదయం విలేఖరి) ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలో పిట్టల వెంకటేష్ భారత్ పెట్రోల్ బంక్ రీఓపెనింగ్ కార్యక్రమంలో పాల్గొని ప్రారంభించిన టిపిసిసి డెలిగేట్ సుజిత్ రావు ఈ కార్యక్రమంలో టిపిసిసి డెలిగేట్ సుజిత్ రావు తోపాటు మెట్పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్ మెట్పల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు ఖుతుబొద్దిన్ పాషా కాంగ్రెస్ సేవాదళ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అందే మారుతి నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు కొడిమ్యాల దీపక్ రాజ్ నియోజవర్గ యూత్ కాంగ్రెస్ సెక్రెటరీ అమ్ముల పవన్ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు నల్లూరి సాగర్ మాజీ ఎంపిటిసి తిమ్మని రాములు వెంకటగిరి బైండ్ల శ్రీకాంత్ ఎండి జాఫర్ సల్ల సునీల్ తోగిటి నాగరాజు పరుశురాం ఆవుల రజినీకాంత్ కనుక దినేశ్ రెబ్బాస్ మల్లేష్ రమేష్ మొగిలి రాజేందర్ నల్లపోతురాజు శ్రీకాంత్ జగన్ గుండాల సాగర్ గజ్జి రవి నరేష్ తదితరులు పాల్గొన్నారు

# "ఆకారం గ్రామంలో" పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

తుంగతుర్తి/ శాలిగౌరారం, జూన్ 1, (వృదయం ప్రతినిధి): నల్లగొండ జిల్లా,శాలిగౌరారం మండల పరిధిలోని ఆకారం గ్రామంలో 1999-2000 సంవత్సరం పదవ తరగతి పూర్వ విద్యార్థుల సిల్వర్ జూబ్లీ (25 సంవత్సరాల) ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి పూర్వ ఉపాధ్యాయులు గంటా వెంకట్ రెడ్డి ,కందాల జానకి రెడ్డి , కనకాచారి , రవీందర్ , వేంకటాచారి , ఫౌజియా మేడం, శోభ మేడం, కోటయ్య గార్లు ఈ కార్యక్రమానికి హాజరై వారి ఎంతో విలువైన అనుభవాలను మాతో పంచుకోవడం జరిగింది. పూర్వ ఉపాధ్యాయులను ఘనంగా శాలువా, మెమోంటో తో ఘనంగా



సత్కరించారు. పూర్వ విద్యార్థులు అందరూ హాజరై చిన్ననాటి జ్ఞాపకాలను ఒకరికొకరు పంచుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో కుక్కడపు శ్రీనివాసు, బడేటి రవి, మర్రిపల్లి సింహాద్రి,పెద్ది సైదులు, సుంకరి సైదులు, కుక్కడపు రవీందర్, వలిశేటి సైదులు, వలిశేటి సంపత్, శ్రీరంగం రవి, తీరుపారి రాంమూర్తి, నిమ్మనగోటి వెంకన్న, తిప్పని సైదులు,అక్కలి వెంకన్న, పొడిచేటి నాగరాజు, మర్రిపల్లి సైదులు, జిలకర సైదులు, గద్దపాటి అయిలయ్య, గోదాసు సత్యనారాయణ, ఆకారపు సురేష్, రావుల అంతయ్య, తొగరపెల్లి యాదగిరి,అంకిరెడ్డి ఉమా మహేశ్వరి, వలిశేటి కవిత,కారె సునిత, నల్లపు అనూష,శనిగ శోభ, అయితగోని సైదమ్మ, పడిగిమర్రి శ్రీ వాణి, సుంకరి ఆండాలు,అబ్బగోని రేణుక, తవిటి సవిత, ప్రజ్ఞపురం ధనమ్మ పాల్గొన్నారు.

# ఆయిల్పామ్ రైతులకు మోదీ షాక్...

**క్రూడ్ ఆయిల్ దిగుమతి సుంకం భారీగా తగ్గించిన కేంద్రం...**
**27.5 శాతం నుంచి 17.5 శాతానికి తగ్గించిన వైనం**
**సుంకం తగ్గింపుతో ఆయిల్పామ్ రైతులకు తీవ్ర నష్టం...**
**టన్నుకు సుమారు 3-4వేల వరకు ధర తగ్గే అవకాశం**
**ఓ వైపు పామాయిల్ సాగు ప్రోత్సహించాలంటూనే**
**మరోవైపు రైతుల నడ్డి విరుస్తున్న కేంద్ర ప్రభుత్వం.....**

పర్వతగిరి, జూన్ 01 ( వృదయం ప్రతినిధి ): ఆయిల్పామ్ రైతులకు కేంద్రం షాకిచ్చింది. సుంకం తగ్గింపు రూపంలో వారి నెత్తిన పిడుగు వేసింది. ప్రస్తుతం 27.5 శాతంగా ఉన్న ముడి పామాయిల్ దిగుమతి సుంకాన్ని 10 శాతం తగ్గించింది. ఫలితంగా దేశంలోకి పామాయిల్తో పాటు ఇతర నూనెల దిగుమతులు పెరిగి, స్థానిక రైతులకు తీవ్ర నష్టం వాటిల్లే ప్రమాదం ఉన్నదని ఉద్యాన నిపుణులు ఆందోళన వ్యక్తంచేస్తున్నారు. రైతుల ఇబ్బందులను పట్టించుకోకుండా సుంకాలను తగ్గించడంపై మండిపడుతున్నారు. క్రూడాయిల్ దిగుమతులపై గతంలో 5 శాతం సుంకం మాత్రమే ఉండటంతో దేశీయ ఆయిల్పామ్ రైతులు ఇబ్బందికర పరిస్థితులు ఎదుర్కొన్నారు. దీంతో సుంకం పెంచాల్సిందేనంటూ రైతులతోపాటు ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు సైతం కేంద్రంపై ఒత్తిడి తీసుకొచ్చాయి. దీంతో దిగొచ్చిన కేంద్ర ప్రభుత్వం ఆరు నెలల క్రితం సుంకాన్ని 5శాతం నుంచి 27.5 శాతానికి పెంచింది. తాజాగా, ఇప్పుడు 10 శాతం తగ్గించినందున, పర్వతగిరి మండలంలోని పర్వతగిరి, వడ్లకొండ, గోపనపల్లి, కొంకపాక, చౌటపల్లి, ఏనుగల్లు చింత నెక్కొండ,కల్లెడ,బూరుమడ్ల, అన్నారం గ్రామాల రైతులు ఆయిల్పామ్ తోటలు వేసిన వారు ఆందోళన వ్యక్తంచేస్తున్నారు.

**ఆయిల్పామ్ రైతులపై కేంద్ర ప్రభుత్వం ద్వంద్వ వైఖరిని...**



అవలంబిస్తున్నదనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఓవైపు పామాయిల్ ఉత్పత్తిలో దేశం స్వయం సమృద్ధి సాధించాలనే లక్ష్యంతో 'మిషన్ ఆయిల్పామ్' పేరుతో ప్రత్యేక పథకాన్ని అమలు చేస్తున్నది. ఇందులో భాగంగానే తెలంగాణ ప్రభుత్వం ఆయిల్పామ్ సాగును ప్రోత్సహిస్తున్నది. వరికి ప్రత్యామ్నాయంగా ఆయిల్పామ్ సాగు చేయడం వల్ల అధిక ఆదాయం పొందవచ్చనే అవగాహనను రైతుల్లో కల్పిస్తున్నది. ఇందులో భాగంగానే 'మిషన్ ఆయిల్పామ్'లో భాగంగా పర్వతగిరి మండలంలో సుమారు 1200 ఎకరాలకు ఆయిల్పామ్ సాగు విస్తరించింది. ఈ పరిస్థితుల్లో కేంద్రం తీసుకున్న నిర్ణయం రైతులను ఆందోళనకు గురిచేస్తున్నది. క్రూడ్ ఆయిల్ దిగుమతులపై సుంకాన్ని తగ్గించడంతో వినియోగదారులకు స్వల్ప ఊరట లభించనుంది. ఇందులో భాగంగానే పామాయిల్ లీటర్ ప్యాకెట్పై రూ. 8 వరకు, సన్ఫ్లవర్ ఆయిల్ ప్యాకెట్పై రూ. 10 వరకు ధర తగ్గే అవకాశం ఉన్నది.

# నేడు పర్వతగిరి మండలంలో బి ఆర్ ఎస్ పార్టీ ఆధ్వర్యములో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలకు హాజరు కావాలని పిలుపిచ్చిన....

## ఎర్రబెల్లి రాజేశ్వరరావు పర్వతగిరి మండల బిఆర్ఎస్ అధ్యక్షులు.....



పర్వతగిరి, జూన్ 01( వృదయం ప్రతినిధి): వరంగల్ జిల్లా పర్వతగిరి మండల మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎర్రబెల్లి రాజేశ్వరరావు మాట్లాడుతూ మండల టిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు జూన్ 02 రోజున ఉదయం 09.30 గం,,లకు అంబేద్కర్ సెంటర్ లో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు జరుపబడును,ఈ సందర్బంగా జాతీయ జెండా,పార్టీ జెండా ఆవిష్కరించబడునని,కావున గ్రామపార్టీ అధ్యక్షా కార్యదర్శులు,మాజీసర్పంచులు,మాజీ ఎంపీటీసీలు,పార్టీ అనుబంధ సంఘాల నాయకులు, పర్వతగిరి సొసైటీ అధ్యక్షులు,పార్టీ శ్రేణులు మో,,వారు సకాలములో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

# జిల్లావ్యాప్తంగా 30 పోలీస్ యాక్ట్ అమలు

## నారాయణపేట జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్

నా రా య ం ణ పే ట టౌ న్ జూన్1(వృదయం ప్రతినిధి) శాంతి భద్రతల పరిరక్షణ దృష్ట్యా నారాయణపేట జిల్లా వ్యాప్తంగా నెల రోజుల పాటు 30 పోలీస్ యాక్ట్ అమల్లో ఉంటుందని జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ఐపీఎస్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ 30 పోలీస్ ఆక్ట్, జూన్ నెల 30 వరకు అమల్లో ఉన్నందున జిల్లాలో పోలీసు అధికారుల అనుమతులు లేకుండా ఎలాంటి ర్యాలీలు, సమావేశాలు, ఊరేగింపులు, ధర్నాలు, ఫంక్షన్ హాల్లో కార్యక్రమాలు, బహిరంగ సభలు, ప్రజలు గుమ్మిగుడి ఉండే



విధంగా కార్యక్రమాలు నిర్వహించడానికి సన్నాహాలు చేయరాదని తెలిపారు. అనుమతులు లేకుండా పై కార్యక్రమాలు నిర్వహించిన నిర్వాహకులపై చట్టపరమైన చర్యలు తప్పవని తెలిపారు. ప్రజా జీవనానికి ఇబ్బంది కలిగించేందుకు దారి తీసే సమావేశాలు, జన సమూహం చేయడం పూర్తిగా నిషేధమని తెలిపారు. సోషల్ మీడియా నందు అనవసరమైన విషయాలను, మతాల మధ్య చిచ్చు పెట్టే అంశాలను వ్యాప్తి చేసిన వారిపై కేసులను నమోదు చేయబడతాయని తెలిపారు. చట్టపరంగా జారీ చేసిన ఆదేశాలను ఎవరైనా ఉల్లంఘించినట్లయితే 30 పోలీస్ యాక్ట్ ప్రకారం శిక్ష అర్హులవుతారని తెలిపారు. నిషేధం లో ఉన్న నిబంధనలు తప్పనిసరిగా అందరూ పాటించాలని ఎలాంటి కార్యక్రమాలు నిర్వహించాలన్న ముందస్తు దరఖాస్తు చేసుకునే అనుమతులు తీసుకోవాలని ఎస్పి కోరారు.

# ఎమ్మెల్యే చే ఇందిరమ్మ ఇండ్ల మంజూరి పత్రాల పంపిణీ




నా రా య ం ణ పే ట టౌ న్ జూన్1(వృదయం ప్రతినిధి) కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు పేదవారికి సొంత ఇంటి కలను నిజం చేస్తూ పట్టణంలో వివిధ వార్డులలో ఇందిరమ్మ గృహ నిర్మాణ పథకంలో భాగంగా పట్టణానికి మంజూరైన 306 ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు సోమవారం ఉదయం 10 గంటలకు స్థానిక మెట్రో గార్డెన్ ఫంక్షన్ హాల్ లో నారాయణపేట శాసన సభ్యురాలు డాక్టర్ చిట్టెం.పర్ణిక రెడ్డి, నియోజకవర్గ ఇన్చార్జి కుంభం శివకుమార్ రెడ్డిలు ఇండ్ల మంజూరి అయినా లబ్ధిదారులకు మంజూరు పత్రాలను అందిస్తారని నారాయణపేట పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎండి.సలీం ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. అదేవిధంగా ఇరవైరెండో వార్డ్ లోని దూల్ పేట గణేష్ మందిర్ దగ్గర ఇందిరమ్మ ఇంటి నిర్మాణం భూమి పూజ చేస్తారని తెలిపారు. కార్యక్రమంలో ఇండ్లు మంజూరు అయినా లబ్ధిదారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరై కార్యక్రమం విజయవంతం చేయాలని ఆయన కోరారు.

# సినిమా

## 'మ్యాడ్' హీరో తొలి మూవీ ట్రైలర్ రిలీజ్

జూ. ఎన్టీఆర్ బావమరిది నార్నే నితిన్.. ఇప్పటికే హీరోగా మూడు సినిమాలు చేశాడు. అవే 'మ్యాడ్', 'మ్యాడ్ స్క్వేర్', 'ఆయ్'. అయితే ఇతడు పరిచయ చిత్రం మాత్రం వాయిదాలు మీద వాయిదాలు పడుతూనే ఉంది. అప్పుడెప్పుడో 2022లో లాంచ్ చేశారు. ఇన్నాళ్లకు దానికి మోక్షం కలిగింది. జూన్ 6న థియేటర్లలో విడుదల చేయనున్నారు. ఈ క్రమంలోనే తాజాగా ట్రైలర్ రిలీజ్ చేశారు. 'శ్రీశ్రీశ్రీ రాజావారు' పేరుతో తీసిన ఈ సినిమాలో నార్నే నితిన్?తో పాటు రావు రమేశ్, నరేష్ తదితరులు కీలక పాత్రలు పోషించారు. 'శతమానం భవతి' ఫేమ్ సతీశ్ వేగ్నేశ దర్శకుడు. తాజాగా రిలీజైన ట్రైలర్ బట్టి చూస్తే.. ఓ పల్లెటూరి కుర్రాడు. ఓ అమ్మాయిని ప్రేమిస్తుంటాడు. కానీ సిగరెట్ అలవాటు వల్ల ఇతడి జీవితంలో ఎక్కడలేని కష్టాలన్నీ వస్తాయి. చివరకు ఏమైంది? హీరో సిగరెట్ అలవాటు మానేశాడా లేదా అనేదే స్టోరీలా అనిపిస్తుంది. విజువల్స్ చూస్తుంటే రిచ్‌గా ఉన్నాయి గానీ ట్రైలర్ మాత్రం అంతంత మాత్రంగానే అనిపించింది. ప్రమోషన్స్ మీద మాత్రం టీమ్ అస్సలు దృష్టి పెట్టలేదు. మరి కారణాలేంటో వాళ్లకే తెలియాలి. వచ్చే వారం థియేటర్లలో కమల్ హాసన్ 'థగ్ లైఫ్' మూవీ రిలీజ్ కానుంది. దీనిపై కాస్తోకూస్తో హైప్ ఉంది. మరి దీంతో పోటీపడి 'రాజావారు' మూవీ ఏం చేస్తుందో చూడాలి?






## పెళ్లి తర్వాత శోభిత మొదటి బర్త్ డే.. చైతూ ఎక్కడ సెలబ్రేట్ చేస్తున్నాడంటే..!

టాలీవుడ్ క్యూట్ కపుల్ నాగ చైతన్య,శోభిత ప్రస్తుతం విదేశాల్లో హాలీడేస్‌ను ఎంజాయ్ చేస్తున్నారు. ఇదే సమయంలో శోభిత దూళిపాళ బర్త్‌డే రావడంతో ఇంకేముంది చైతూ ఆమె బర్త్‌డేని గ్రాండ్‌గా ప్లాన్ చేసినట్టు తెలుస్తుంది. గత ఏడాది డిసెంబర్‌లో వీరిద్దరి వివాహం కాగా, పెళ్లి తర్వాత నాగ చైతన్య, శోభిత మొదటి సారి బర్త్‌డే వేడుకలు జరుపుకుంటున్నారు. ఈ క్రమంలో నాగ చైతన్య..శోభితకి ఊహించని గిఫ్ట్ అందించాడని తెలుస్తుంది. మరోవైపు అక్కడ ఉన్న తన స్నేహితులతో కలిసి నైట్ పార్టీ కూడా జరపనున్నాడట. ఇందుకు సంబంధించిన వార్త వైరల్ అయింది. ఇక సోషల్ మీడియాలో అంత యాక్టివ్‌గా ఉండని నాగ చైతన్య తన భార్య బర్త్‌డేకి మాత్రం అదిరిపోయే పోస్ట్ పెట్టాడు. శోభితతో కలిసి ఉన్న ఫోటోను షేర్ చేస్తూ.. హ్యాపీ బర్త్ డే మై లేడీ అని పోస్ట్ చేశాడు. ఆ ఫోటోలో నాగ చైతన్య హ్యాండ్సమ్ లుక్‌తో కనిపిస్తున్నాడు. ఈ పిక్ నాగ చైతన్య సెల్ఫీ తీయగా, శోభిత ఆయన భుజం పై తల పెట్టుకుని ఉంది. ప్రస్తుతం ఈ సెల్ఫీని మోస్ట్ రొమాంటిక్ సెల్ఫీ అంటూ అభిమానులు సోషల్ మీడియాలో కామెంట్ చేస్తున్నారు. ఇక శోభిత బర్త్ డే అని తెలిసి అక్కినేని అభిమానులు, పలువురు సినీ ప్రముఖులు కూడా శోభితకి పుట్టిన రోజు విషెస్ చెబుతున్నారు. గతంలో శోభిత పలు సినిమాలు, వెబ్ సిరీస్‌లు చేసి అదరగొట్టింది. అయితే పెళ్లి తర్వాత కాస్త స్లో అయింది. ఇక శోభిత వచ్చిన వేళా విశేషం ఏంటో కాని నాగ చైతన్య తండేల్ రూపంలో పెద్ద హిట్ కొట్టాడు. ఈ చిత్రం చైతన్య కెరియర్‌లోనే బిగ్గెస్ట్ హిట్‌గా నిలిచింది. కాగా, సమంతతో విడిపోయిన తర్వాత కొన్నాళ్ల వరకు నాగ చైతన్య సోలోగానే జీవితాన్ని గడిపాడు. అయితే ఆ సమయంలోనే శోభితతో పరిచయం ఏర్పడింది. నాగ చైతన్య తనను ఫాలో అవుతున్నాడు అని తెలిసి ఆశ్చర్యపోయిన శోభిత తిరిగి ఫాలో అవ్వడం మొదలు పెట్టింది. ఇద్దరి మధ్య చాటింగ్ మొదలై, ఆ తర్వాత మీటింగ్స్ వరకు వెళ్లింది.ఒకరి భావాలు ఒకరికి నచ్చడంతో పెళ్లి చేసుకోవాలని డిసైడ్ అయి డిసెంబర్ 4న వివాహం చేసుకున్నారు.

## అఖిల్ అక్కినేని పెళ్లి.. సీఎం రేవంత్ రెడ్డికి ఆహ్వానాన్ని అందించిన నాగార్జున దంపతులు



టాలీవుడ్ స్టార్ ఫ్యామిలీలలో ఒకటైన అక్కినేని ఇంటా మరోసారి పెళ్లిబాజాలు మోగనున్నాయి. గతేడాది నాగార్జున పెద్ద కొడుకు నటుడు నాగచైతన్య %–% శోభితా పెళ్లి జరుగగా.. తాజాగా అతడి చిన్న కొడుకు అఖిల్ కూడా పెళ్లి చేసుకోబోతున్నాడు. ప్రముఖ వ్యాపారవేత్త జుల్ఫీ రవ్‌డ్జీ కుమార్తె జైనబ్‌తో అఖిల్ నిశ్చితార్థం చేసుకున్న విషయం తెలిసిందే. గత ఏడాది నవంబర్ 26న వీరి నిశ్చితార్థం జరగగా.. జూన్ 6న పెళ్లి చేసుకోబోతున్నట్లు వార్తలు వస్తున్నాయి. ఇదిలావుంటే తాజాగా అఖిల్ వెడ్డింగ్ కార్డుని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి అందజేశాడు నాగార్జున. శనివారం ఉదయం ముఖ్యమంత్రి నివాసానికి వెళ్లిన నాగార్జున, అమల దంపతులు సీఎం రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం అఖిల్ వివాహ శుభలేఖను ఆయనకు అందించారు. ఈ సందర్భంగా నాగార్జున దంపతులు సీఎం రేవంత్ రెడ్డితో కాసేపు ముచ్చటించారు. అఖిల్ వివాహ ఏర్పాట్లు, సినీ విశేషాలపై సంభాషించినట్లు తెలుస్తోంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాగార్జున దంపతులను ఆప్యాయంగా పలకరించి, అఖిల్‌కు పెళ్లి శుభాకాంక్షలు తెలిపారు. ఈ భేటీ సినీ, రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశమైంది. కాగా ఇందుకు సంబంధించిన ఫొటోలు వైరల్‌గా మారాయి. అక్కినేని కుటుంబం నుండి సినీ పరిశ్రమలోకి అడుగుపెట్టిన అఖిల్ 'సిసింద్రీ' (1994) చిత్రంతో బాలనటుడిగా వెండితెరపై కనిపించారు. ఆ తర్వాత 'అఖిల్' (2015) సినిమాతో హీరోగా ఎంట్రీ ఇచ్చాడు. ఆ తర్వాత హలో, మిస్టర్ మజ్ను, మోస్ట్ ఎలిజిబుల్ బ్యాచిలర్, ఏజెంట్ వంటి చిత్రాల్లో నటించిన కూడా ఇప్పటివరకు కెరీర్‌లో ఒక్క హిట్టు కూడా నమోదు చేయలేదు ఈ కుర్ర హీరో. ప్రస్తుతం అఖిల్ 'లెనిన్' అనే చిత్రంలో నటిస్తున్నారు. ఈ సినిమాకు కిశోర్ అబ్బూరు దర్శకత్వం వహిస్తుండగా, శ్రీలీల కథానాయికగా నటిస్తోంది.





## కాంపాక్ట్ బడ్జెట్‌లో పర్ఫెక్ట్‌గా చేసిన చిత్రమే 'స్కై': సినిమాటోగ్రాఫర్ రసూల్

మురళీ కృష్ణంరాజు, శృతి శెట్టి జంటగా నటిస్తున్న సినిమా "స్కై". ఈ చిత్రాన్ని వాలోర్ ఎంటర్ టైన్ మెంట్ స్టూడియోస్ బ్యానర్ లో నాగి రెడ్డి గుంటక, పృథ్వీ పెరిచెర్ల, శ్రీ లక్ష్మీ గుంటక, మురళీ కృష్ణంరాజు నిర్మిస్తున్నారు. పృథ్వీ పెరిచెర్ల దర్శకత్వం వహిస్తున్నారు. త్వరలో విడుదలకు సిద్ధమవుతున్న "స్కై" సినిమా నుంచి 'జర్నీ ఆఫ్ ఎమోషనల్ స్కై టీజర్' లాంఛ్ చేశారు. హైదరాబాద్ లో జరిగిన ఈ కార్యక్రమంలో మూవీ టీమ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా హీరోయిన్ శృతి శెట్టి మాట్లాడుతూ – "స్కై" సినిమాలో నటించే అవకాశం రావడం సంతోషంగా ఉంది. ఈ అవకాశం కల్పించిన దర్శక నిర్మాతలకు థ్యాంక్స్. మా టీమ్ అంతా మనసు పెట్టి ఈ మూవీకి వర్క్ చేశాం. వీలైనంత త్వరగా "స్కై" సినిమాను మీ ముందుకు తీసుకురావాలని ఎగ్జైటింగ్ గా ఉన్నాం. మా సినిమా ప్రతి ఒక్క ఆడియెన్ కు నచ్చుతుంది. అన్నారు. హీరో, నిర్మాత మురళీ కృష్ణంరాజు మాట్లాడుతూ – నన్ను నేను హీరోగా కంటే ఒక నటుడిగా భావిస్తా. ఈ సినిమాలో ప్రతిభ గల టీమ్ తో వర్క్ చేయడం హ్యాపీగా ఉంది. రీసెంట్ గా మా మూవీ స్క్రీనింగ్ చేసినప్పుడు నా క్యారెక్టర్ ను మర్చిపోయి సినిమాను ఎంజాయ్ చేశా. నేను ఎలా నటించాను అని మా టీమ్ మెంబర్స్ ను అడిగితే ఎంకరేజింగ్ గా చెప్పారు. మా టీమ్ లో రసూల్ గారి లాంటి చాలా ఎక్స్‌పీరియన్స్ టెక్నీషియన్ ఉండటం ఎంతో కాన్ఫిడెన్స్ ఇచ్చింది. త్వరలోనే "స్కై" మూవీతో మీ ముందుకు వచ్చేందుకు ప్లాన్ చేస్తున్నాం. అన్నారు. సినిమాటోగ్రాఫర్ రసూల్ ఎల్లోర్ మాట్లాడుతూ – ఒక కాంపాక్ట్ బడ్జెట్ లో పర్ఫెక్ట్ గా ఒక మూవీ చేస్తే ఎలా ఉంటుంది అనేందుకు మా "స్కై" సినిమా ఎగ్జాంపుల్. ఛాలెంజింగ్ గా తీసుకుని ఈ సినిమాకు ప్రతి ఒక్కరం పనిచేశాం. ఆ ప్రయత్నంలో సక్సెస్ అయ్యామని నమ్ముతున్నాం. డైరెక్టర్ పృథ్వీ పొయెటిక్ కథతో చాలా ప్యాషనేట్ గా ఈ మూవీని రూపొందించారు. మీ అందరికీ ఈ సినిమా నచ్చుతుందని కోరుకుంటున్నా. అన్నారు. డైరెక్టర్ పృథ్వీ పెరిచెర్ల మాట్లాడుతూ – సినిమా మేకింగ్ అంటే ఏంటో, ఏ క్రాఫ్టులు కలిసి పనిచేస్తాయో అవగాహన తెచ్చుకుంటూ ఈ చిత్రానికి సన్నాహాలు చేసుకున్నాం. డైరెక్టర్ గా నాకు ఇది డెబ్యూ మూవీ. నేను ముందు ప్రొడ్యూసర్ నాగిరెడ్డి గారిని కలిశాను. ఆ తర్వాత రసూల్ గారిని కలిశాను. సినిమా మీద ప్యాషన్ తో మేమంతా వర్క్ చేశాం. ఇటీవల "స్కై" మూవీ షో చూసి మూవీ చాలా బాగుందని అంతా చెప్పారు. చాలా హ్యాపీగా ఫీలయ్యాం. మనకున్న బడ్జెట్ లో మంచి సినిమా చేయగలం, ఆడియెన్స్ కు ఒక సినిమాటిక్ ఎక్స్‌పీరియన్స్ ఇవ్వగలం అనే నమ్మకం కలిగింది. ఇలాంటి మంచి కథలు తెరపైకి తెచ్చే ప్రయత్నం చేస్తూనే ఉంటాం. అన్నారు.

## చిరు- అనీల్ మూవీ ఫస్ట్ షెడ్యూల్ పూర్తి.. విశ్వంభర జాడే లేదేంటి..!

మెగాస్టార్ చిరంజీవి కుర్ర హీరోలకి పోటీగా సినిమాలు చేస్తున్నారు. ఆయన నటించిన విశ్వంభర ఎప్పుడో విడుదల కావలసి ఉన్నా, వీఎఫ్ఎక్స్ వర్క్స్ వలన వాయిదా పడుతుందని అంటున్నారు. మల్లిడి వశిష్ఠ డైరెక్షన్‌లో, యూవీ క్రియేషన్స్ నిర్మాణంలో రూపొందుతున్న ఈ సోషియో–ఫాంటసీ యాక్షన్ చిత్రంలో త్రిష కథానాయికగా నటించింది. కునాల్ కపూర్, ఆషికా రంగనాథ్ కీలక పాత్రల్లో నటించారు. ఎప్పుడో ఈ చిత్రం విడుదల కావలసి ఉన్నా ఈ సినిమా టీజర్‌లో వీఎఫ్ఎక్స్ నాణ్యతపై విమర్శలు రావడంతో, చిరంజీవి కొత్త టీమ్‌ను తీసుకొచ్చి మూవీకి మెరుగులు దిద్దిస్తున్నట్టు తెలుస్తుంది. విశ్వంభర సినిమా విడుదలను సెప్టెంబర్ 2025కి వాయిదా వేసే ఆలోచనలో నిర్మాతలు ఉన్నట్టు ఇటీవల వార్తలు వచ్చాయి. కాని ఇప్పటి వరకు మూవీ జాడే లేదు. ఈ ఆలస్యం అభిమానులను నిరాశపరుస్తున్నప్పటికీ, నాణ్యత విషయంలో ఎలాంటి రాజీ లేకుండా సినిమాను అందించాలని చిరంజీవి భావిస్తున్నారట. ఈ సినిమా బడ్జెట్ రూ. 150 కోట్ల నుంచి రూ. 200 కోట్ల వరకు ఉంటుందని అంచనా. మరోవైపు విశ్వంభర షూటింగ్ ఎప్పుడో పూర్తి చేసిన చిరంజీవి ఇప్పుడు అనీల్ రావిపూడి దర్శకత్వంలో మూవీ చేస్తున్నాడు. ఈ మూవీ షూటింగ్ జెట్ స్పీడ్ లో దూసుకుపోతుంది. ఆల్రెడీ మొదటి షెడ్యూల్ షూటింగ్ ను కూడా ఫినిష్ చేసుకుందట ఈ మూవీ. ఈ స్పీడ్ చూస్తుంటే అనీల్ రావిపూడి అనుకున్న దాని కన్నా ముందే ప్యాకప్ చెప్పేలా ఉన్నాడుగా రెండో షెడ్యూల్ ను కూడా రెడీ చేసేస్తున్నట్టు తెలుస్తుండగా ఈ మూవీ వచ్చే ఏడాది సంక్రాంతికి బాక్సాఫీస్ దగ్గర సందడి చేసేందుకు సిద్ధమైంది.

Printed, Published & Owned by **SIRIKONDA MARIA,** Printed at ASHISH PUBLICATIONS H.No. 1-7-25/5, Risalagadda, RTC X Roads, Hyderabad - 500020 and Published from H. No. 1-7-25/5, Risalagadda, RTC X Roads, Hyderabad - 500020, Telangana. **Editor : SIRIKONDA AUGUSTIN. RNI No.: TELTEL/2000/00272. E-mail :** voodayam2007@gmail.com, Cell : 9247698676. Telefax: 040-27678676.